
11-10-68





జి-11 తో
తయారయిన
సింథాల్
మిమ్ములను, మిగతవానికంటె,
కాపాడును
సింథాల్ టాయిలెట్ పౌడరుయందు గల జి-11 (హెక్సాక్లోరోఫేన్) హానికరమైన, క్రిములను నిర్మూలించు, అసమాన పదార్థము. చెమటతో కూడిన దుర్గంధమును నిరోధించును. మిమ్ములను రోజల్లా సువాసనతో హాయిగా ఉంచును.
NEW
CINTHOL




...కెమెరా కొన్న రోజునే Agfa క్లిక్ III

- గురిపెట్టి క్లిక్ చెయ్యండి. చిక్కుపెట్టే సాధనా లేమీ లేవు. పొరబాట్లు చేసే అవకాశంలేదు.
- 120 సైజు రోలు ఫిల్ముమీద 12 పెద్ద (6×6 సెం. మీ) ఫోటోలు తీయవచ్చు.
- ఎవరెడీ కేసు పోర్‌ట్రెయిట్ లెన్సు, యింకా ఫ్లాష్ గన్ అదనంగా కొనుక్కోవచ్చు.

అగ్ఫా వర్క్‌షేర్ల క్రింద తయారుచేయువారు : ది న్యూ ఇండియా ఇండస్ట్రీస్ లిమిటెడ్, బరోడా.

దేశానికంతా డిస్ట్రిబ్యూటర్లు :
ఆగ్ఫా-గెవర్టు, ఇండియా లిమిటెడ్
బొంబాయి • న్యూఢిల్లీ • కలకత్తా • మద్రాసు



మొదలు పెట్టుటకు శ్రేష్ఠమైన
[illegible]

తళ తళ లాడే ప్రింట్లకు
ఎన్‌లార్జిమెంట్లకు అగ్ఫా ఫొటో
పేపర్లు మాత్రమే కావాలని అడగండి

CNAG.103 203 Tlu

ఉత్తరాలు

సినిమా

అసందర్భాలు, అనుచితాలు, జరుగుతూంటే ఖండించటం పాఠకధర్మము. అందుకు సంపాదకులు నన్ను అభినందించాలి కాని శ్రీ శ్రీనివాస్ కాదు.

నా దృష్టిలో అక్కర కసరచేందుకు కారకులు శ్రీ ఎన్. టి. రామారావుగాని శ్రీ శ్రీనివాస్‌గానికాదు. ఆంధ్రసచిత్రవారపత్రిక, అందులో దొర్లిన ఒక అసందర్భ అనుచిత ప్రకటన.

యం. సత్యం
జైహింద్ స్టూడియోస్
మద్రాసు —17.

ముఖచిత్రం

23—8—68 పత్రిక ముఖచిత్రం భారతి చాలా బాగున్నది. 55 వ పేజీలో గల సినిమా డైరీలో "శ్రీరామ కథ" యొక్క కెమరాను కమల్‌ఘోష్ ప్రసాద్ స్టూడియోలో పని చేసినట్లు వ్రాసేరు. తిరిగి 61వ పేజీలో ప్రసాద్ స్టూడియోలోని సెట్టులో కెమరాను శ్రీ సత్యం నిర్వహించినట్లు వ్రాసేరు. ఇంతకూ ఆ చిత్రము యొక్క కెమరా వర్కుసు ఎవరెవరు నిర్వహించినట్లు?

పి. యస్. వి. ప్రసాద్‌రావు, భిలాయ్‌నగర్

* 'శ్రీరామకథ' యొక్క కెమరాను శ్రీ సత్యం గాక శ్రీయుతులు కమల్‌ఘోష్ ఇంకా ఎం. ఎ. రహమాన్‌లు కూడ మూడు సెట్లలో చిత్రంయొక్క షూటింగు త్వరిత గతిని పూర్తిచెయ్యాలనెడి నిర్మాత ఆశయం మేరకు నిర్వహించాల్సి వచ్చింది.

—శ్రీనివాస్

* * *

27.9.68వ తేది సంచిక ముఖచిత్రం నటి విజయనిర్మల చాలా బాగా ఉంది. పోయిన వారము ముఖచిత్రం గురించి బేబిరోజరమణి వ్రాసిన వుత్తరము లేఖ శీర్షికలో చదివి ఆశ్చర్య చకితుని అయ్యాను. ఆ పొరపాటును నేనే రాద్దామని అనుకొంటేని నాబదులు బేబి వ్రాసినందుకు చాలా సంతోషపడినాను. "మొగలి పొదలు" సీరియల్ ఈవారమే సమాప్తమైనందుకు చాలా చింతించినాను. కథ చాలా బాగా ఉంది. రచయిత్రియైన శ్రీ గంటివెంకట రమణగార్కి నాయొక్క అభివందనలు.

—డి.పాండురంగం (ద్రోణాచలం)

* * *

ఈవారం (27.9.68) పత్రికకు విజయనిర్మల ముఖచిత్రం ఎంతో శోభనిచ్చింది. "నన్ను క్షమించరూ" కథ చాలా బాగుంది. ఇటువంటి ఉత్తమమైన కథ రచించిన ప్రశాంత్ గారికి సాహృదయ పూర్వక ధన్యవాదములు.

టి. యల్. వెంకటేశ్వరరావ్. (భటిప్రోలు).

సీరియల్స్

మొగలి పొదలు సీరియల్ కథ చాలాబాగున్నది. చాలా ఉత్సాహకరముగా నున్నది. వినుటకు వింపుగా నున్నది.

రచయిత్రి గంటి వెంకట్రమణగారికి నాకృతజ్ఞత తెలుపవలయును.

—చుండూరు దుర్గారావు (చిలకలూరిపేట)

ప్రత్యేక సంచిక

వినాయక చవితి ప్రత్యేకసంచికలో (30.8.68) జయదేవ్‌గారి "గణపతి ఇన్‌లా" హాస్యం చాలా అసహ్యంగా ఉంది. దేవుడిమీద నమ్మకం లేకపోతే ఊరుకోవాలి. గాని, నమ్మకం ఉన్నవారి నమ్మకాలు వమ్ము చేయడం భావ్యం కాదు. నారదుడు 'అతనికి లెంపకాయ'—వినాయకుడు 'చెవులు నులమడం' ఎంత అసహ్యం అయిన హాస్యం. చదువుకొన్నవారు విజ్ఞానవంతులు హర్షించలేరు, చదువుకోని వారు కూడ! కాబట్టి ఇకనుంచి దేవుళ్ళను మీ తుక్కు హాస్యానికి సాధకాలుగా ఉపయోగించకండి.

—దేశరావుజీ (విశాఖపట్నం).

జవాబు

వినాయకుడు భారత సాహిత్యంలో హాస్యపాత్ర గనుక దానికి అనుగుణంగా నవీనత జోడించి కొంత వినోదం కల్పించడమే ఈ బొమ్మలకథ ఉద్దేశం కాని, దేవుళ్ళను నిందించడంకాదు

ఇంతకూ శ్రీ దేశరాపుజీగారికి వినాయకుడు వివాహమాడడం, అందులోను ఇద్దరు భార్యలను వివాహమాడడం, అష్టమహిషులను వివాహమాడడం వంటి పూర్వ కథలు ఎబ్బెట్టుగా లేవా? 'అంకము జేరి శైలతనయాస్తనదుగ్ధములానువేళ బాల్యాంకవిచేష్ట తొండమున నవ్వలి చన్గబళింపబోయి యావంక కుచంబు గానక' అని పెద్దనగారు వ్రాసిన స్తోత్రం ఎబ్బెట్టుగా లేదా?

మన దేవదేవుల కథలు సహస్రాబ్దాల నాటి సముద్రాలు. వాటిలో రకరకాల సంప్రదాయాలు, వినోదాల, విలాసాల, వాహినులు చేరాయి. నాటి దృష్టితో మరొక వినోదంచేస్తే ఎవరూ కష్టపడనవసరం లేదు

—సం.

* * *

ఉత్తరాలు

కథలు

20—9—68 వారపత్రికలో మీరు ప్రచురించిన కుక్కకాటు— మీరు తీసుకోవలసిన జాగ్రత్తలు— అన్న వ్యాసం చాలా బాగుంది. శుభగారు చాలా చక్కగా అందరికి అర్థమయేలా విపులంగా వ్రాశారు. అప్పుడప్పుడు ఇలాంటి సామాన్యవైద్య విషయాలు ప్రచురిస్తూ వుంటే పాఠకులకు ఉత్సాహంగా వుంటుంది.

డాక్టరు. ఎం. రామమూర్తి, (విజయవాడ).

*   *   *

'అత్తిలి వెంకటరత్నం'గారు వ్రాసిన 'సంస్కారానికి సంకెళ్ళు' కథ చాలా బాగుంది. రమణారావు సంస్కారము గల వ్యక్తి కావుననే భార్య శ్యామల తన్ను నిరాకరించి జగన్నాథం వద్దకు వెళ్ళితే, మౌనం వహించాడు. మరొకరైతే నానాహింసలు పెట్టేవారు. శ్యామల తన ఆత్మను వంచించుకొని తన భర్త తనకు సరిఅయిన దాంపత్య సుఖం ఇవ్వడం లేదని జగన్నాథం దగ్గర తనకేదో సుఖం దొరుకుతుందని వెళ్ళింది. కాని అక్కడ ఆమెకు ఏ సుఖము దొరకలేదు. భారత స్త్రీ తన భర్తకు అనుకూలంగా నడచుకొని తాను దానిలో స్వర్గం సృష్టించుకొని ఆ సంసారాన్ని స్వర్గం చేస్తుంది. కాని శ్యామల అలా చేయలేదు. రమణారావు డాక్టరు. అతడు తన వృత్తి ధర్మాన్ని నిర్వర్తించడంలో తప్పు చేయలేదు. అంతేకాదు. సంసారిక జీవితాన్ని సుఖమయం చేసుకోవాలనుకున్నాడు. కాని శ్యామల దాన్ని కాలదన్నుకుంది. కడకు 'నాని' కోసమైనా ఆమె తన భర్తను చేరలేదు. ఇహ జగన్నాథం వారి జీవితంలో ప్రవేశించి నిజంగా 'సంస్కారానికి సంకెళ్ళు' వేశాడు. లేకపోతే సంస్కారము గల వ్యక్తి అవుతే తన ఇంటికి వచ్చిన శ్యామలను నచ్చచెప్పి ఆమె సంసారాన్ని చక్కదిద్ది తాను ఒక సంసారాన్ని నిలబెట్టాను అని తృప్తిపడేవాడు. నాని చనిపోయిన తరువాత శ్యామల వచ్చి నాని మీద పడి ఏడ్చేటప్పుడు రచయిత వ్యక్తపరచిన "కడుపు కోత ఎవరికయినా ఒకటే. సంఘంలో పతితకైనా, పునీతకైనా, చదువుకొన్న సంస్కారికయినా ఒకటే" అనే భావం పాఠక హృదయాలలో నిలచిపోతుంది. రచయితకు నా హృదయపూర్వక అభినందనలు.

క్రిష్ణశ్రీ (మదనపల్లి)

*   *   *

27.9.68 పత్రిక యందు ప్రచురించిన "నన్ను క్షమించరూ" కథ చాల బాగుగాయున్నది. ఇంత మంచి కథను రచించిన శ్రీ ప్రశాంత్ గార్కి మా ధన్యవాదాలు.

పానుగంటి జాన్ సాల్మన్ అండ్ ఫ్రండ్స్.
(ఆదోని)

*   *   *

27.9.68. వ తేది ఆంధ్రసచిత్ర వారపత్రిక ముఖచిత్రం (విజయనిర్మల) చాల బాగుంది. 'నన్ను క్షమించరు, కథ బాగుంది. అంతేకాదు ఈవారము పత్రిక నిజంగా చాల ఆకర్షణీయంగా ఉంది.

—కిల్లంశెటి నాగేశ్వరరావ్ (జయపురం).

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 11—10—'68
కీలకనామ సం॥ ఆశ్వయుజ మాసం బహుళ పంచమి
సంపుటము : 61 సంచిక : 7

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీథి, మద్రాసు-1

పోస్టుద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక

ముఖచిత్ర రచన :
గెనిసెట్టి


మీ పాప ఇదుగో!
వామ పక్ష నాయకత్వం
సమ్మెలు
రష్యా సైన్యాన్ని చెకోస్లోవేకియాపై పంపడం అన్యాయం కాదు
రెండు నాలుకలు
కేరళమీదికి రిజర్వు పోలీసును పంపడం కేంద్ర ప్రభుత్వం అన్యాయం
'మన దేశంలో చేతికి కొత్త చేతిని అతికే ఆపరేషన్ ప్రయత్నం' — వార్త
పరిశ్రమ
మిత్ర దేశాల నుంచి ఆహారం దిగుమతికై నంబూద్రిపాద్ కేంద్రానికి అభ్యర్థన
అవును. మీ బిడ్డలకి కావలసిన తిండి ఇదిగో!

మన సమ్మెలకి ముఖ్య కారకులెవరు?

‘మీ చర్యలేవో మీరు తీసుకున్నారు. ప్రభుత్వోద్యోగులు చేయవలసిందేదో వాళ్ళూ చేశారు. అందుకు నాదో మంచి సలహా. వాళ్ళనందర్నీ వెనక్కి తీసుకోండి. అన్ని ఆజ్ఞల్నీ వెనక్కి తీసుకోండి. అరెస్టయిన వారిని విడుదల చేయండి. తద్వారా చరిత్రలో ఒక కొత్త స్థానాన్ని సృష్టించండి’ — అని కమ్యూనిస్టు నాయకుడు డాంగే ప్రధాన మంత్రికి రాశారు.

రష్యావారు చెకోస్లొవేకియా మీద విరుచుకు పడ్డారు. చెక్ ప్రజలకి తీరని నష్టం కలగజేశారు. అన్యాయం జరిగిపోయింది. మరి ఈ ధర్మ వర్తనులైన డాంగే మహాశయులు కోసిగిన్‌గారికి ఇలాంటి మంచి ఉత్తరం ఏదన్నా రాశారా? పోనీ అదలా వుంచుదాం. తన ఉద్యోగులు ఇలాంటి సమ్మె జరిపినప్పుడు శ్రీయుత కోసిగిన్‌గారు ఎలా వ్యవహరించి వుండేవారు? అక్కడ మన డాంగే లాంటివారు ఎవరైనా వుంటే న్యాయం కోసం పోరాడి వుండేవారేమో! కాని, రష్యా రాజ్యాంగంలో ప్రభుత్వం మీద రిట్ పిటిషనులకు స్థానం లేదు. మన డాంగేగారి పార్టీయే పరిపాలనలో వున్నట్లయితే ఆయన ఏమిచేసి వుండేవారు? అవసరాలకి సరిపడిన జీతభత్యాలు ఇస్తాము — అనవచ్చు. మరి, కేరళలో అలాగే ఇస్తున్నారా...! ప్రభుత్వోద్యోగుల చర్య’ అంటూ ఉత్తరంలో ఉదహరించరాయన. ఇలాంటి చర్యలకు కేరళలో స్థానముందా?

యస్. యమ్. జోషీగారి వ్యవహారం చెప్పనవసరం లేదు. ‘సెప్టెంబరు 19వ తేదీన భారత్‌బంద్ జరిగి తీరాలి. రండి. ఏమైనాసరే!’ అని ఆయన నడుం కట్టారు. సరే—చవాన్‌గారితో యుద్ధం చేయలేక నడుం విరగ్గొట్టుకున్నారు. సమ్మె జయప్రదం కాలేదు. ఇక ఈయనకి శరణ్యం గాంధీగారి సత్యాగ్రహం. ప్రభుత్వం మెదమెన్నకుండా లొంగిపోవాలని ఆయన నిరవధిక నిరాహార దీక్ష పూనారు.

కమ్యూనిస్టు నాయకుడు డాంగేగారు కానివ్వండి, సోషలిస్టు నాయకులు యస్. యమ్. జోషీ, వాజ్‌పాయ్‌గార్లు కానివ్వండి, జనసంఘులు, స్వతంత్రులు కానివ్వండి— ఎవరైనా సరే క్రిష్ణమీనన్‌గారితోసహా అందరూ నాయకత్వంలోనే వుండిపోవాలని ప్రగాఢంగా ఆకాంక్షిస్తూ వుంటారు. వారు ప్రభుత్వోద్యోగుల్ని పిడికిలిలో పెట్టుకోవాలని చూస్తూవుంటారు. హాని చెయ్యకూడదు అనేది వారి గట్టి కోరిక. మనకు రాజ్యాంగం వుంది. దాన్ని తయారు చేసుకున్నవాళ్ళు ప్రజలే. అది ప్రజలకోసమే. అది ప్రజల బాగుకోసం కొన్ని ఆజ్ఞలని అమలు పరచుతుంది. వ్యతిరేకించిన వాళ్ళు బాధపడక తప్పదు. ఇటువంటి వారికి హాని తగదు అని వీరంతా ధర్మోపదేశం చేస్తున్నారు. ఇదంతా ప్రభుత్వోద్యోగుల మీద సానుభూతేనా? ఈ హింస అనే దాని అర్థమే మారిపోతున్నది.

ప్రౌధన్ అనే ఫ్రెంచి తత్వవేత్త ఉన్నారు. ఆయన దొంగతనమంటేఏమిటో చెప్పారు. భారత న్యాయసూత్రాలుగాని, రష్యా న్యాయసూత్రాలుగాని దొంగతనాన్ని నేరంకిందే చూపిస్తున్నాయి. దానికి శిక్షకూడా వుంది. ప్రౌధాన్ చెప్పినట్లు అనుకుంటే దొంగతనం చేసినవారంతా హింసింప బడుతూ వుండేవారు!

మన ప్రభుత్వం ఒక ఆర్డినెన్సు జారీ చేసింది. సమ్మె చేసేవారుగాని — దానికి ప్రోద్బలం చేసేవారుగాని శిక్షింప బడతారు అని గట్టిగా హెచ్చరించింది. డాంగేగారి అనుచరులు ఈ ఆజ్ఞల్ని ధిక్కరించారు. పర్యవసానంగా ప్రభుత్వ చర్యలకు గురి అయ్యారు.

అసలు ఈ సమ్మె జయప్రదమై వుంటే ఏమయ్యేది? పరిపాలనని చిక్కుల్లోకి ఈడ్చేది. ఇటువంటి సమ్మెలేగనక జయప్రదమైతే — **అది ఒక ఉద్యమం అవు**తుంది. అందువల్ల దేశానికి బోల్డన్ని అనర్థాలున్నాయి. 1917 లో రష్యా ఇలాంటిది చవిచూసింది.

న్యాయ వర్తనులైన ప్రభుత్వోద్యోగుల ప్రవర్తనని మరల్చడమే కమ్యూనిస్టుల పద్ధతిలా వుంది. ఇది ఒక రిహార్సలు మాత్రమేనని, డిశంబరులో ఉమ్మడిసమ్మె దేశవ్యాప్తంగా జరుగుతుందని సమ్మెనాయకులు ప్రకటించారు. ఈ సమ్మె జరిగినప్పుడు ప్రభుత్వం ఏంచేస్తుందీ అన్న విషయం సుబోధకమయింది. జరగబోయే సమ్మెకి పథకం మారుతుందన్న మాట! జోషీగారికి ప్రభుత్వం అధీనం కాకపోతే ఆయన కమ్యూనిస్టుల్ని సమర్థిస్తూ నిరాహారదీక్ష కొనసాగిస్తారన్న మాట. రాజ్యాంగంపై దాడి చేస్తారన్నమాట. దీనికి ఆస్కారం ఇచ్చినట్లయితే— ప్రభుత్వం వారి న్యాయవర్తనులైన ఉద్యోగుల్ని అమ్ముకున్నట్టే లెక్క. వారు హింసింప బడడం కూడా సత్యం.

తపాలాశాఖ సమ్మెది మారోదారి. అది ఇంకా జరుగుతూనే వుంది. డైరెక్టరు జనరల్ యల్. సి. జైన్‌గారిని అభినందించవలసి వుంటుంది. సమ్మెకిముందు సమావేశాలు జరిగినప్పుడు ఈ బాధల్లో తాము ఇరుక్కోదలచలేదని తంతి తపాలా శాఖ, రైల్వేశాఖ ఉద్యోగులు తెలియపరచినట్లు తెలుస్తున్నది.

సెప్టెంబరు 17 తేదీన సమ్మె అని యూనియన్ల కమ్యూనిస్టు నాయకులు ప్రకటించారు. అదే రోజు సాయంత్రం అయిదు గంటలకి ఆందోళనా సాగించారు. ఢిల్లీలోని ముఖ్య కేంద్రాలన్నింటిలోను ఈ సమ్మె ముమ్మరంగా ప్రారంభించారు. పాల్గొనేవారు రక్తం ధారపోసి అయినా సమ్మెను జయప్రదం చేయాలనే ఉత్సాహం కనబరిచారు. అనుకున్నట్టుగా వారు

సమ్మెను జరిపేశారు. ఇది సెక్షన్ 144 క్రింద చట్ట విరోధమైన విషయం వీరికి తెలియకపోలేదు. అది పీకలమీదికి వచ్చేవరకు పోలీసులు కళ్ళుమూసుకు కూర్చున్నారు.

సెప్టెంబరు 19వ తేదీన తపాలావారి సమ్మె ప్రారంభించారు. అప్పటి నుంచి ఉత్తరాలన్నీ పోగులు పడుతున్నాయి. రూల్ ప్రకారం పని, పనిలో జాప్యం పద్ధతులు ఉద్యోగులు అమల్లో వుంచారు. ఇవి కాకుండా మీరి ప్రవర్తించిన వాళ్ళు అరెస్టవుతున్నారు. తపాలా ఉద్యోగుల సమ్మె విషయంలో ప్రభుత్వానికి కమ్యూనిస్టులకు మధ్య ప్రబల వైరుధ్యం వుంది. ఈ తపాలాశాఖ మంత్రిగారు శ్రీమతి గాంధీగారి మంత్రి వర్గంలోని వర్గంలో ఒక సభ్యుడవడం చాలా విచారకరమైన సంగతి.

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు ఆఫీసుల్లో జరిగింది చాలా హృదయ విదారకమైన విషయం. పోలీసులు చొరబడి ఆఫీసుల్లో పని చేసుకుంటున్న అమాయక ఉద్యోగుల్ని చావ చితక కొట్టారు. దీనిని ఢిల్లీ కలెక్టరు ఖాన్‌డన్‌గారు రుజువు చేశారు కూడాను. ఢిల్లీ పోలీసులు సమ్మె చేస్తున్న వారిపై దయ చూపించారని వార్తలు చెబుతున్నయి. సమ్మె జయప్రదం కావటానికి ముఖ్య కారణం పోలీసువారని కొందరు తపాలా ఉద్యోగులు అంటున్నారు. ఇదే నిజమైతే, ప్రభుత్వోద్యోగుల్ని పోలీసులు ఎందుకు చితకొట్టారు అనే ప్రశ్న వస్తుంది. పోలీసులవల్ల నష్టపోయిన ఉద్యోగులను తగిన విధంగా సత్కరించడం జరుగుతుందని దేశీయాంగ మంత్రిగారు ప్రకటించారు.

అతివాద మితవాద కమ్యూనిస్టుల దాడికి ప్రభుత్వం ఆపసోపాలు పడుతుండగా మన ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ సాంస్కృతిక ఒప్పందాలపై సంతకాల మీద సంతకాలు చేస్తూ వుండడం ఒక విచిత్రమైన విషయం. ●

క్షేమేంద్రుని బృహత్కథామంజరి కథలు

సూర్యప్రభుని విజయసన్నాహం

అనువాదం తిరుమలరామచంద్ర



ఒకమారు వత్సరాజు కొలువై ఉన్నాడు. ఉన్నట్టుండి ఎదుటవున్న ఆకాశం కాచిన బంగారు పూత పూసినట్టయింది. ఆ కాంతి పుంజంనుంచి ఒక వ్యక్తి దిగి వచ్చాడు. అతడు పూలదండలు వేసుకొన్నాడు. మెరిసిపోయే కుండలాలు పెట్టుకొన్నాడు. రెండవ సూర్యుని వలె వెలిగిపోతున్నాడు. అతడొక విద్యాధరుడు. అందమైన వస్త్రాలు ధరించాడు. చూచేవారి కన్నులను చల్లబరచి ఆనందం కలిగించే చంద్రుడిలాగ వున్నాడు.

అతడు ఆకాశంనుంచి దిగివచ్చి వత్సరాజు ఆస్థానంలో ప్రవేశించాడు. వత్సరాజు అతనిని గౌరవించి ఉచితాసనంలో కూర్చోబెట్టి "మీరెవరు? ఎక్కడినుంచి దయచేస్తున్నారు?" అని ప్రశ్నించాడు. అతడు ఇలా సమాధానం చెప్పాడు.

"రాజా, నీకీర్తి త్రిభువనమనే ఉద్యానానికి వసంతవెన్నెల లాగ వుంది. దానిని తిలకించినవారి మనస్సులకు ఉల్లాసం ఎలా కలుగదు? నీ కుమారుడు సకల విద్యాధరేంద్రులకు చక్రవర్తి అవుతాడు. శంకరుని ఆదేశంపై నేను అతనిని చూడడానికి వచ్చాను. విజ లక్షణాలను పొందిన ఇతనికి మేము నమస్కరిస్తున్నాము. జనం బాలచంద్రుని చూచి సంతోషంతో అభినందించడం లేదా ?

"హిమవన్నగరంలో వజ్రకూటమనే శిఖరం వుంది. నేను ఆ శిఖర ప్రాంతానికి రాజును. నా పేరు వజ్రప్రభుడు. అపూర్వ విద్యలవల్ల నేను వజ్రకాయుడిని అయాను. ఈ విద్యాధరాజ్యాన్ని ఏలుతూ శివుణ్ని సేవిస్తూ మూడు కల్పాలు గడిపివేశాను. నీకుమారుడు కల్పంపాటు మాకు చక్రవర్తి అయి ఏలుతాడు. ఈ నరవాహనదత్తుడు పూర్వం సూర్యప్రభుడిలాగ కల్పకాలం విద్యాధర చక్రవర్తిగా వుంటాడు."

ఆమాట విని వత్సరాజుకు చాల ఆనందం కలిగింది. "విద్యాధర శ్రేష్ఠుడా, ఆ సూర్యప్రభుడెవడు?" అని ప్రశ్నించాడు. వజ్రప్రభుడు ఇలా చెప్పాడు.—

"దేవ, నీవు నీ రాణులు, మంత్రులు, మిత్రులు, అందరూ వినండి, ఒకమానవుడు విద్యాధరేశ్వర పదవిని ఎలా సంపాదించగలిగాడో!"

మధ్యదేశంలో శాకలపురం అనే పట్టణం వుండేది. దాని రాజు చంద్రప్రభుడు. దేవ వనితలు అతని పరాక్రమాన్ని ఇంద్రుని ఆస్థానంలో గానం చేసేవారు. అతడు ఒకమారు నేతిని ప్రోక్షించి అగ్నిని జ్వలింపజేసి, అథర్వణ వేదోక్తవిధంగా సర్వభోగాలకు మూలమయిన యజ్ఞం చేసి రుద్రుణ్ని సంతోష పెట్టాడు. అతని భార్యపేరు కాంతిమతి. భాగ్యసముద్రం వంటి ఆరాజుకు ఆమె అందమైన కనుబొమలనే అలలున్న కాంతిలాగ వుండేది.

వారికి సూర్యప్రభుడనే కుమారుడు పుట్టాడు. అతడు శివునికి కుమారస్వామి, ఇంద్రునికి జయంతుడు ఎలాంటివాడో, సూర్యప్రభుడు అతనికి అలాంటివాడు. చిన్న నాడే అతని ప్రతాపం హిమాలయమంతా వ్యాపించింది. చంద్రప్రభునికి నలుగురు మంత్రులుండే వారు—మహార్ధుడు, ప్రభాసుడు

భానుడు, సిద్ధార్థుడు అవి. వీరంతా సంపూర్ణ గుణాలకు నిలువుటద్దాలవంటి వారు.

చంద్రప్రభుడు కుమారుని శక్తిని చూచి అతనిని సంతోషంతో యువరాజుగా నియమించాడు. సద్వంశంలో ధర్మానుసారులైన పెద్దలు స్వయంగా చిన్నవారికి సంపదలు అప్పగిస్తారు. అప్పుడా సంపదలు చూడదగినట్టుగా వుంటాయి.

చంద్ర ప్రభుడు తన కుమారునితోను, మంత్రి సామంతులతోను కొలువు తీరి వుండగా దానవాధిపతి అయిన మయుడు పనిపడి అతని ఆస్థానానికి వచ్చాడు. చీకటిచెట్లవంటి రంగు, తెల్లని కోరల కాంతి, కొంగల వరుస తిరుగాడే వర్షాకాలపు మేఘం లాగా వున్నాడు. అతడు అలంకరించుకొన్న రత్నకుండలాలు, కేయూరాలు, కిరీటం ధగధగ మెరిసి పోతున్నాయి. వాటి కాంతి రంగులు రంగులుగా వ్యాపించింది. దానిని చూస్తే, నెమళ్ల గుంపు నృత్యంచేస్తున్న నీలాద్రే నడిచివచ్చిందేమో అన్నట్టు తోస్తుంది.

చంద్రప్రభ మహారాజు అతనిని గౌరవించి ఒక స్ఫటికాసనం మీద కూర్చోమన్నాడు. విశాలమైన హిమగిరి కందరాన్ని గజేంద్రుడు ఎక్కినట్టు అతడు ఆ స్ఫటికాసనం అలంకరించాడు. తర్వాత రాజు వినయంగా తమ రాకకు కారణమేమిటని అడిగాడు. అతడు సమాధానం చెప్పాడు. అతడు స్నిగ్ధ గంభీరధ్వనితో మాట్లాడుతూంటే, వర్షాంబుదం ఉరిమినట్టు అనిపించింది. మయ దానవుడు ఇలా అన్నాడు:—

"రాజా, నీకుమారుణ్ణి సకల విద్యలకు అర్హుడిని చేయడానికి నేను వచ్చాను. ఇలా చేయమని మహేశ్వరుడు ఆజ్ఞాపించాడు. శ్రుతశర్మ అనే విద్యాధరేశ్వరుణ్ని జయించి, శివుని శాసనం వల్ల విద్యాధర చక్రవర్తి అవుతాడు. ఇంద్రాది దేవతలందరూ శ్రుతశర్మవైపు వున్నారు. దానవులమయిన మేము నీ కుమారుని పక్షాన వుంటున్నాము".

మయదానవుని మాటలకు చంద్రప్రభుని మనస్సు సంతోషామృతంతో తొణికిసలాడింది. అతనితో "నీప్రసాదం వల్లనే ఇదంతా జరుగుతున్నది. నీవే నా కుమారుని శ్రేయస్సుకు పూనుకొన్నావు. నా కుమారుడు ఎంత ధన్యుడు! నీవంటి వారిని చూడడం తోనే కోరికలు నెరవేరుతాయి." అన్నాడు.

మయదానవుడు రాజుమాటలు విన్నాడు. కుమారుడు సూర్యప్రభుణ్ని పిలుచుకొన్నాడు. రాజువద్ద సెలవు పుచ్చుకొని పాతాళానికి వెళ్లాడు. అక్కడ రాజకుమారునికి యథావిధిగా విద్యలు నేర్పాడు. తనే నిర్మించిన భూతాసనాన్ని, విమానాన్ని అతనికి ఇచ్చాడు.

రాజకుమారుడు విద్యలన్నీ నేర్చి, విమానంలో పాతాళలోకంనుంచి త్వరలోనే శాకలపురానికి వచ్చాడు. వచ్చి తన తల్లికి, తండ్రికి నమస్కారం చేశాడు.

అతడు తండ్రి ఆజ్ఞతో విమానంలో అటూ ఇటూ విహరించేవాడు. అతడు మదనసుందరుడు గనుక ఎందరో కన్యలు అతనిని మోహించి వచ్చేవారు. ఆవిధంగా వచ్చిన వారిలో సులోచన అనే కన్యను అతడు గాంధర్వ పద్ధతిని వివాహమాడాడు. ఆమె లావాణకరాజు పౌరవుని కుమార్తె. అదే విధంగానే, తామ్రలిప్తరాజు వీరభటుని కుమార్తెను పెండ్లాడాడు. ఆమె పేరు మదనసేన. మదనుని ఉద్యాన వనంలోని పూగుత్తిలాగ అందాలు చిందుతూండేది. చీనకోట్టాధినాథుడు సురంభుడనే రాజు కన్య విద్యున్మాల. ఆమె సంపూర్ణ చంద్రవదన. ఆమెను చేపట్టాడు. కొంకణాధిపతి సుభటుని తనయ చంద్రికావతి. ఆమె అమృతం కురిసే సౌందర్య పంతురాలు. ఆమెను పరిణయం చేసుకొన్నాడు. కౌశాంబిరాజు జనమేజయుని కుమార్తె, లేడికన్నుల వంటి కన్నులుగల పరపుష్ట అనేదానిని ఏలుకొన్నాడు. అతనికి దామోదరుడనే ఖేచరుడైన వీరుడు అడ్డం తగిలాడు. అతనిని సాక్షాత్తు హరే యుద్ధంలో రక్షించాడట. అతడు మాషార్ధపురం అనే పట్టణంలో వసించేవాడు. వజ్రపుర ప్రభువైన రంభుడనే రాజు

...బృహత్కథామంజరి

కుమార్తె తారావళిని స్వీకరించాడు. ఆమె శ్యామ.

సూర్యప్రభుడు తర్వాత గగనమార్గంలోనే పరివారంతో పాటు ఆయారాజుల పట్టణాలకు వెళ్లి యథావిధిగా వారందరినీ పెళ్లి చేసుకొన్నాడు. పరిణయోత్సవం తర్వాత, భార్యలందరితోను కలిసి తనపట్టణానికితిరిగి వచ్చాడు. వారు రావడంచూడగా నదులు సముద్రంలో కలుస్తున్నట్టు అనిపించింది.

సూర్య ప్రభుడు తండ్రితో పాటు ఒకనాడు ఆస్థానంలో వుండగా మయదానవుడు మళ్లీ వచ్చాడు. చంద్ర ప్రభుడు, సూర్య ప్రభుడు అతనిని సముచిత గౌరవం చేసిన తర్వాత అతడు సూర్య ప్రభునితో "రాజపుత్రా, శత్రుసంహారంలో ఇక ఆలస్యం ఎందుకు? మానవుని ప్రతాపం ప్రయత్నాలలో ఆలస్యం కలిగితే మొక్కపోతుంది. ఇది నిజం. అభిమాన ధనులు, సత్యవంతులు, శౌర్య వర్తులూ అయిన వీరులకు ఉత్సాహంతో పనులు ప్రారంభించడంతోనే సకల సంపదలు వృద్ధి చెందుతాయి" అన్నాడు.

రాజకుమారునికి మయదానవుని మాటలు నచ్చాయి. వెంటనే విజయయాత్రకు పూనుకున్నాడు. తన సామంతరాజుల కందరికీ, వెంటనే సైన్యంతో తరలి రావలసిందని దూతలనుపంపాడు. చంద్ర ప్రభుడు మంత్రులతో సమరోత్సాహై సిద్ధంగా వున్నాడు.

ఆ సమయంలో అక్కడికి దేవముని అయిన నారదుడు తన దేహకాంతులతో ఆకాశాన్ని స్వర్ణమయంగా చేస్తూ రాజాస్థానానికి వచ్చాడు. అతనిని రాజు బంగారు పీఠంపై కూర్చో బెట్టి మర్యాద చేశాడు. మయదానవుని సమక్షంలో నారదుడు రాజుతో ఇలా అన్నాడు:—

"మహారాజా, ఇంద్రుడు నన్ను ఇక్కడికి పంపాడు. నీవు పొరపాటు చేస్తున్నావని సహస్రాక్షుడంటున్నాడు. రుద్రయాగంతో గర్వించి నీవు కూడా నాకు అహితం కోరుతున్నావా? అని ఇంద్రుడు నిన్ను ప్రశ్నిస్తున్నాడు. శ్రుతశర్మ విద్యాధరులకు కులక్రమంగా వచ్చినరాజు. మహా బలవంతుడు. అలాటివాడికి నీవు శత్రుపక్షం వాడివయ్యావు. మేము యుద్ధంలో అతని విజయం కోరుతున్నాము. రుద్రయజ్ఞఫలంతో నీవు ఎంతో చేయగలవాడివి. ఎందుకు వ్యర్థంగా ఆలసిస్తావు? రాజా, నీవు ఒక్క యజ్ఞంతోనే ఇంతగా మిడిసి నడుతున్నావే? వేల మార్లు కొంది యజ్ఞాలు చేసిన దేవతలతో విరోధం చేసుకొనడం నీకు సిగ్గుగా లేదూ? బలవంతులతో విరోధం హాస్యపాత్రమవుతుంది సుమా! ధనవంతునితో స్పర్థతో దరిద్రుడు నష్టపడి నట్టవుతుంది. ఇంద్రుడు నీతో ఈ మాటలు చెప్పమన్నాడు."

నారదుని మాటలు విని సూర్యప్రభ మహారాజు కోపంతో ఎర్రబారి పోయాడు. మయునికీ కోపం వచ్చింది. ఆకోపంతో తల కదలినప్పుడు చెవులకుండలాలు అటుఇటు ఊగిసలాడి వింత కాంతులు కలిగించాయి. మయుడు ఇలా అన్నాడు:

"భగవాన్, నారదమహర్షీ, సురపతికి వీర్యసత్వ మేమిటో తెలియదు. అందువల్లనే రుద్రయజ్ఞ ఫలమేమిటో తెలియక, దానిని అవమానించదలచి ఇలాటి సందేశం పంపాడు. శ్రుతశర్మ వైపు ఇంద్రుడు మొదలయిన దేవతలున్నారు. అందువల్లనే అతడు విద్యాధర సంపదను అనుభవిస్తున్నాడు. దీనిలో వింతేమీ లేదు. కాని, సూర్యప్రభ మహారాజు విజయాల కోసం రుద్రుడే పూనుకున్నాడు. అతడు తలచుకుంటే అతని ఇచ్ఛా మాత్ర సంపదే జగాలకు ఫలదాయకం. ఇంద్రుడు నూరు క్రతువులవల్ల బలం పొందాడు. నిజమే. కాని, క్రతువంటే ఏమిటి? పూరికే అందరికీ తెలియడానికి ధన వ్యయం చేసే ఆడంబరమా? లేనిపోని కష్టం కలిగించే యజ్ఞాలెందుకు? దేహాన్ని ఎండిం చే వ్రతాలెందుకు? మహేశ్వరునికి నిర్వ్యాజమైన సేవ చేయడం వల్ల కలిగిన భక్తి ఒక్కటే చాలు. మీరు మా శత్రుకులంపై పక్షపాతంతో వున్నారు. ఆ విషయంలో మాకు సందేహమేమీ లేదు. మీ ప్రభావం, గొప్ప మాకు తెలిసినవే. బలిచక్రవర్తిని మీరు ఏదో సాకుతో మోసగించారు. అది ఎవరి మనస్సుకు సంతోషం కలిగిస్తుంది? ఆ మోసంతోనే మీరు వృత్రాసురుడు మొదలయిన వారిని చంపారు."

వెలుగుతున్న చంద్రుల రాశివలెవున్న నారదమహర్షి మయదానవుని మాటలు విన్నాడు. రాజువద్ద సెలవు పుచ్చుకుని ఆకాశమార్గాన పయనమయ్యాడు.

చంద్రప్రభుడు దూతలను పంపి, తన వియ్యాంకులను పిలిపించాడు. వీరులయిన వియ్యంకులు —సురంభుడు, పౌరవుడు, వీరుడు, ప్రభటుడు జనమేజయుడు, రంభోదయుడు, తమ అల్లుడు సూర్యప్రభుని విజయం కోసం వెంటనే వచ్చారు. పరమేశ్వరుని ఆజ్ఞతో నందికేశ్వరుడు, కూడా సూర్యప్రభుని వద్దకువచ్చి, "నీవు సహజమైన దివ్య లక్ష్మిని పొందుతావు" అని చెప్పాడు.

మయుడు చంద్రప్రభ మహారాజును సపరివారంగా ఇరావతీ, చంద్రభాగా నదుల సంగమస్థలానికి పిలుచుకొనిపోయాడు. అక్కడ అతనికి వ్రత దీక్ష ఇచ్చాడు. "మహారాజా, సూర్యప్రభుని భార్యలు, వారి తండ్రులు ఇక్కడే వుండనీ. మనం మాత్రం పాతాళం ప్రవేశిద్దాము." అన్నాడు. చంద్రప్రభుడు అతని మాట ప్రకారమే భార్యతోను, పుత్రునితోను మయునివెంట పాతాళం ప్రవేశించాడు.

ఈ అదను చూచాడు విద్యాధరాధిపతి శ్రుతశర్మ. మంత్ర గుటిక ధరించి ఆకాశమార్గాన ఇరావతీ చంద్రభాగా నదీ సంగమ ప్రాంతానికి వచ్చాడు. యుద్ధోన్ముఖులైన సూర్యప్రభుని మామగార్లందరినీ మాయచేసి, సూర్యప్రభుని భార్యలందరినీ చెరపట్టాడు. ఆ రాజులకు మోసం తెలిసింది. తమ కుమార్తెలు అపహరించబడ్డారనే శోకంతో వారు, ఆ అవమానం కంటే మరణమే మేలని మరణించడానికి ఉద్యుక్తులయ్యారు.

అప్పుడు ఆకాశం నుంచి ఇలా మాటలు వినిపించాయి:— "రాజపుత్రుని ప్రియురాండ్రందరికీ శంకరుడు రక్షగా వున్నాడు. శ్రుతశర్మ వారి ముఖం కూడా తేరిపారచూడలేడు. మీరేమీ దుఃఖపడవద్దు. సూర్యప్రభుడు శత్రువులను జయించి, తనకాంతల చెర విడిపిస్తాడు."

ఆ అశరీరవాణి విన్నవిమ్మట రాజులందరికీ ధైర్యం కలిగింది. శోకం వదలుకుని, మోహం మానుకుని విజయసాధనలో మనస్సును లగ్నం చేశారు.

(ఇంకా ఉంది)



కనీవినీ ఎరుగని ఘోర ఘాతుకం!

భారతదేశం పురోగమించటం లేదన్న వాళ్లెవరో యీ సంఘటన వింటే అశ్చర్యపోతారు. సాధుల్లా నగర్(గోండా)లో జరిగింది సంఘటన. హాతియాఘర్ గ్రామంలో ఒక వ్యాపారి వద్దకు ఫారెస్ట్‌గార్డులు (అటవిక సంపద రక్షకులా!)వెళ్ళి ఒక్కొక్క కుటుంబానికి ఐదు కిలోల ఆహార ధాన్యం యివ్వమని అధికారం చేశారట. ఆ వ్యాపారి యివ్వకపోవడంతో వచ్చిన తగవులో వారు ఆ వ్యాపారిని చావమోదారట. ఆ వ్యాపారి యీ విషయం పోలీసు వారికి తెలియజేస్తే పోలీసువారు యితనికి సహాయం చెయ్యకపోవడం సరికదా ఆ గార్డులలో ఒకరైన సత్యనారాయణ శుకల్ అనే అతనితో వచ్చి ల వ్యాపారిని, అతని పెళ్ళాం పిల్లలను లాఠీలతో బాది, అతనింటికి నిప్పెట్టారట. ఆవూరు వాళ్లు అదేమంటే వారినీ తన్ని, మరికొన్ని యిళ్ళకు నిప్పంటించి వో యిరవైయిద్దర్ని అరెస్టు చేశారట. మర్నాడు ఆ వ్యాపారి భార్య (పేరురూప్‌కళ—వయస్సు అరవైఅయిదేళ్ళు) ను పోలీసు ఆఫీసర్ల ముందుకు తెచ్చి, బట్టలు విప్పి నగ్నంగా నించో పెట్టి ఆనందించారట. ఆ తరువాత రామ్‌కుమార్ అనే ఆమె కొడుకును తీసుకువచ్చి, అతని బట్టలు విప్పి, నగ్నంగా నిలబెట్టి "మీ అమ్మకు మాన భంగం చెయ్" అని లాటీతో తన్నారట. అప్పటికీ అతను చలనం లేకుండా నిలబడేసరికి ఆమెను నేలమీద వెల్లకిలా పడేసి, కొడుకును ఆమెమీద పడదోసి, నిర్బంధించారట. ఈ వినోదం చూడడానికి ఆ రామ్‌కుమార్ తండ్రిని అక్కడ నిలబెట్టారట. చరిత్రలో వినలేని, వినకూడని యిలాంటి ఘోరఘాతుకం చేసిన ఆ పోలీసు ఆఫీసర్లను ఏం చేస్తే పాపం వుంటుంది? అంతా అయినా పగ (?) చల్లారక, ఆమెను నగ్నంగానే వూరంతా వూరేగించారట కూడాను. ఈ అమానుష చర్యను ఆవూరి ప్రధాన్‌గఫార్‌హాష్మి అనే ఆయనఅడ్డుపెట్టి "ఆమె బట్టలు ఆమెకు యివ్వండి, లేదా నేనీవిషయంలో జోక్యం కలగజేసుకోవలసి వస్తుంది. దీని అంతు చూస్తాను" అని బెదిరించేసరికి ఆమెకు వస్త్రదానం చేశారట!

స్త్రీ పురుష సమానత్వం!

న్యూఢిల్లీలో ఇంద్రప్రస్థ భవన్ అనే తొమ్మిది అంతస్థుల భవనం లోపలికు పోలీసులు దూరి లోపల వున్న కేంద్రప్రభుత్వ వుద్యోగులను బట్టలుతికినట్టు వుతికారట. ఆభవనంలో అనేక కేంద్రప్రభుత్వ ఆఫీసులు వున్నాయి. భవనంమీంచి వుద్యోగులు రాళ్ళూ సీసాలూ విసిరారని,వారినివారించడానికి లోపలికువచ్చిన సిబ్బంది లాఠీచార్జి చేయడం మోతాదు మించింది. పని చూసుకుంటున్నవారిని, ఆడామగా తేడాలేకుండా బాదారట. భయపడి బాత్‌రూమ్‌లోకి పారిపోయిన ఆడవాళ్ళను తలుపులు పగులగొట్టి బయటకు లాగి మరీ తన్నారట. ఈ సంఘటనలను కళ్ళారాచూసి, రాసుకుపోదామని వచ్చిన పత్రికా విలేఖరులను కూడా వారు చావబాదారట. ఈ సందర్భంలో ఇద్దరు చనిపోయారనీ, లెక్కకు మీరినంతమంది గాయపడ్డారనీ తేలింది—



అమ్మాయిని వేళాకోళం చేసి ఆత్మహత్య చేసుకున్న యువకుడు

స్నానం చేస్తున్న నూతివద్దకు నీళ్ల కోసం వచ్చిన సులోచన అనే 17 ఏళ్ళ అమ్మాయిని కుప్పుస్వామి అనే కుర్రాడు వేళాకోళం చేశాడట. ఆమె యీవిషయం తన తలిదండ్రులతో చెప్తే, వారు వూరి పెద్దతో చెప్పారట. వూరిపెద్ద పంచాయితీ పెట్టి, "ఇదినీకు తగదు"అని చీవాట్లు వేశాడట. చీవాట్లుతిని యింటికి వచ్చేసరికి "ఇంత అవమానంపాలై వుండే కన్నా వురిపోసుకుని చావకూడదట్రా—ఛీఛీ" అందిట కన్నతల్లి ఆవేశంతో. అసలే బాధపడుతున్న అతను "ఛీ" అనుకుని వురిపోసుకుని మరీ చనిపోయాడట. ఈ దారుణం గుడియత్తానికి సమీపంలో వున్న పెన్‌రాయ్‌పల్లి అనే వూళ్లో జరిగింది.

* * *

గుండెమార్పిడిలు అన్నీ చదివిన 15 ఏళ్ళ హైస్కూలు విద్యార్థి యీ పని మనమూ ఏల చేయరాదు అని ఆలోచించి ఓ చుంచుమీద ప్రయోగం చేశాడట. తనకున్న కొద్దిపాటి బయోకెమిస్ట్రీ విజ్ఞానంతో వో చుంచు గుండె తీసి, దాని అప్పగారికి అమర్చాడట. ఈ పనికోసంఆవిద్యార్థి సొంతంగా ఒకబ్లడ్‌పంపును కూడా తయారు చేసుకున్నాడట. జంతువుల పట్ల క్రూరంగా వుండరాదు అనే చట్టప్రకారం దర్యాప్తు చేశారట పోలీసులు యీ కేసులో. "ఈ చుంచు పోతే పోయింది. కానీ యీ రకమైన ఆసక్తి పెరుగుకుంటూ పోతే.....(అనగా ఆసక్తి పాలెక్కువై మనిషి గుండెకూడా మారుద్దామని వుబలాటపడి..... తద్వారా హత్యలవంటివి చేస్తే.....) ఏమవుతుందో అనే మాబెంగ" అన్నారట న్యాయస్థానం ప్రతినిధి. ఇది పశ్చిమ జర్మనీలో ఆన్స్‌బాచ్‌లో జరిగింది.

* * *

గమనిక

ఉత్తరాల శీర్షికకి రాసేవారు ఈ కింది నియమాలు పాటించాలని మనవి: 1. ఉత్తరాలు వీలయినంత చిన్నవిగా ఉండాలి 2. రాసేవారి పూర్తి పేరు, చిరునామా ఇవ్వాలి 3. ఇంగ్లీషు లిపిలో అక్షరాలు రాయరాదు 4. కాగితానికి ఒకవయిపునే రాయాలి. 5. సిరాతోనే రాయాలి —[illegible]


ఒకవారం విపరీతం

జెకోస్లవేకియాను రష్యా ఆక్రమించిన సందర్భంలో ఒక నలుగురు ఆడవాళ్ళు, ఒక మగవాడు న్యూయార్క్‌లో యు. యన్. వో. హెడ్‌క్వార్టర్స్ ముందు రష్యా పతాకాన్ని తగలేసి, ఆనక తమవంటి మీద బట లు విప్పిపారేసి, నగ్నంగా నృత్యం చేశారట. ఆలోగా పోలీసులు వచ్చేసరికి ఎక్కడివాళ్ళక్కడ పరారయ్యారట. జండా తగలెడితే పోనీ అనుకోవచ్చు గానీ, నగ్నంగా నృత్యం చెయ్యడం ఎందుకో మాత్రం బోధపడలేదు— ఎందుకై వుంటుంది?



మిక్శ్చర్ తాగిన పిల్లల మరణం

బొంబాయిలో కస్తూరిబా మునిసిపల్ ఆసుపత్రిలో కోరింత దగ్గు మందు ఆరుగురు పిల్లలను బలితీసుకుందట. కోరింత దగ్గుతో బాధపడుతున్న



వారికి యీ ఆసుపత్రిలో వో మిక్చరు యిచ్చారుట. ఆ మిక్చరు తాగినతొమ్మండుగురుపిల్లల్లో ఆరుగురు ఓ గంటలో చనిపోయారట. వెంటనే పోలీసువారు వచ్చి ఆ మిక్చరును స్వాధీన పరచుకున్నారట. వారు త్రాగడానికి కాదు— పరీక్షించడానికి మాత్రమే!

పెద్దపులికి దైవభక్తి!

గౌహతికి చెందిన ఒక గ్రామంలోని ఓవిటూ రం ఓటే సిచెప్పినా, నమ్మరెవరూ. సుమారు 40 సంవత్సరాలుంటాయని భావించబడుతున్న పెద్దపులి ఒకటి గోరాకొండజిల్లా సరిహద్దుల్లోని ఒకదేవాలయానికి రోజూరాత్రి వస్తుందట. పరమసాధువుగా గొడవాచేయకుండా వచ్చి, సాగిలపడి, సాష్టాంగ నమస్కారం ఆ దేవునికిచేసి, పూజారియిచ్చిన ప్రసాదాన్ని తిని, మరోసారి దేవునికి నమస్కరించి, అడవుల్లోకి వెళ్తుందట. ప్రతిరోజూ విధం తప్పక యీ పులి వస్తుందట. ఎవర్నీ ఏం చేయదనే ధీమా వస్తోందట. ఎవర్నీ ం చేయదనే ధీమా ఆవూరివారికి వచ్చి, అదేపనిగా పులితోపాటు దైవదర్శనం చేసుకుంటున్నారటావూరి ప్రజలు— మీరు నమ్ముతారా!

వెరసి 3779 మంది!

కేంద్రప్రభుత్వ ఉద్యోగులను మూకుమ్మడిగా పనినుంచి తొలగించడం అనే యాగం కేంద్ర ప్రభుత్వం చేస్తోంది. ఇది జనమేజయుడు అలనాడు చేసిన సర్పయాగానికో బెత్తెడు వారగా— అంత భయంకరంగానూ తయారయ్యింది. నోటీసులిచ్చి 402 మందిని, అవి యివ్వక 3377 మందినీ తీసేశారట. ఇందులో 3026 మంది తంతితపాలాశాఖ వారేవున్నారట. అదీగాక జీవితభీమా సంస్థలో కొత్తరకాల కంప్యూటర్లను ప్రవేశపెడుతున్నారట. ఒక్కొక్కటి మిషనూ పదివేల మంది పనివార్ల పనిచేస్తుందట. తద్వారా ఎంతమంది వుద్యోగాలు వూడతాయోనని వారు భీతి చెందుతున్నారు. ఈ సందర్భంలో జరిగిన గొడవలలో పోలీసువారు చాలా వుత్సాహంతో పాల్గొన్నారు. రైళ్ళరాకపోకలను ఆపడానికి సమ్మెవారు చేసిన ప్రయత్నాలను ఆపడానికి పోలీసులు బికనీర్, పఠాన్‌కోట, గౌహతి ప్రాంతాలలో కాల్పులు జరిపారు. పఠాన్‌కోటలో ముగ్గురూ, బికనీర్‌లో ముగ్గురూ చనిపోవడమేగాక, 65 మంది గాయపడ్డారట. 15 రైలు యింజనులు ధ్వంసం అయ్యాయట కూడా.


ప్రాణదానం

సైన్సు చరిత్రలో మరపురాని సంఘటన ఒకటి కొలంబోలో జరిగింది. పాము కరచి, శరీరమంతా నలుపెక్కడమేకాక, మూత్రముకూడా నల్లబడిన వ్యక్తికి ప్రాణదానం చేశారు. పాముకాటు వైద్యులు పెదవి విరచిన ఆవ్యక్తికి ఎడమచేతినుంచి శరీరంలో విషమెక్కిన రక్తాన్ని లాగేసి, కుడిచేతిలోంచి కొత్త రక్తాన్ని (ట్రాన్స్‌ఫ్యూషన్) ఎక్కించారుట. ఇది, కొలంబోలో కొలంబో యూనివర్శిటీ డాక్టర్ ఆలివర్ పెయిరిస్ అనే ఆయన చేశారు.

* * *

టెహెరాన్‌లో నమ్మలేని సంఘటన ఒకటి జరిగింది. ఒక భవనం కూలిపోయిన పదిరోజులకు తమతమ సామానులు వెతుక్కుంటూ మట్టి, రాళ్ళు లాగితే అట్టడుగున ఆరేళ్ళ పిల్లాడు కొనవూపిరితో దొరికాడట. తిండితిప్పలూ లేక దాదాపు సజీవ సమాధిలో పదరోజులు వున్నాడటాకుర్రాడు. అతని ఆయుష్షు ఎంత గట్టిదో....

కొత్త కట్టడంలో సాలార్ జంగ్ మ్యూజియం



హైద్రాబాద్‌లోని సాలార్‌జంగ్ మ్యూజియం కొత్తభవనం.

జంట నగరాలంటే జ్ఞప్తికి వచ్చేది చార్మినార్ మాత్రమే ఒకానొకప్పుడు— ఇప్పుడు దాంతో జంటపఱచి చెప్పవలసింది సాలార్‌జంగ్ మ్యూజియం. హైదరాబాదుకు వచ్చి దాన్ని చూడక వెళ్లినవారుండరు.

పదహారేండ్లలో ఇంత ప్రాముఖ్యత పొందిన మ్యూజియాన్ని నూతన సౌధంలో ఈ నెల 24వ తేది భారత రాష్ట్రపతి డాక్టరు జాకీర్ హుస్సేన్‌గారు ఆవిష్కరించారు.

ఇన్నాళ్లు సాలార్‌జంగ్ వసించిన భవనంలోనే వర్ధిల్లుతూ ఉండేది ఈ మ్యూజియం. వెలుపల చూడడానికి ఆకర్షణీయంగా లేనప్పటికీ, లోపల ప్రాచీన రాజభవనపు ఠీవితో, సొంపుతో ఆహ్లాదకరంగా ఉండేది. పెద్ద మందిరాలు, చిన్న చిన్న గదులు, వసారాలు, ఇక్కడ అక్కడ మెట్లు, విశాలమైన వాకిళ్లు, వాకిళ్లలో హైడ్రోజులు (Cisterns)— ఇవన్నీ కలిసి ఆ కట్టడానికి ఒక ప్రత్యేక ప్రతిభను ఇచ్చేవి. కాని కళాఖండాల్ని ప్రదర్శించడానికి ఇది ఏ మాత్రం యుక్తంగా లేకుండినది. మరి ఆ కట్టడం నవాబు వారసులకు చెందినది. ఎప్పటికో ఒకప్పుడు కట్టడంలోనుంచి పోవలసిందే.

అందుకే ఒక్క క్రొత్త కట్టడం కావలసి వచ్చింది. కేంద్ర ప్రభుత్వము యొక్క సహకారంతో, సాలార్‌జంగ్ ఎస్టేటును, ఆంధ్రప్రదేశ ప్రభుత్వమును కలిసి నిరాళంగా ఇచ్చినట్టి మూసీ నది ఒడ్డున ఉన్న పది ఎకరాల నేలమీద నిర్మింపబడ్డది ఈ నూతన సౌధము. మ్యూజియం ఉండిన వెనుకటి కట్టడము వలె కాక ఇది అందంగా, ఆకర్షణీయంగా గంభీరంగా ఉంది. దీని ముందర విశాలమైన రోడ్డు, తరువాత మూసీనది, మరొకఒడ్డున ఎదురుగా ప్రభుత్వపు సెంట్రల్ లైబ్రరీయొక్క గంభీర భవనము— ఇవన్నీకూడ దీనికి అందం గొల్పుతున్నవి. ఈ భవనాన్ని కట్టడానికి, ఐదేండ్లు పట్టింది; ఖర్చు నలభైరెండు లక్షల రూపాయలైంది.


ఈ మ్యూజియమ్, వర్ధిల్లుచూ వచ్చిన పదహారేండ్ల కాలానికి వచ్చినవారి కళ్లంతా మిఱుమిట్లు గొల్పినవి ఇక్కడున్న వస్తువులు. అద్భుతము, అసమానము, అసంభవము అనేవారు అందరు. ఒక్క మనిషి ఇన్ని వస్తువులు, ఇన్ని రకరకాల వాటిని, సొంపైనవాటిని ఎలా సేకరించాడు? ఎవడతడు? ఇవే అందరి ప్రశ్నలు.

సాలార్‌జంగ్ నైజాము రాజ్యంలో ఒక్క గొప్ప నవాబు కుటుంబానికి చెందినవాడు. అంతేకాదు ఈ కుటుంబం వారు తరతరాలుగా నైజామునకు దివాన్లుగా సేవ చేశారు. అతని తాత ప్రధానమంత్రిగా ఉత్కృష్ట సేవచేసి, రాజ్యానికి నూతనత్వం అందించి నైజాము మన్ననను, ఆదరాన్ని అధికంగా చూఱగొన్నాడు. మన సాలార్‌జంగ్ తండ్రికూడా తాత తరువాత దివానైయాడు. మూడవ సాలార్‌జంగ్ చాల లేతవయసులో నైజామునకు ప్రథమ మంత్రి అయ్యాడు. కాని రెండేండ్ల తరువాత ఆ ఉద్యోగం మానుకొన్నాడు. తన దృష్టి అంతా కళా వస్తువులమీద మఱల్చాడు. తన ఐశ్వర్యమంతా అందులకు వినియోగించాడు. జీవిత పర్యంతము బ్రహ్మచారిగానే నిలిచిపోయాడు.

కాలమంతా కళాఖండ సేకరణలోనే పుచ్చాడు. ఇంగ్లాండు, ఫ్రాన్స్, దేశాలకు తఱచుగా వెళ్లేవాడు. పరదేశాల్లో, మన దేశంలోని యితర రాష్ట్రాల్లో అక్కడక్కడ ఏజంట్లద్వారా కళావస్తువులు కొనేవాడు. ఇతని కళా పిపాస విని, కనుగొని చాలమంది తామే ఇతనికి కళా వస్తువులు తెచ్చి, చూపించి అమ్మేవారు.

ఆ విధంగా సేకరింపబడ్డ కళాఖండములే నేడు ఈ మ్యూజియంగా పరిణమించింది. మన పార్లమెంట్ చట్టప్రకారం రాష్ట్రీయ మ్యూజియములలో ఒకటిగా ఎన్నుకొన బడినది.

—నీలం హరినారాయణ.



జపానీయుల గదిలో ఒక భాగం. గోడమీద ఉన్నవి ఎంబ్రాయిడరీ లేకాని పెయింటింగ్ చిత్రాలు కావు.

అసభ్యత చలన చిత్రాలలో మాత్రమేనా? (చర్చ)

అసలు అసభ్యత అంటే ఏమిటి?

డి. చంద్రగారి అసభ్యత ఆచరించదగినదేనా అన్న వ్యాసం చదివి ఈ సమాధానం వ్రాయకుండా ఉండలేక పోయాను. సి. వి. రమణగార్ని విమర్శిస్తూ వీరే పప్పులో కాలేశారు.

రమణగారు, సెక్సు ఈనాటిది గాదు. పురాణేతిహాసాలలో ఉన్నది, అన్నదానికి, కావ్యాలు నవరస భరితాలట, శృంగారం నవరసాల్లో ఒకటట, శృంగార రసం కొన్ని గ్రంథాలలో ఎక్కువ మోతాదులో ఉండొచ్చట, ఒకే దృష్టిలో చూస్తే పచ్చి శృంగారమే కనిపించవచ్చట.

మరి సినిమాలూ అంతేగదా నవరస భరితంగా ఉండాలనేగా, అన్ని రసాలూ ఉన్నట్లే సెక్స కూడా ఉండొచ్చు గదా, కొన్ని కావ్యాలలో శృంగార రసం మించినట్లే కొన్ని సినిమాలల్లో మించవచ్చు. అంతమాత్రం చేత అసభ్యత అని ఎలా అంటాం. అసభ్యత అంటే స్లీవ్‌లెస్ బ్లవుజులా? భార్యాభర్తా చెటాపటా లేసుకొని సరదాగా పాటలు పాడుకొనుటా ఏది అసభ్యత?

ఈ స్లీవ్‌లెస్‌లే అసభ్యత అయితే భాగవతం వాటి గొల్ల భావలకు బ్లవుజులే లేవేమో. భార్యాభర్తా (లేక కాబోయే జంట) సరదాగా పాడుకోవడమే అసభ్యత అయితే భారత భాగవతాల్లో చూసిన గోపికసల్లా ముద్దుపెటుకొన్న గోపాలుని మాటేమిటి? ఐదుగుర్ని పెళ్ళాడిన ద్రౌపది మహా పతివ్రతా, కుంతీ మాద్రి ఒక్కొక్కరితో ఒక్కొక్క బిడ్డను కన్నది సభ్యతా. సత్యవతి కొడుకులు పోయిన తర్వాత కోడళ్ళతో బిడ్డలను కలిగించుట సభ్యతా. చిన్నప్పుడే ఓ బిడ్డను కని తర్వాత పెళ్ళి చేసుకొన్న సత్యవతి మాటేమిటి. ఈలాంటి భాగవతాన్ని ఆడిపోశారనడం ఆలోచించి అన్నదేనా? అయినా రమణగారు ఆడిపొయ్యి లేదే ఉదాహరణగా ఆనాడు కూడా ఉన్నది అని చెప్పారుగాని, సెక్సుని యేదో ఈతరంవారే కొంచెం ఆదరించుచున్నారనడం ఎంతమాత్రం సమంజసం గాదు. ఈనాటి యువకులకు ఇదివరకటి ముసలి వాళ్లలో ఎన్నోవంతు సరదా ఉన్నది.

దొంగతనం చేయరాదనే నీతిని చెప్పినప్పుడు ఒకపిల్లవాడు దొంగతనం చేశాడనుకొందాము. అది విని అలాగే నేనూ చేస్తాను అన్నటు ఉన్నది. దీనిలోనే ఉన్నది దీని సమాధానం. ఈనాటి సినిమాలు గాని సెక్సు పుస్తకాలు గాని వ్యభిచారం చెయ్యమని చెప్పవు సరిగదా రెండుమూడు పెళ్ళిళ్లా సమర్థించవు. కేవలం అలాచేస్తే ఎంత పతనమవుతారనేదే మనకు చూపిస్తున్నాయి. వీటిని చూసి బుద్ధితెచ్చుకోవచ్చు గానిచెడిపోవాలని గాదు. సెక్సు పుస్తకాలు కూడా కొత్తదంపతులకు ఎలా ఉండాలా చెప్తాయే గాని కన్యలను కుర్రాళ్లనీ చెడిపొమ్మని బోధించవు. సినిమాలు కూడా కొందరు మొద్దులు సంసారం ఎలా సంతోషంగా ఉంచుకోవచ్చో చెప్తాయి గాని చెడిపోయిన వాళ్ళు సుఖపడినటు యేసినిమాలో లేదు.

—శ్రీమతి దండమూడి సీతారాం
(సికింద్రాబాద్)

ఆకర్షణ అసభ్యత ఒకటేనా?

సి. వి. రమణగారిని అలా దుయ్యబట్టడం బాగుగా లేదు. అవును, సమాజంలో జరిగే అసభ్యతను వ్రేలుపెటి చూపుతే అది సంఘ మర్యాదకు భంగపాటు అని మనము అనుకుంటే ఇంక ఈ సంఘం అసభ్యత నుండి బయట పడేదెట్లా? అని ప్రశ్నించుకు తీరాల్సిందే. అలా మనని మనము ప్రశ్నించుకున్ననాడు ఆ ప్రశ్నకు సమాధానం చాల సమంజసంగానే దొరుకుతుంది. మనము అనుకోవటమే గాని, ఇపుడు చలన చిత్రాలలో మాత్రమేనా ఈ అసభ్య ప్రవర్తన? చలన చిత్రాలలో వాళ్ళు వ్రేలెత్తి చూపిస్తే ప్రజలు గమనిస్తారని అనుకుంటారు కాని ప్రజలు వాళ్ళనే అనుకరణ చేస్తే వాళ్ళు మాత్రం ఏమి చేయగలరు? రోడ్డు మీద ఒక అమ్మాయి వెడుతూంటే అన్ని కళ్ళూ అవైపు చూస్తాయి. దానికి కారణం ఆడువారే. వారు ధరించే వస్త్రాలు, అలంకరణలే ముఖ్య కారణం. ఎవరకు తోచింది వారు వ్రాస్తారు. ఇందులో విమర్శనీయమైన అంశము లేదు. ఈ అసభ్యతను పోగొటాలి అని సంస్కారవంతులయిన ప్రతివారు కంకణం కటుకుంటే అసభ్యత రూపుమాపబడుతుంది. అలా జరిగిన నాడు ఒక్క సమాజమే కాకుండా యావత్ప్రపంచము బాగు పడుతుంది. అటుల బాగుపడేందుకు గాను అవకాశాలు కూడా ఉన్నాయి. ఆ అవకాశాలను జారవిడుచుకోకుండా ఉపయోగించుకోవటం మానవ లక్షణం.

కుమారి. కె. కామేశ్వరి (అమలాపురము)

థియేటర్లలోనే మరచిపోవాలి

అందరూ అంటున్నట్లు చలన చిత్రాల్లో అసభ్యత ఉందనే అనుకుందాం. మనం దాన్ని అసభ్యత అని ఎందుకనుకోవాలి? మనం చలన చిత్రాలకు ఎందుకు వెళ్తాం. ఆ మూడు గంటలు, మన కష్టాల్ని, సమస్యల్ని మరచిపోయి, ఆనందం పొందడానికే కదా! ఆ ఆనందం దేనివల్ల లభించినదైనా కావచ్చు. ఒక నటి బిగుతు దుస్తులు ధరించి, అంగవిన్యాసాలతో కూడిన నాట్యం చేస్తూ ఉంటే చూస్తే కలిగే ఆనందాన్ని కూడా ఆనందం క్రింద ఎందుకు జమకట కూడదు? అదీ ఆనందమే. అది ఉభయతారకం. అటు నిర్మాతకు, ఇటు ప్రేక్షకులకు కూడా తృప్తినిస్తుంది. నిర్మాతలు, దివాళా తీయకుండా ఉండాలంటే 'సెక్సు'ను చిత్రాలలో ప్రవేశ పెడుతారు. లక్షల మీద పెటుబడి పెటే నిర్మాత తనకు లాభాలు రావాలనే ఉంటుంది కదా! అందుకు బహుళ జనప్రియమైన సెక్సును ప్రవేశ పెడుతారు. అసలు సెక్సును అసభ్యత క్రింద ఎందుకు జమ కట్టాలి? కేవలం చిత్రాలలో సెక్సువల్లే విద్యార్థులు, యువకులు చెడి పోతున్నారా? బజార్లలో రోజుకో సెక్సుపత్రిక పెరిగి పోతున్నది. అవే యువకుల్ని రెచ్చగొడుతున్నాయి. వాటిల్లో ఉండే సాహిత్యం కన్నా సినిమాల్లో ఉండేదేం ఎక్కువ కాదు.

అన్ని రసాల్ని పోషించందే ఒక గాథకి కాని నవలకు కాని సంపూర్ణత సిద్ధించదు. నవరసాల్లో ఒకటైన శృంగారాన్ని మన నిర్మాతలు బాగానే పోషిస్తున్నారు. సినిమాల్లో వేసే వేషాలే వేసుకొని యువతులు అటువంటి వెర్రి వేషాలేస్తే కుమారి కృష్ణవేణి చెప్పినట్లు, అవమానాలు ఎలాగూ తప్పవు. నిండుగా బట కటుకొని, గంభీరంగా వెళ్తే ఎంతటివాడైనా వెకిలి వేషా లెయ్యడానికి జంకుతాడు. వారి వెకిలి వేషాలకి మూడు వంతులు యువతులే కారణం. వారిని కవ్వించే విధంగా, దుస్తులు ధరించే వాళ్ళని, పోజులు కొటే యువతుల్ని నేనెంత మందిని ఈ భాగ్య నగరంలో చూడలేదు? ఇక యువతీ యువకులు చిత్రంలో చూచిన లవ్ సీనులను థియేటర్లోనే మరచిపోయేందుకు ప్రయత్నించాలి. అప్పుడు ఏ చిక్కూ ఉండదు.

ఆది కాలాన్నుంచి, మన పూర్వీకులు శృంగారాన్ని ఒక ముఖ్య రసంగా పోషిస్తూ వచ్చారు. జనాభా సమస్యను పరిష్కరించేందుకు పాఠశాలల్లోను, కళాశాలల్లోను కుటుంబ నియంత్రణ పాఠాల్ని బోధించే ప్రతిపాదన పురిట్లోనే సంధి కొటే లాగుంది, మన వాదనలు చూస్తుంటే.

కాబటి చలన చిత్రాలలో శృంగార ఘటాల్ని, పాటల్ని మనం అసభ్యమైనవి అనుకోరాదు. అవి కథకి సంపూర్ణత నిస్తాయి. ప్రేక్షకులను ఉద్రూతలూగించే శక్తిని సాధిస్తాయి. అన్నీ చూసి ఆనందించడమే మన పని.

సి. వెంకట మురళీధర్ (హైదరాబాదు)

ఈ వ్యాసంపై చర్చను ఈ వారంతో ముగిస్తున్నాము. —సం.

ప్రశ్నావళి ?

కె. రామలక్ష్మి

ఏమ్. ఆర్. ఎమ్, మద్రాసు

అసలు స్వర్గం అంటే ఏమిటండీ ?

మనం అక్కడైతే సుఖంగా ఉంటాం అని వూహించుకొనే గాలిమేడ.

ఆప్త మిత్రులంటే ఎలా ఉండాలి ?

మన గురించిన లోటుపాటులన్నీ తెలిసీ మనతో ఇంకా స్నేహంగా ఉండేవారే ఆప్తమిత్రులు, తన కష్టాలని చెప్పకుండా మన గోడు వినేవాళ్లు ఆప్త మిత్రులు. ఇంకా కావలిస్తే—మన శత్రువులనే తమ శత్రువులుగా భావించేవాళ్లు ఆప్తమిత్రులు.

బ్రహ్మచర్యం గురించి మీ అభిప్రాయం ఏమిటి ?

పాతికేళ్లు పైబడ్డా ధైర్యం చేసి ఏ కన్నెనీ చేపట లేనివాడే బ్రహ్మచారి—తను బ్రహ్మ చర్యం అవలంబిస్తున్నానని ఆనందిస్తాడు. 'ఏ థింగ్ ఆఫ్ బ్యూటీ—బోయ్ ఫర్ ఎవ్వర్! అంది బ్రహ్మచారిణి హెలెన్ రోలెండ్. బాగుంది కదూ?

జె. ఎమ్. ఆర్, కరీంనగరు

ఆనాడు మన గాంధీజీ అహింసయే పరమధర్మం అని బోధించారు. ఈ నాడు మన ప్రభుత్వంవారు 'కుటుంబ నియంత్రణ' నిర్మించి జీవహింస చేయడం ధర్మమా ?

గాంధిజీయే కాదు అంతకిముందు నుంచీ అహింస పరమధర్మం అని బోధించారు. కుటుంబ నియంత్రణ జీవహింస ఎలా అవుతుంది? అది భ్రూణ హత్యని ప్రోత్సహించడం లేదే! కుటుంబ నియంత్రణ—పిల్లలు పుట కుండాసే, కాని, పుటిన వాళ్లని చంపడం కాదు.

జె. ఆర్. పి, నాగపూరు

6—9—68 పత్రికలో బి. డి. ఏ. కామారెడ్డిగారి ప్రశ్న 'ఈ కాలంలో సులభంగా జీవించే మార్గం ఎలాగండీ' అన్న దానికి మీ సమాధానం చూశాను. కాని పే నడిగేది ఆడపిల్ల పెండ్లి చేసుకుంటే మగవాడు బ్రహ్మచారిగా ఎలా ఉంటాడు అని ?

అదే అసలు చిక్కు. సులభంగా జీవించే మార్గం మృగ్యం అనే ఆ సమాధానానికి అర్థం.

ఎస్. ఎస్. కె, చిట్వేలి

నా జీవిత బాటలో అన్నీ రాళ్లే ఎదురవుతున్నాయి...

అలాంటి రాళ్ల బాట ఎందుకెన్ను కున్నావు తమ్ముడూ! మంచి జోళ్లు వేసుకుని దారి చూస్తూ నడు—మరి ఏం చేస్తాం?

జి. డి. ఆర్, అనంతపురం

నేను ఎన్నిప్రశ్నలు అడిగినా సమాధానం ఇవ్వలేదు. నాపై కోపమా ? ఈర్ష్యనా?

కోపానికి కారణం ఉండాలి. ఈర్ష్యకి పోటీ ఉండాలి. మన మధ్య రెండూ లేవప్పుడు. ప్రశ్నలకే ఏదో లోపం ఐనా ఉండాలి!

కె. ఎస్, కానుర్తి

శ్రీ మొరార్జీగారి మొరటుతనానికి అంత్యక్రియ లెప్పుడక్కయ్యా.

ఇప్పుడాయన చాలా నయం బ్రదర్, మీకు జ్ఞాపకం లేదు. బొంబాయి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాత్రి పదకొండు తరవాత ఎవరూ బయట తిరగడానికి వీల్లేదని అర్డరు వేశారు.

వి. ఎస్. ఎన్, దార్లపూడి

మీ కో—రచయిత్రి 'లత' మీ గురించి తన 'అంతరంగ చిత్రం'లో 'రామలక్ష్మితో స్నేహం చిత్రమైనది. అది గాఢమో కాదో ఇద్దరికీ తెలియదు. కనిపించినప్పుడు ఎంతో ఆత్మీయంగా మాట్లాడుకుంటాం, కనపడనప్పుడు ఒకళ్లకొకళ్లం బహుశా జ్ఞాపకం ఉండమేమో ! రెండోది రామలక్ష్మిది విచిత్రమైన ప్రకృతి. తను ఎవరిని ప్రేమిస్తుందో ఎవరిని ద్వేషిస్తుందో తనకే తెలియదు. ఏది ఏమైనా పిలకల్లాంటి రెండు జడలమధ్య నవ్వుతూఉండే ఆ ముఖం అంటే నా కిష్టం. ఎందు కిష్టమో ఏమీ చెప్పలేను.' అన్నారు. మిమ్మల్ని సరిగా అర్థంచేసుకోలేక పోయిన ఆ మహా రచయిత్రి వ్యాఖ్యపై ప్రతివ్యాఖ్య చేస్తూ ...

అనవసరం కదండీ, లత రాసిన దాంట్లోనే నా తత్వం ఆమె సహృదయత తెలుస్తున్నాయికదా?.., కారణరహితంగానూ, సహితంగానూ కూడా నేనెవ లని ద్వేషించను. అది నా ప్రకృతి. సరదాగా మాట్లాడడం నాకు సహజ గుణం.... ఐ లైక్ లతా!... తామేదిరాసినా చదివించగల కొద్ది మంది రచయితలో లత ఒకర్తె.

ఎన్. జి. ఎమ్, ఖర్గపూరు

రామలక్ష్మిగారూ మీ చమత్కారమైన సమాధానాలు చదువుతూ ఉంటే మిమ్మల్ని చూడాలనిపిస్తోందండి ...

మీరూ కొంపతీసి నా ఆకారవికారానికి విస్మయకరమైన షాక్ తిని ప్రశ్నావళి చదవడం మానేస్తారని భయంగా ఉంది మూర్తిగారూ.

టి. వి. ఎమ్, హైదరాబాదు

ఈ రోజులలో డబ్బు ప్రధానమా ? చదువు ప్రధానమా ?

డబ్బే అని ప్రతిక్షణం జ్ఞాపకం చేస్తోంది— జీవన పోరాటం.

శాంతమూర్తి, హైదరాబాదు

మామూలు మాస పత్రికలకి సంపుటి సంచిక నెంబర్లు ఎలా యిస్తారో చెప్తారా?

సంపుటి సంవత్సరాలని, సంచిక మాస సంఖ్యని తెలుపుతుంది— సంపుటి 2 సంచిక 9 అంటే రెండో సంవత్సరం, తొమ్మిదో పత్రిక అని అర్థం చెప్పుకోవాలి.

ఇప్పుడు అంతకంతకీ పెరిగిపోతున్న అశ్లీల శృంగార సాహిత్యాన్ని ఆపడానికి ఎవరికీ శక్తి లేదంటారా?

చదవడం మానేసే వాళ్లుంటే అవి వాటంతటవే చస్తాయి. కాని చెత్త చిత్రాలు, చెత్త పత్రికలూ అంటూనే వాటినే కొని, చూసే అభిమానుల సంఖ్య అత్యధికం అని తెలుస్తూనే ఉంది కదా? ఇదొక విషచక్రం. అచ్చేస్తే కొనేవాళ్లున్నారు. కొనేవాళ్లున్నారని అచ్చేస్తున్నారు.... రెండూ ఒకేసారి బంద్‌చేస్తేతప్పించి ఆగే పని కాదు. అది జరిగే పనీ కాదు!

కె. వి. డి, కాకినాడ

నాకేదో బెంగగా ఉంటుంది...

బెంగపడ్డం ఏనుగుని పెరట్లో కటేసినట్లు. మనబోటి సామాన్యుల కది మోయకల భారం కాదు. త్వరగా బయటికి తోలించండి.

డి. కె, మచిలీపట్నం

పాపలెందుకు ? కుటుంబనియంత్రణో అంటున్నారుగా. అసలు కనకపోతేనేం ?

నిజమే. కలగనివారికి ఏ బెంగా ఉండకపోవచ్చు కాని కావాలనుకున్నవారికోసం.... ఈ పాట్లన్నీ. పాప ఎందుకేమిటి?... పాపతో ప్రేమబంధం బలపడుతుంది. పగలు త్వరగా రాత్రి స్లోగా గడిచిపోతాయి. జీతపురాళ్లు ఎంత సద్దినా చాలవు. బటలు శుభ్రంగా ఉండవు. అయితేనేం గతాన్ని మరిచి వర్తమానం హాయిగా భవిష్యత్తు కోర్కెల పుటగా తోపిస్తుంది— పాప.



సారిడన్ యొక్క సహాయము మీకు అవసరమయ్యే దినాలు

అందరు స్త్రీలకీ తెలుసు... కొన్ని సమయాల్లో కేవలం నివారణ మాత్రమే సరిపోదు

ఒక్కొక్కప్పుడు సారిడన్‌తో సేదదేర్చుకొనే ఆవశ్యకత స్త్రీలకు వుంటుంది. మీకు ఎక్కువ మాంద్యము, నిరుత్సాహము లేక బాధ వున్న యెడల ఒకే ఒక సారిడన్ భారాన్ని తగ్గించి, ఉత్సాహాన్నిస్తుంది. సారిడన్ నొప్పిని, దానివలన కలిగే శ్రమను పోగొట్టును. దానిని వేసుకోగానే మీలో ఎంత మార్పు వస్తుంది! మీరు శక్తితో ఉత్సాహపూరితులై వుంటారు, సరిగ్గా ఆలోచించగలుగుతారు, స్నేహితులతో సరదాగా వుండగలుగుతారు! సారిడన్ యిచ్చే నివారణ సత్వరమైనది, స్థిరమైనది. తలనొప్పి, పంటి నొప్పి మరియు ఒంటినొప్పికి కూడ ఎల్లప్పుడు సారిడన్‌ను మీ దగ్గర వుంచుకోండి. ఒకే ఒక సారిడన్ నొప్పిని పోగొట్టును, సేద దేర్చును, నవోత్సాహమును కలిగించును.

'రోష్' తయారు

ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వోల్టాస్ లిమిటెడ్

వారఫలం

11-10-1968 శుక్రవారం మొదలు
17-10-1968 గురువారం వరకు

మేషం : వృత్తివ్యాపారాల్లో మీకార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. రాజకీయ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. ప్రయాణాలోచనలు చేస్తారు.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృషభం : మీఆత్మవిశ్వాసమే అన్ని వ్యవహారాల్లోను అనుకూలతను సాధించ గలదు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. మిత్రులకు సహాయం చేస్తారు. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

మిధునం : కొన్ని పనులు సులువుగా నెరవేరినా మరికొన్నింటిలో శ్రమ కలుగుతుంది. వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. అధికవ్యయం జరుగుతుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

వారంమధ్యలో అన్నివ్యవహారాల్లోనుచికాకులు

కర్కాటకం : వారం మధ్యలో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి. వ్యాపారంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. పోటీవారిలో గౌరవం బాగా ఉంటుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. అధిక వ్యయం జరుగుతుంది.

సింహం : వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగాఉంటాయి. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొంద గలరు. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాల్లో చికాకులు యేర్పడతాయి. మీ తాలూకు వస్తువులు పోవచ్చును.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. విలాస వస్తువులు కొంటారు.

కన్య : వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. సమయానికి యేదో ఒకవిధంగా డబ్బు చేతికి వస్తుంది. ప్రయాణాలు కొంచెం శ్రమ మీద ఫలిస్తాయి. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి. బంధువులకు సహాయం చేయగలరు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. సంతానానికి సుఖసంతోషాలు లభిస్తాయి.

తుల : కొన్ని వ్యవహారాల్లో మీరు ప్రయోజనం లేని శ్రమకు గురి కాగలరు. వ్యాపారంలో ప్రయాస కలుగుతుంది. వారం మధ్యలో ఆర్థిక వ్యవహారాలు బాగా ఉంటాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీకృషి రాణిస్తుంది. ప్రయాణాలోచనలు చేస్తారు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.

వృశ్చికం : ఏవ్యవహారంలోను ఆరంభంలో కనిపించిన అనుకూలత ఆఖరు వరకు నిలవదు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో జోక్యం చేసికోవడం తగదు. వారం ఆఖరుల్లో అన్ని వ్యవహారాల్లోను అనుకూలత లభిస్తుంది. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. బంధుమిత్రులను కల్సుకొంటారు.

ధనుస్సు : భాగస్వాములతోకలసిచేసేవ్యాపారాలు బాగా ఉంటాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. వారంమధ్యలో అనుకోని చికాకులు యేర్పడతాయి. ఉద్యోగంలో మెప్పుకురాని కార్యభారాన్ని వహిస్తారు. ప్రయాణాలోచనలు చేస్తారు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

మకరం : వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు కొంచెం శ్రమ మీద నెరవేరుతాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం జరుగుతుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

కుంభం : మీకు ముస్ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించగలరు. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. ఎవరితోను వాద ప్రతివాదాలు తగవు. ప్రయాణాలు శ్రమ మీద ఫలిస్తాయి.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

మీనం : సామాన్యమైన పనులకు కూడా విశేషమైన ప్రయత్నం చేయవలసి వస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు వారం ఆఖరులో లాభిస్తాయి. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. దైవ కార్యాలు నెరవేరుతాయి.

— మహేష్

INTERPUB/LG 3 TE

మీరు కొనువాటిలో నమ్మకం ఎలా కుదురు-తుంది?



దీనివల్ల!

బట్టలు కొనేటప్పుడు కేవలం రంగు, డిజైను మాత్రము చూడవద్దు. బట్టయొక్క శ్రేష్ఠత మాటేమిటి? ఉతుకులకు తట్టుకోగలదా? కొన్ని నెలల తర్వాత కొత్తదనం నిలిచియుంటుందా? బట్టమీద లాల్‌భాయ్ ట్రేడ్‌మార్కు ఉంటే పై ప్రశ్నలన్నిటికి "అవున"ని జవాబీయవచ్చును. లాల్‌భాయ్ గ్రూపుకు చెందిన మేము సంవత్సరాల తరబడి శ్రేష్ఠమైన బట్టలు తయారుచేయుచున్నాము. మా ఏడు మిల్లులలో మూడు శతాబ్దాల అనుభవాన్ని ఆధునిక సాంకేతిక పద్ధతులతో చేర్చి వర్తమానకాల వైఖరులకు అనుకూలముగ నుండు బట్టలను తయారుచేయుచున్నాము. కొనువాటిలో నమ్మకముండాలంటే, బట్టలమీద లాల్‌భాయ్ ట్రేడ్‌మార్కు కోసం వెతకండి.

లాల్‌భాయ్ గ్రూప్

ది అర్‌వింద్ మిల్స్ లిమిటెడ్	ది అశోక మిల్స్ లిమిటెడ్	ది అహమ్మదాబాద్ న్యూకాటన్
ది రాయ్‌పూర్ మ్యాన్యుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్	ది సరస్‌పూర్ మిల్స్ లిమిటెడ్	ది నూతన్ మిల్స్ లిమిటెడ్
	ది అరుణా మిల్స్ లిమిటెడ్	



చంద్రరావు రావడం ఆలస్యమైంది. చిదంబరం ఏదో చెప్పేసరికి, చూడామణి నవ్వాడు. చంద్రరావు ఆశ్చర్యంగా యీ సంఘటనను చూశాడు.

ఎందుకు నవ్వుతున్నావు? అని చంద్రరావు చూడామణిని ప్రశ్నించాడు.

'పరమానందయ్య శిష్యుల కథ ఒకటి జ్ఞాపకం వచ్చింది' అన్నాడు చూడామణి.

ఏమిటాకథ? అని చంద్రరావు ప్రశ్నించగా చూడామణి చెప్పడం ప్రారంభించాడు.

ఒకప్పుడు పరమానందయ్య గారికి సుస్తీ చేసింది. శిష్యులందరూ పరమానందయ్య గారికి సేవలు చేయడం ప్రారంభించారు. ఒకడు నూనెరాసిన కాలుకే మరొకడు నూనెరాయడం, ఒకేసారి యిద్దరు ముగ్గురు శిష్యులు వేర్వేరుగా మందులు తేవడంవంటి సంఘటనలు జరిగాయి.

అప్పుడు శిష్యులందరూ దొడ్లో నూతి దగ్గర సమావేశం అయ్యారు. అందులో పెద్ద శిష్యుడు యిలాగ అన్నాడు.

'మనం యిలాగ కలిసి, గురువుగారికి సేవ చేయడంతో యిబ్బందులు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఉంటుంది

'ఎన్నిరకాల పనులు మనం చేయవలసి ఉందో మనకు తెలియదు. అందుచేత గురువుగారి శరీరాన్ని పంచుకోడం మంచిది. ఎవరి భాగానికి చేయవలసిన సేవ వారు చేస్తుంటారు' అన్నాడు మరొక శిష్యుడు.

'రెండవ సూచన చాలా బాగుందని అందరూ అంగీకరించారు. వెంటనే శిష్యులు యేడుగురూ కలిసి గురువుగారి శరీరాన్ని వాటాలు వేసుకున్నారు. కుడికాలు కుడిచెయ్యి, ఎడంకాలు, ఎడంచెయ్యి, కడుపు, వీపు, తల యీ విధంగా వాళ్ళు వాటాలు వేసికొని యెవరి భాగానికి సంబంధించిన సేవను వారు చేస్తున్నారు.

ఒకనాడు పరమానందయ్యగారు నిద్రపోతున్నారు. అప్పుడు ఆయన కుడికాలుమీద తేలు పాకుతుంది. కుడికాలి శిష్యుడు దాన్ని చూశాడు. తేలును చూడగానే అతనికి భయం వేసింది. ఇదివరకు ఒకసారి తనకే తేలుకుట్టగా చాలా బాధపడ్డాడు. ఆ సంఘటన అతనికి జ్ఞాపకం వచ్చింది. వెంటనే కుడికాలి శిష్యుడు జాగ్రత్తగా ఆతేలును చీపురుతో తీసి ఒక భరిణలో పెట్టాడు. ఆ బరిణకు మూతను పెట్టాడు.

వెంటనే కుడికాలి శిష్యుడు, పరమానందయ్యగారి శిష్యుల అత్యవసరసమావేశాన్ని యేర్పాటు చేశాడు.

తను తేలును యెలాగ పట్టుకున్నదీ, తేలు కుడితే బాధ యెలాగ ఉండేదీ, వివరంగా ఉపన్యసించాడు కుడికాలి శిష్యుడు.

అది బాగానేఉందిగాని యిప్పుడు ఆ తేలుని యెక్కడ వదలాలి? అని ప్రశ్నించాడు పెద్ద శిష్యుడు.

'నా యెడంకాలిమీద తేలును పెట్టటానికి వీలు లేదు అన్నాడు యెడంకాలి శిష్యుడు.

'నా బంగారు కడుపు మీద తేలును పెట్టటానికి నేను ఒప్పుకోను' అన్నాడు కడుపు శిష్యుడు.

ఇలాగ యెవరికి సంబంధించిన భాగంమీద తేలును వదలడానికి వాళ్ళు ఒప్పుకోలేదు. ఆ సమయంలో యెడం చెయ్యి శిష్యుడు యేదో పనిమీద బయటకు వెళ్ళాడు.

'ఎడంచెయ్యి శిష్యుడు యిక్కడలేడు కాబట్టి తేలును యెడం చెయ్యిమీద వదిలివేద్దాం' అన్నాడు పెద్ద శిష్యుడు.

దానికి అందరూ అంగీకరించారు. అందరూ కలిసి జాగ్రత్తగా బరిణలో ఉన్న తేలును పరమానందయ్య గారి యెడం చేతిమీద వదిలివేశారు.

తేలు పరమానందయ్యగారి యెడం చేతినికుట్టింది. వెంటనే పరమానందయ్యగారు బాధపడుతూ లేచారు. ఆ బాధకు తట్టుకోలేక పరమానందయ్యగారు కేకలు వేయడం ప్రారంభించారు.

'గురువుగారూ! మొట్టమొదట యీతేలు నా కుడి

కాలిమీదకు వచ్చిందండి. అప్పుడు నేనే యీ తేలును బరిణలో పెట్టాను అన్నాడు. కుడికాలి శిష్యుడు.

'నా యెడంకాలిమీద తేలును పెట్టడానికి నేను ఒప్పుకోలేదుసుమాండీ' అన్నాడు యెడంకాలి శిష్యుడు.

'యెడం చెయ్యి శిష్యుడు యెక్కడకో వెళ్ళిపోయేడు అందుచేత మేం తేలును యెడం చేతిమీద వదిలామండి' అని పెద్ద శిష్యుడు గురువుగారికి మనవి చేశాడు.

'ఇదంతా తన శిష్యులు చేసిన పనే' అని దాంతో పరమానందయ్య గారికి బోధపడింది. ఆ బాధలో ఆయనకు వాళ్ళ మీద చాలా కోపం వచ్చింది.

'శుంఠల్లారా! మీకు చదువూ సంస్కారం యేమీ లేదు. మీ ముఖాలను నాకు చూపించకండి! పొండి!' అని కేకలు వేస్తూ పరమానందయ్య గారు శిష్యుల సామాన్లను బయటకు పారవేశారు.

అప్పుడు యేం చేయాలో శిష్యబృందానికి తోచలేదు. కాని 'మీకు చదువూ సంస్కారం యేమీ లేదు' అని గురువుగారు తిట్టడం వలన వాళ్ళకు పౌరుషం వచ్చేసింది. ఎలాగైనా సరే ఆ రెండింటినీ కూడా సంపాదించాలని వాళ్ళు నిశ్చయం చేసికొన్నారు.

చదువూ, సంస్కారం సంపాదించడానికి యేం చేయాలి? అని వాళ్ళు ఆలోచిస్తుండగా వాళ్ళకి ఒక విషయం గుర్తుకు వచ్చింది.

పరమానందయ్య గారు మహానంద మహర్షి యొక్క శిష్యులు. ఆ మహానందమహర్షి ఒక అడవిలో తపస్సు చేసికొంటూ ఉన్నారు. ఆయన గొప్ప తపశ్శక్తి సంపన్నుడు. తన తపశ్శక్తి వలన ఆయన ప్రతి సోమవారమూ కైలాసానికి వెళ్ళి పరమేశ్వరుని దర్శనం చేస్తుండేవాడు. ఒకసారి యీ శిష్యులందరూ కూడా పరమానందయ్య గారితో మహానందమహర్షి ఆశ్రమానికి వెళ్ళి ఆయన యొక్క దర్శనం చేశారు.

ఆ మహానందమహర్షి తప్ప మరొకరు తమకు చదువూ సంస్కారం ప్రసాదించలేరని వాళ్ళు అనుకొని మహానందమహర్షి ఆశ్రమానికి వెళ్ళి ఆయన కాళ్ళ మీద పడ్డారు. జరిగిన సంగతి నంతా యీ శిష్యులు మహానందమహర్షికి మనవి చేసి తమకు చదువునూ, సంస్కారాన్నీ ప్రసాదించమని వేడుకొన్నారు.

'మీకు నేను ఒక మంత్రాన్ని ఉపదేశిస్తాను. ఆ మంత్రాన్ని మీరు వెయ్యేళ్ళపాటు జపం చేస్తే, పరమేశ్వరుడు ప్రత్యక్షమయి మీకు వరాన్ని ప్రసాదిస్తాడు' అని మహానందమహర్షి వాళ్ళతో అన్నాడు.

'స్వామీ! మాకు మంత్రం జ్ఞాపకం ఉండదు. అందుచేత మాకు యింకా సులువైన మార్గాన్ని ఉపదేశించమని వాళ్ళు మహానందమహర్షిని ప్రార్థించారు.

అప్పుడు మహానంద మహర్షి క్షణకాలం ఆలోచించి యిలాగ అన్నాడు.

'మంత్రించిన కొబ్బరికాయను మీకు యిస్తాను. రేపు ఉదయం మీరు యిక్కడకు ఉత్తరంగా ఒక క్రోసు దూరంలో ఉన్న శివాలయం వద్దకు వెళ్ళండి. అక్కడ ఉన్న కోనేరులో స్నానం చేసి, శివాలయంలో కొబ్బరికాయ కొట్టండి. మీకు పరమేశ్వరుడు ప్రత్యక్షం కాగలడు. అప్పుడు, మీకు కావలసిన వరాన్ని కోరుకోండి' అని మహానందమహర్షి పరమానందయ్య శిష్యులతో చెప్పి ఒక కొబ్బరికాయను వారికి యిచ్చాడు.

మర్నాటి ఉదయం పరమానందయ్య శిష్యులు ఆ కొబ్బరికాయను తీసికొని శివాలయం వద్దకు బయల్దేరారు. దారిలో వాళ్ళకు ఒక సందేహం వచ్చింది.

'తీరా పరమేశ్వరుడు ప్రత్యక్షం అయి మీకు యేం వరం కావాలని అడిగితే, చదువూ, సంస్కారం అనే మాటలను ఆ కంగారులో మనం మరచిపోవచ్చును. అందుచేత మనలో కొంతమంది చదువును అడుగుదాం. మరికొంతమంది సంస్కారాన్ని అడుగుదాం. అప్పుడు మనలో ఒక్కొక్కడు ఒక్కొక్క పదాన్నే జ్ఞాపకం ఉంచుకోవలసి ఉంటుంది. కాబట్టి యిది సులభం' అని వాళ్ళలో వాళ్ళు అనుకొన్నారు.


మిగ్గురు శిష్యులు 'చదువు' 'చదువు' అనడం ప్రారంభించారు. నలుగురు శిష్యులు 'సంస్కారం', 'సంస్కారం' అనడం ప్రారంభించారు. ఈ విధంగా వాళ్ళు 'చదువు సంస్కారం' అనుకొంటూ శివాలయాన్ని చేరుకొన్నారు.


మహానందమహర్షి చెప్పిన ప్రకారం వాళ్ళు కోనేరులో స్నానం చేశారు. తరువాత శివాలయం

ముగ్గురుమూర్ఖులు

లోనికి వెళ్ళి పరమేశ్వరునికి నమస్కారం చేసి కొబ్బరికాయను కొట్టారు.

వెంటనే పరమేశ్వరుడు వారికి ప్రత్యక్షం అయి 'మీకు యేం వరం కావాలి' అని అడిగాడు.





'చదువు' అని జ్ఞాపకం ఉంచుకోవలసిన శిష్యులు ఆపదాన్ని మరచి పోయి, 'అది' 'అది' అనడం ప్రారంభించారు. 'సంస్కారం' అనే పదాన్ని జ్ఞాపకం ఉంచుకోవలసిన శిష్యులు ఆ పదాన్ని మర్చిపోయి 'కారం' 'కారం' అన్నారు.

ఈ రెండుపదాలు కలిసి పరమేశ్వరుడికి 'అధికారం' అనే పదంలాగ వినిపించాయి. ఆ పదాన్ని విని, పరమేశ్వరుడు 'తథాస్తు, మీకు అధికారం లభిస్తుంది' అని వాళ్ళకు వరం యిచ్చివేసి అదృశ్యమైపోయాడు.

పరమానందయ్య శిష్యులు ఆ వరానికి చాలా సంతోషించారు. వెంటనే వాళ్ళు మహానందమహర్షి దగ్గరకు వెళ్ళి, సెలవు తీసికొన్నారు. అక్కడనుంచి వాళ్ళు సరాసరిగా పరమానందయ్యగారి వద్దకు బయల్దేరారు.

'గురువుగారూ! మాకు అధికారం వచ్చేసింది' అని కేకలు వేసి కొంటూ వాళ్ళు పరమానందయ్యగారి వద్దకు వచ్చారు.

'మీకు అధికారం యేమిటి?' అని ఆయన ప్రశ్నించగా, జరిగిన సంగతినంతా శిష్యులు ఆయనకుచెప్పారు.

'వీళ్ళకు అసలు ప్రపంచ జ్ఞానం లేదు. ఇటువంటి వాళ్ళకు అధికారం యెలాగ వస్తుంది? ఒక వేళ, యిటువంటి వాళ్ళకు అధికారం వస్తే, దేశానికి యెంత యిబ్బంది కలుగుతుంది?' అని పరమానందయ్యగారు చింతించాగు. ఈ విషయం యేమిటో తేల్చుకోవడానికి ఆయన మహానంద మహర్షి వద్దకు వెళ్ళారు.

పరమానందయ్యగారు తనకు కలిగిన సందేహాలను మహానంద మహర్షికి మనవి చేశారు. అప్పుడు మహానంద మహర్షి అతనితో యిలాగ అన్నాడు.

పరమానందయ్యా! నీకు వచ్చిన సందేహమే నాకూ వచ్చింది. పోయిన సోమవారంనాడు నేను కైలాసానికి వెళ్ళాను. అప్పుడు నా సందేహం పరమేశ్వరునికి తెలియజేశాను. దానికి పరమేశ్వరుడు యిలాగ జవాబు యిచ్చాడు.

'వీళ్ళకు అధికారం యిప్పుడు రాదు. ఆంగ్లేయులు కొంతకాలం పాటు భారతదేశాన్ని పరిపాలిస్తారు. ఆంగ్లేయులు భారతదేశాన్ని వదలి వెళ్ళిపోయినతరువాత వీళ్ళు అధికారంలోనికి వస్తారు. అప్పుడు అధికారంలోనికి రావడానికి ప్రపంచ జ్ఞానం, వివేకం మొదలైనవి అక్కరలేదు. కేవలం కులంయొక్క బలం వల్లనో, ధనబలం వల్లనో లేకపోతే ఫలానా ఆసామీ యొక్క కుమారుడనో, కుమార్తెనో వీళ్ళు అధికారాన్ని చేజిక్కించు కొంటారు''.

'ఇదీ పరమానందయ్య శిష్యుల కథ' అని చూడామణి చెప్పడం పూర్తి చేశాడు.

'అయితే ఆపరమానందయ్య శిష్యులేనన్నమాట మనను యిప్పుడు పరిపాలిస్తున్నారు' అని చిదంబరం అన్నాడు.

'ఇంతమాత్రానికే అలాగున అనుకోవలసిన అవసరం లేదు. ఆంగ్లేయులు భారతదేశాన్ని వదలి వెళ్ళిపోయిన తరువాత పరమానందయ్య శిష్యులు అధికారంలోనికి వస్తారు, అని మాత్రం పరమేశ్వరుడు అన్నాడు కాని దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే వాళ్ళు అధికారం

ం నికి వస్తారు అని అనలేదుగదా! అందుచేత యింకా కొంతకాలం పోయిన తరువాత పరమానందయ్య శిష్యుల అధికారంలోనికి రావచ్చును. అయినా యిప్పుడు మనను పరిపాలిస్తున్నది పరమానందయ్య శిష్యులే అని అనుకోవడానికి సాక్ష్యం యేముంది.?'అని ప్రశ్నించాడు.చంద్రరావు.

'పరమానందయ్య శిష్యులే యిప్పుడు దేశాన్ని పాలిస్తున్నారని చెప్పడానికి కావలసినంత సాక్ష్యం ఉంది'అంటూచూడామణి చెప్పడం ప్రారంభించాడు.

'క్రైస్తవ మతప్రచారకుడైన ఫెర్రర్ విషయంలో కేంద్రప్రభుత్వం యెలాగ వ్యవహరిస్తున్నదో ఆలోచించండి. ఫెర్రర్ అభ్యంతరకరమైన చర్యలను జరుపుతున్నాడని మహారాష్ట్ర ప్రభుత్వం ఆరోపించి రాష్ట్రాన్నుంచి బహిష్కరించింది'

'ఫెర్రర్ చర్యలు అభ్యంతర కరంగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం అంగీకరిస్తే అతన్ని మొత్తం మనదేశంనుంచే బహిష్కరించాలి. లేదా ఫెర్రర్ చర్యలు అభ్యంతరకరంగా లేవని కేంద్ర ప్రభుత్వం భావిస్తే, ఆవిషయాన్ని మహారాష్ట్ర ప్రభుత్వానికే నచ్చ జెప్పాలి, అతను అక్కడే ఉండేలాగున చూడాలి.

'కేంద్రప్రభుత్వం యీ రెండింటిలో దేన్నీ చేయలేదు. ఫెర్రర్ తమ రాష్ట్రంలో ఉండకూడదన్న మహారాష్ట్ర ప్రభుత్వం యొక్క వాదనను, కేంద్రం అంగీకరించింది. అంటే ఫెర్రర్ చర్యలు అభ్యంతర కరంగా ఉన్నాయని ఒప్పుకొన్నట్లే గదా!'


అభ్యంతరకరమైన చర్యలను జరుపుతున్న ఫెర్రర్ మహారాష్ట్రంలో మాత్రం ఉండకూడదు కాని మరో రాష్ట్రంలో ఉండవచ్చును. అని అంటున్న నాయకులకు, తేలు కుడికాలుమీద కుట్టకూడదు గాని యెడం చెయ్యిని కుట్టవచ్చును అని అన్న పరమానందయ్య శిష్యులకు భేదం ఉందా?

తేలు కుడికాలు మీద కుట్టినా, యెడం చెయ్యిమీద కుట్టినా బాధ పడవలసింది పరమానందయ్యగారే కదా! కుడికాలు యెడంచెయ్యి యివి ఆయన శరీరంలో భాగాలేకదా! యెక్కడ కుట్టినా బాధ ఒకటేకదా! యీ వివేకం పరమానందయ్య శిష్యులకు ఉందా?

ఫెర్రర్ తన అభ్యంతర కరమైన చర్యలు మహారాష్ట్రంలో జరిపినా, గుజరాత్‌లో జరిపినా ఆంధ్రప్రదేశ్‌లో జరిపినా, మొత్తం మీద బాధ పడేది భారతమాతేకదా? మహారాష్ట్రం, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ యివి అన్నీ ఆమెలో అంతర్భాగాలే గదా! ఏ రాష్ట్రానికి హాని కలిగినా, మొత్తం దేశానికే హాని కలిగినట్లు కాదా?' కాని యీ వివేకం మనదేశ పరిపాలకులకు ఉందా?' అని చూడామణి ప్రశ్నించగా చంద్రరావు సమాధానం యివ్వలేదు.

'ఇంతేకాదు మనను యిప్పుడు పరిపాలిస్తున్నది పరమానందయ్య శిష్యులే అని చెప్పడానికి చాలా సాక్ష్యాలు ఉన్నాయి' అని చూడామణి అంటుండగా చిన్న చినుకులు పడడం ప్రారంభించాయి. దానితో ముగ్గురు మూర్ఖులూ ఊరిపైపు బయల్దేరారు. ●

నీటిగుర్రం



ఇంగ్లీషు భాషలో ఇది హిప్పోపొటమస్. దీని అర్థంకూడా నీటిగుర్రమనే అయినా నిజానికి ఇది పందికి దగ్గర బంధువు. ఏనుగు తరవాత ఏనుగంత పెద్దది. పక్కవాటుగా చూస్తే తలకాయ గుర్రాన్ని గుర్తుకు తెస్తుంది. ఎక్కువకాలం నీటిలోనే గడుపుతుంది. కళ్ళు. చెవులు ముక్కు, తలకు పైతట్టుగా, దగ్గర దగ్గరగా ఉండడంవల్ల, ఆమాత్రం స్థలం నీటిపై ఉంచితే సరిపోతుంది. శత్రువులకు కనబడకుండా సృష్టి దీనికిచ్చిన వరం అది.

హిప్పో ఆఫ్రికాలో మాత్రం నివసిస్తోంది. సుమారు 4 టన్నులబరువు ఉండే ఇది 12 అడుగుల పొడవుంటుంది. కాళ్ళు చాలా పొట్టిగా ఉండడంవల్ల నడుస్తున్నప్పుడు పొట్ట నేల కొనుతున్నట్లు ఉంటుంది దీనివల్ల హిప్పోకు బరువుమొయ్యడం పని 'తేలిక' అవుతుంది.

నీటిలోనే ఎక్కువకాలం ఉండడం వల్ల ఈదడంలో దీనికి ఎంతో ప్రజ్ఞ ఉంది. నీటిపైన తేల గల్గుతుంది. నీటిఅడుగున తొందరగా పరిగెడుతుంది. నూటికి నూరుపాళ్ళు శాఖాహారులు కావడంవల్ల నీటిమొక్కలని విపరీతంగా తింటాయి. 'జూ' లో మనం వేరుశెనగ గింజలాటి ఆహారం ఏదైనా అందిస్తే గుహలాటి తన నోటిని ఆశగా తెరుస్తుంది. ఒక్కటొక్కటి ఎన్నిసార్లిచ్చిన అన్నిసార్లు 'గుహ' నోటిని తెరుస్తుంది. మనకి విసుగురావాలి కాని దానికి విసుగురాదు. పూర్తిగా తెరిచిన దానిలో ఒక మనిషి సర్దుకొని కూర్చోవచ్చు!

ఒకే ఒక పిల్లను కంటుంది. దాని కోసం ప్రాణం ఒడ్డడానికి సిద్ధంగా ఉంటుంది. మొసళ్ళభయంచేత పిల్లని కనడానికి ఏదైనా ఒక చిన్న సరస్సుకి పోతుంది. మొసళ్ళు పెద్దవాటి దరి దాపుకు రాలేవుకాని పిలయితే చిన్నవాటిని తినేస్తాయి. హిప్పో నోటిలో 10 అంగుళాల పొడవైన చాకుల్లాటి కోరదంతాలున్నాయి. నిజానికి అవి 30 అంగుళాలపొడవు. అంటే మనచెయ్యి అంత పొడవు. అయినా చాలమట్టుకు ఇవి దవడలోపల ఉంటాయి. ఈ దంతాలుతో బొమ్మలు అవి చెక్కుతారు. అందుకనే మానవుడు పిటిని చంపడం జరుగుతోంది. నీటిపైకి వచ్చినప్పుడు తడి ఆరిపోకుండా హిప్పో చర్మం ఎర్రటి మాపివదార్థాన్ని స్రవిస్తుంటే. ఇందువల్ల అది రక్తాన్ని స్రవిస్తుంది. అనే అభిప్రాయం ఏర్పడింది!

—జమ్మి కోనేటిరావు



2

సాయంకాలము అయిదుగంటలకు కాలేజి నుంచి వచ్చిన గోపీ ఆత్రంతో తండ్రి దగ్గరనుంచి వచ్చిన ఉత్తరం విప్పి చదువుకున్నాడు. మొట్టమొదటి పంక్తిలోనే 'కొత్తతమ్ముడు పుట్టాడ'ని ఉన్నది. తరువాత పది పంక్తులు ఇంటిబాధలు ఏకరువు పెట్టాడు. చివరి రెండు పంక్తులు జాగ్రత్తగా శ్రద్ధగా చదువుకొమ్మని వ్రాశాడు.

ఇంటినుంచి గోపీ వచ్చి సరిగా పదిహేను రోజులయింది. జాగ్రత్తగా చదువుకొమ్మని తండ్రివ్రాసిన ఉత్తరం ఇది మూడోది. ఉత్తరం చదువుకుని గోపీ ఒక నిట్టూర్పు విడిచాడు. హాస్టల్లో ఖర్చులు భరించటం కష్టమని నలుగురు విద్యార్థులు కలిసి మారుమూలగా ఒకగది అద్దెకు తీసుకున్నారు. శేఖర్ రాజా గోపితో కులాసాగా మాట్లాడటమేగాని అతడి ఇంటిసంగతులు ఎప్పుడూ అడగరు. కాంతం గోపీని ఎప్పుడూ వెన్నంటి తిరుగుతూ ఉంటాడు. తండ్రివ్రాసిన ఉత్తరం గోపీ చదువుతూ ఉంటే వెనుకనే నిలబడ్డాడు. గోపీ ఉత్తరం మడిచి జేబులోపెట్టుకుని మాట్లాడకుండా గోడ కానుకుని చతికిలపడ్డాడు.

'నీ కెంతమందిరా తమ్ముళ్లు గోపీ?'

గోపీ ఉలికిపాటుతో తల పైకెత్తి చూస్తూ 'ఇప్పుడా ప్రశ్న ఎందుకు వచ్చింది?' అన్నాడు కనుబొమ్మలు ముడుస్తూ.

'ఊరికేనే అడిగా. నీకెందుకా ఉలికిపాటు ?'

దీర్ఘంగా శ్వాసపీలుస్తూ 'చెప్పమన్నావా? ఇదివరకు నాతోనలుగురు ఇప్పుడు ఐదోవాడు ఉదయించాడు' పెదవి విరుస్తూ అన్నాడు.

'విచారిస్తున్నావటరా తమ్ముడు పుట్టినందుకు గోపీ? కావాలంటే వస్తారట్రా తమ్ముళ్లూ చెల్లెళ్లూ? నాకు కావాలంటే వస్తారా చెప్పు? అట్లా చూస్తావేం కొంప మునిగినట్టు?' కాంతం గోపీ బుజమ్మీద చెయ్యివేసి బయటికి తీసుకు వచ్చాడు.

గోపీ తండ్రి దగ్గర్నుంచి ఉత్తరం వచ్చినప్పుడే ఇంటినిగురించి ఆలోచిస్తాడు. శేషగిరి తరువాత శంకరం ఈ సంవత్సరంతో హైస్కూలు చదువు అయిపోతుంది. ఆడపిల్లలు విమల కమల స్కూలుకు వెళ్లుతున్నారన్న మాటేగాని వాళ్ల చదువులను గురించి తల్లితండ్రీ అంతగా పట్టించుకోవటం లేదు. శేషగిరి శంకరం—మురళి—వీళ్లంతా ఏం చదువుతారు ? ఎక్కడ చదువుతారు? వాళ్లచదువులు ఎట్లా సాగుతాయి? మెడిసిన్ తనకు మూడో సంవత్సరం. తండ్రి పంపే ఏభయి చాలవు. ఉదయం ఏడు గంటలకే స్నానాదికాలు ముగించుకుని రెండుమైళ్ల అవతలిగా ఒకయింట్లో ఇద్దరు చిన్నపిల్లలకు ట్యూషను చెబుతున్నాడు. వాళ్లిచ్చే ఇరవై కలిపితేగాని తనకు భోజనం కాఫీ గడవదు.

గోపీ తన పరిస్థితులను బాగా అర్థం చేసుకున్నాడు. కష్టపడి రాత్రింబవళ్లు చదువుతున్నాడు. అతడాగదిలో దీక్షగా కూర్చుని చదువుతూ ఉంటే, రాజా శేఖర్ వాకిట్లోకూర్చుని కబుర్లు చెప్పుకుంటూ నవ్వుతూ తుళ్లుతూ ఉండేవారు. కాలేజిలో చేరినందుకు చదవటమేగాని చదువు మీద ఆసక్తిలేదు కాంతానికి. హాస్టలు నియమాలకు లొంగి ఉండలేక గోపీవాళ్లతో కలిసి ఈ గదిలోకి వచ్చాడు. తల్లిదండ్రులకు ఒక్కడే కొడుకు. ఎన్నేళ్లు చదివినా అడిగేవారు లేరు. వెంటనే ఉద్యోగం చేయవలసిన వొత్తిడి అంతకంటెలేదు.

కాంతం బయటికి నడిపించుకు పోతూ ఉంటే చేతులు విడిపించుకుంటూ 'ఎక్కడికి ?' అడిగాడు గోపీ బిత్తరపోయి చూస్తూ.

'మిఠాయి పెట్టకపోతే పోనీ కాని ఒక పిక్చరయినా చూపించరా నీకు తమ్ముడు పుట్టినందుకు' కాంతం మళ్లీ గోపీ చెయ్యి పట్టుకున్నాడు.

'నన్నెందుకు ఏడిపిస్తావు ? చెయ్యి వదులు'

'గోపీ నీ సంగతంతా తెలుసుగాని మాతో నడు' శేఖరం కాంతం చెరొక పక్క నడుస్తూ అతడి భుజాలమీద చేతులు వేశారు. గోపీని ఇద్దరిమధ్య కూర్చోబెట్టుకున్నారు థియేటరులో.

ఇది జరిగిన వారానికి కాంతం గోపీకి తెలియకుండా పెట్టె చేతబట్టుకుని రామనరసయ్య వాకిటితలుపు కొట్టాడు.

దీప దీపాలవేళ. రామనరసయ్య అప్పుడే ఇంటికివచ్చి కుర్చీకి చేరబడ్డాడు. కొత్త మనిషి లోపలికి వస్తుంటే చూసి లేచాడు.

'మాది విశాఖపట్నమండీ. నేను గోపీ స్నేహితుడిని'

'లోపలికి రావోయ్. ఏమిటి విశేషాలు ? గోపీ కులాసాయేనా ?'

గోపీకి మారుగా అతడి స్నేహితుడు వచ్చాడనగానే సావిత్రమ్మ ఆదుర్దాతో గడపలో నిలబడ్డది.

'కులాసాగానే ఉన్నాడు. గోపీకి తమ్ముడు

పుట్టాడని మీరు వ్రాశారు. చూడాలని వచ్చాను' రామనరసయ్య చూపించిన స్టూలుమీద కూర్చుని ఇల్లు నాలుగు ప్రక్కలూ కలియజూశాడు.

విశాఖపట్నంనుంచి వచ్చిన గోపీ స్నేహితుడిని చూడటానికి విమల, కమల, మురళి వచ్చి గోడవారగా నిలబడ్డారు.

పసిపిల్లవాడికి తీసుకువచ్చిన బట్టలు—పెద్ద పిల్లలకు తెచ్చిన మిఠాయి కాంతం వాళ్లను దగ్గరికి పిలిచి ఇచ్చాడు.

'గోపీ చదువు ఎలా ఉంది ?' రామనరసయ్య తరిచి తరిచి అడిగాడు.

'గోపీ కేమండీ. మా అందరికంటె బాగా చదువుతాడు. మేము వారానికి ఒకసారి పుస్తకం చేతబడితే గోపీ వారానికి ఒక రోజయినా ఊరికే ఉండడు.'

తల పంకిస్తూ దీర్ఘంగా నిట్టూర్చాడు రామనరసయ్య.

ఒక అరగంట కూర్చుని ఇంటి పరిస్థితులన్నీ అవగాహన చేసుకుని బస్సు ఎక్కాడు కాంతం. దారి పొడుగునా సావిత్రమ్మ ఆప్యాయంగా మాగాయముక్క వేసి పెట్టిన భోజనాన్ని స్మరించుకుంటూ గది చేరాడు.

* * *

కాలేజి వరెండామీద ఆలోచిస్తూ నడుస్తున్నాడు గోపీ. నోట్సు వ్రాసుకుంటున్నాడు గాని టెక్స్ట్ పుస్తకాలు చదవందీ విషయం పరిపూర్ణంగా అర్థం కావటం లేదు. ఎవరిదగ్గర పుస్తకం తీసుకున్నా కనీసం రెండురోజులయినా తనదగ్గర ఉంచుకోవాలి.

అనిత ఎదురుగా వస్తున్నది. క్రింది నుంచి వరెండా గట్టుమీదికెక్కి పరుగెత్తినట్టుగా నడుస్తున్నది. అటూ ఇటూ అర గజం దూరంవరకూ జడలు ఊగుతున్నాయి. చీరెకొంగు జీరాడి పోతున్నది. వరెండా మూలమలుపు మీద ఇద్దరూ కలుసుకున్నారు.

'మీ నోట్సు ఓమారు నా కివ్వగలరా?' అడిగింది అనిత నడక ఆపుచేసి.

'దానికేం తీసుకోండి'

'నాలుగు రోజులనుండీ అడుగుదామనుకుంటున్నాను'

'అడగలేదేం మరి?'

అనిత తలవంచుకుంది చేతివేళ్లు సవరించుకుంటూ.

'స్టాండర్డు కాదనుకున్నారా ? అయితే ఇంకెవరినయినా అడగండి. దానిలో ఏముంది ?'

'ఛా ఛా. నే నామాట అన్నానా ? ఆ మాట నే నసలు అనగలనా ?'

'మరేమిటి ?'

అనిత మాట్లాడకుండా అడుగు ముందుకు వేసింది. ఇద్దరూ క్లాసులోకి వెళ్లి కూర్చున్నారు.



అనితకు వారంరోజుల క్రిందట కామేశంతో జరిగిన వ్యవహారం మనసులో మెదులుతున్నది. అనిత నోట్సు కావాలని అడగగానే కామేశం మరునాడు తెచ్చి యిచ్చాడు. ఇంటికి వెళ్ళిన తరువాత చదువుకుందామని అనిత నోట్సు తెరిచి చూసింది.

మధ్యమధ్య చేత్తో వేసిన బొమ్మలు కనబడ్డాయి. ఒక చిత్రంలో స్త్రీబొమ్మ ఎదుట దోసెడుపూలతో వంగి పాదార్చన చెయ్యటానికి సిద్ధంగా ఉన్నాడొక యువకుడు. ఆ బొమ్మను బాగా పరిశీలించి చూసింది. ముఖపోలికలన్నీ తనవే. ఆ జడలు ముందుకు ఒకటీ వెనుకకు ఒకటీ వేసుకోవటమూ, పైటకొంగు ఒంటిపొరన బుజానికి తగిలించి నేలకు జీరాడనీయటం— అంతా తనే. ఆ పూజారి ఎవరు?...ఎవరబ్బా? కళ్ళు విప్పుకుని బాగా చూసింది. అతడు కామేశం.

ఆ మరునాడే నోట్సు తిరిగి ఇచ్చేసింది.

'ఇంత తొందరగా కాపీ చేసుకున్నారా?'

'అవును' అని చట్కున జవాబిచ్చింది. ఆ వృత్తాంతమంతా ఇప్పుడు గోపీకి చెప్పటానికి సందేహించింది.

కామేశం కుర్చీల సందులోనుంచి అనితను చూస్తున్నాడు.

అనిత ఒళ్ళు జల్లుమంది.

క్లాసయి ఇంటికి వెళ్ళేటప్పుడు ప్యూను గబగబా పరుగెత్తుకుంటూ వచ్చాడు. 'సార్. పెథాలజీ ప్రొఫెసరుగారు రమ్మంటున్నారు.'

జీవితవలయాలు

'నన్నేనా?'

'అవును సార్'

గోపీ గుండె గబుక్కుమన్నది. ప్రొఫెసర్లు సాధారణంగా ఏదో చివాట్లు పెట్టటానికే గదికి పిలుస్తారు. గోపీ మెల్లగా అడుగులో అడుగు వేసుకుంటూ పెథాలజీ ప్రొఫెసరు నిరంజనం గదికి వెళ్ళాడు.

ఆయన గోపీకి ఒక కుర్చీ చూపించి కూర్చోమన్నాడు.

గోపీకి లోపలినుంచి వణుకు వస్తోంది. ముందు మర్యాదచేసి తరువాత చివాట్లు పెడతాడు కాబోలు.

'నమస్కారం సార్' నేల చూపులు చూస్తూ చేతివేళ్ళు సర్దుకుంటూ ఒదిగి ఒదిగి కూర్చున్నాడు గోపీ.

'అంత బిడియపడతావేమిటోయ్? సరిగ్గా కూర్చో.'

చిరునవ్వు తెచ్చుకుంటూ 'బాగానే కూర్చున్నానండి' ఒకదానికొకటి కొట్టుకుంటున్న మోకాళ్ళను నిలవదొక్కుకుని సర్దుకుని కూర్చున్నాడు గోపీ.

'మీదే వూరు?'

గోపీ చెప్పాడు.

'మూడవ సంవత్సరం క్లాసులో ఎవరు బాగా చదువుతారని వాకబుచేస్తే నీ పేరు చెప్పారోయ్.'

కాళ్ళు ఒణుకుతున్నా గోపీ తల ఎత్తి చిరునవ్వు నవ్వాడు.

'అయితే మీ నాన్నగారు ఏంపని చేస్తున్నారు?'

గోపీ ఆయన అడిగిన వివరాలన్నీ చెప్పాడు.

'మా అనిత చదువుతుందిగాని కొంచెము బద్ధకస్తురాలోయ్. నీవు కాస్త శ్రద్ధ తీసుకొని గైడ్ చేయాలి.'

అమ్మయ్య అనుకున్నాడు గోపీ. అతడి మనసు కాస్త కుదుటపడ్డది. ధైర్యము తెచ్చుకొని 'నోట్సు యిమ్మంటారు ఇస్తానండి' అన్నాడు.

'నోట్సు కాదోయ్ కావలసింది. దానిచేత చదివించాలి. నిరుడు పరీక్షపోయింది. అది కంబైండు స్టడీస్‌తోతప్ప ప్యాసుకాలేదని నా నమ్మకం. నీవు మా యింటికి వచ్చెయ్యి. ఒకగది నీకోసం ఏర్పాటు చేస్తాను. నీకు కావలసిన వసతులన్నీ ఏర్పాటుచేస్తాను.'

'నన్ను కొంచెము ఆలోచించుకోనీయండి.'

'ఎందుకు? దేనికి ఆలోచన? నీవు ఇప్పుడున్న గదికి అద్దె ఏమయినా కట్టాలా?'

'అది కాదండి'


'సరే. నాలుగురోజులు టైం తీసుకో.'

'అలాగేనండి' గోపీ ప్రొఫెసరుకు నమస్కారంపెట్టి లేచాడు. ఆలోచిస్తూ యింటికి బయలుదేరాడు. గేటు దగ్గర కారెక్కుతూ అనిత కనబడ్డది. అతడిని చూడగానే తల వంచుకుంది.

ప్రొఫెసరు ఇంట్లో గోపీకి వాకిటిగది ఏర్పాటయింది. ఆ గదిని ఆనుకుని బాత్‌రూము ఉంది. దానికి ఎదురుగా అనిత చదువుకునే గది. దానిలో ఇద్దరూ కలిసి చదవటానికి కూర్చునేవారు. రాత్రి పదకొండు గంటలయిన తరువాత అనిత మేడ మీదికి పడుకోవటానికి లేచి వెళ్ళేది.

ప్రొఫెసరు ఇంటికి వచ్చిన తరువాత గోపీకి బట్టల ఇబ్బంది వచ్చింది. అంతకు పూర్వము వేసుకున్నట్టుగా తెల్ల డ్రిల్లుప్యాంట్లు రెండిటితో కాలం గడపటం కష్టమనిపిస్తున్నది. రూములో ఉన్నప్పుడు మాసినబట్టలు ఎప్పటికప్పుడు వాషింగ్ కంపెనీలో ఇచ్చేవాడు. కొంచెం నలిగినా మాసినా లెక్కచెయ్యకుండా వేసుకునేవాడు. ఇప్పుడట్లా వేసుకోవటానికి కష్టంగా ఉంది. ఇంతవరకూ అతడికి ఒకటే ఏప్రన్. అది మాసినా ఎలాగో సర్దుకుంటూ ఉండేవాడు. కాని ఇప్పుడు మరొకటి కుట్టించుకోవలసి వచ్చింది.

మారు ఆలోచించకుండా గోపీ తండ్రి




Amul

ఉత్తరాలు రాసేవారికి మనవి: ఉత్తరాలు యినంత చిన్నవిగా **ఉండాలి!** కాగితానికి వయిపునే రాసి **ఉండాలి.** రాసినవారి పేరు, చిరునామా తెలుగు అక్షరాలలోనే ఉండాలి. వీలయినంత **దాకా** ఇంగ్లీషు, ఇతర భాషల అక్షరాలు వాడవద్దని లేఖకులకి మనవి చేసుకుంటున్నాము. (సం)

జీవితవలయాలు

పంపించిన ఏభయిరూపాయలు పెట్టి సువార్నైన ప్యాంట్లు రెండు కుట్టించాడు. ట్యూషన్లమీద వచ్చిన డబ్బుతో ఏప్రన్ ఒకటి కుట్టించాడు. బూట్లు పాడైపోయి ఎంతో కాలమయింది. అవి నోళ్లు తెరుచుకుని చూస్తున్నాయి. అక్కడికి రెండు రూపాయలు పెట్టి సోల్ వేయించాడు.

'ఏదేమిటోయ్? కాలేజికి అనితతో కారులో రాకపోయావా!' అన్నాడు ప్రొఫెసరు.

'వద్దండీ నేను మామూలుగా నడిచే వస్తాను. నాకు అలవాటే.'

'నీ గదికంటె మాయిల్లు కాలేజికి దూరం కదుటోయ్?'

'అయినా ఫరవాలేదండి, కాస్త ముందుగా బయలుదేరుతానండి'

గోపీ తమగదిలోనుంచి వెళ్లిపోతాడని తెలియగానే కాంతం సంతోషించాడు. 'ఏరోయ్- కోటలో పాగా వేశావ్? కథ ఎప్పటినుంచి నడుస్తోంది చెప్పవూ?' కాంతం రాజా శేఖర్ చేతులు పట్టుకుని గుంజారు గోపీని. వాళ్లను వదిలించుకుని పక్క చుట్టుకుంటున్నాడు గోపీ.

'ఓరేయ్—ఒక యింటి వాడవటానికి కూడా ప్రయత్నిందరా'

'అబ్బబ్బ నేను అక్కడికి వెళ్లుతున్నానంటే మీరంతా తెగ ఊహించేస్తున్నారేమిటి?' రిక్షా పిలిచి సామాన్లు పెట్టుకుని అందరితో చేతులుకలిపి బయటపడ్డాడు గోపీ.

* * *

నోట్సు తిరగవేసుకుంటున్న గోపీకి ఉత్తరం చేతికి అందిచ్చాడు ఆ యింటి నౌకరు. ఆ ఉత్తరం ప్రొఫెసరు ఇంటికి డైరక్టు చేసినవాడు కాంతమే అయి ఉండాలి. చిన్నతమ్ముడికి ఏడాది వెళ్లిందిట. లివరు జబ్బుట. శంకరం పరీక్ష మళ్లీ పోయిందిట. శేషగిరి రిజల్టు ఇంకా తెలియలేదట. తెలిస్తేగాని తరువాత ఏంచేసేదీ ఆలోచించరట. విమల కమలలను గురించి ఏమీ వ్రాయలేదు.

ఉత్తరం మడిచి జేబులో పెట్టుకున్నాడు. కొంత సేపటికిగాని ఇంటిని గురించిన ఆలోచనలనుండి తేరుకోలేకపోయాడు.

కాలేజికి సెలవులు ఇవ్వగానే గోపీని రమ్మని తండ్రి రెండు ఉత్తరాలు వ్రాశాడు. అతడికి వచ్చే ఉత్తరాలు ఇంకా ఆ గది ఎడ్రసుకే వస్తున్నాయి. రాజుకు రహస్యంగా ఇతరుల ఉత్తరాలు చదివే అలవాటు ఉంది. గోపీ ప్రొఫెసరు ఇంట్లో ప్రవేశించిన తరువాత అతడి తలిదండ్రుల రియాక్షను ఏమిటో తెలుసుకోవాలన్న కుతూహలము రాజులో రేకెత్తింది.

ఆ నాడు మంగళవారమయినా రాజు కాలేజికి వెళ్లలేదు. బెణికినకాలు కాపుకుంటూ మంచంమీద పడుకున్నాడు. పోస్టుమన్ వచ్చి ఒక కార్డు చేతికిచ్చాడు. రాజు తిప్పి చూశాడు చిరునామా కోసం. ఆ ఉత్తరం గోపీది. అక్షరాలు కుదురుగా లేవు. లైను లన్నీ వంకర టింకరగా ఉన్నాయి.

'చిరంజీవి గోపీని దీవించి వ్రాయునది ఏమనగా నీవు ఇంటికివచ్చి ఏడాదికి పైగా అయింది. నాన్నకు ఈ మధ్య ఒంట్లో అంతగా బాగుండటంలేదు. డబ్బుచిక్కులు చాలా వచ్చాయి. తమ్ముళ్లు చెల్లెళ్లు ఏదో చదువుతున్నారు. ఇంటికి పెద్దవాడవు. ఒక్కసారి వచ్చి నాలుగు విషయాలూ విచారించి వెళ్లు. అందరూ నిన్ను చూడాలనుకుంటున్నారు. వెంటనే ఓకార్డు వ్రాయి.

ఇట్లు
మీ అమ్మ'

ఉత్తరం చదివిన తరువాత రాజు మనసులో ఉన్న చిలిపితనమంతా పోయింది. దాన్ని పట్టుకుని కాలేజికి రెండుసార్లు వెళ్లాడు గోపీ కలవలేదు. చివరకు ప్రొఫెసరు గారింటికి ప్యూనుచేత పంపాడు.

పదిగంటలు దాటింది. అనితకు నిద్ర ముంచుకు వస్తోంది. ఆవలిస్తూ చిటికెలు వేస్తోంది.

'ఈవేళప్పుడు వచ్చావేమిటోయ్?' గడపలో నిలబడ్డ ప్యూన్ను పలకరించాడు గోపీ.

'రాజుట. తమకు తెలుసునట. ఇప్పుడిచ్చి రమ్మన్నారండి'

గోపీ ప్యూనుతో మాట్లాడుతూఉండగా అనిత లేచి వెళ్లిపోయింది. ఉత్తరం చదువుతూ గాఢంగా నిట్టూర్చాడు గోపీ.

అతడికి రెండురోజులనుండి రాధికకు నోట్సు తయారు చేయటంతో సరిపోతున్నది. మళ్లీ ఒక సబ్జక్టులో తప్పిపోయింది అనిత.

'అట్లా కాదోయ్ నోట్సంతా బట్టీ పెట్టించు. చదువుతుందిగాని దాని బుర్ర

అక్కడ ఉండదు మరి ఏం చేస్తాం?'

ప్రొఫెసరుగారు ఈ అమ్మాయిని మెడిసన్‌లో ఎందుకు ప్రవేశపెట్టారు? అనిత చదవదు. చదివినా జ్ఞాపకం ఉండదు. షోకులమీద ఉన్న శ్రద్ధ చదువుమీద లేదు. గోపీ చెబుతుంటే ఎటో చూస్తూ ఆలోచిస్తూ ఉంటుంది. ఆమాట ఆయనతో చెప్పటానికి వీలులేదు. అనితను హెచ్చరించటానికి అంతకంటె వీలులేదు.

అనితకు రాత్రి పదిగంటలవరకూ చెప్పి తనపాఠాలు తెల్లవారుజామున లేచి చదువుకుంటున్నాడు. అనితమాట ఎలా ఉన్నా తను పరీక్ష తప్పకుండా ప్యాసవాలి. తన పరిస్థితులు వేరు. క్షణమొక యుగముగా—పైసా ఒక రూపాయిగా తన దృష్టిలో నిలిచిపోయాయి. తనకు పరీక్షలు సవాలు విసుర్తున్నాయి. జాగ్రత్తగా చదవాలి. తను చదువుకోవాలి—అనితచేత చదివించాలి.

ప్రొఫెసరు నిరంజనం ఇంటికి వచ్చినప్పటినుండీ గోపీని ఆయన భోజనానికి హోటలుకు పోనివ్వటంలేదు. రెండు పొద్దులా కాఫీ టిఫిన్ ఆయన ఎదుట తీసుకోవలసిందే. రాత్రి భోజనాల సమయంలో ఆయన అనితనూ గోపీని చెరోపక్క కూర్చోబెట్టుకుని కాలేజి సంగతులూ చదువుల సంగతులూ అడుగుతూ ఉంటాడు.

'చూడవోయ్. నాకు ఉన్నదల్లా ఈ అమ్మాయి ఒక్కతె. అనితను ఎలాగయినా డాక్టర్ని చేద్దామని ఉంది. నేను రిటైరయిన తరువాత నా ప్రాక్టీసును అందుకోవాలి' భోజనం ముగిస్తూ అతడి ముఖం కేసి తిరిగి అన్నాడు.

'ఈ సారి తప్పకుండా ప్యాసవుతుంది. కొత్తనోట్సు తయారు చేశాను. అది రెండు పొద్దులా చదువుకుంటే చాలు'

'నీవు తయారుచేస్తే ఆమె చదవవద్దా? అంతేనా అమ్మా?' అనితను చూసి నవ్వాడు ప్రొఫెసరు.

'ఏమిటి నాన్నా? మీరు మరీ అన్యాయంగా మాట్లాడుతున్నారు. ఈ సారి చూడండి నేనెట్లా చదువుతానో? అప్పుడు—మీరు ఇన్నాళ్లనుంచీ అన్న మాటలన్నీ ఉపసంహరించుకోవాలి'

'నిజంగా అలా చెయ్యి. నీ పట్టుదలతోనయినా నన్ను ఓడించు'

'ఓ తప్పకుండా'

తండ్రీ కూతుళ్లు మాట్లాడుకునేటప్పుడు గోపీ ఆలోచనలు కాలేజీ ఆవరణంలో ఉన్న చెట్లక్రిందికి పోయాయి.

నెలక్రిందట—అనిత నాలుగు గంటల సమయంలో గున్నమామిడి చెట్టుక్రింద కూర్చుని ఎవరితోనో కబుర్లు చెబుతోంది. లైబ్రరీలో పుస్తకాలు చూసుకుని బయటికి వస్తుండగా అనిత అక్కడ కూర్చుని ఉండటం గోపీ చూశాడు. అంతకుముందు రెండుగంటల క్రిందట క్లాసులోనుంచి బయటికి వస్తూ ఆమెను అక్కడే చూశాడు. అనిత ఏంచేస్తోంది? ఎంతసేపా కబుర్లు? అతడు తలవంచుకుని పుస్తకాలు సవరించుకుంటూ ఇంటిదారి పట్టాడు.

రాత్రి పదిగంటలకుగాని అనిత ఇంటికి చేరుకోలేదు.

'ఏమిటమ్మా ఇంత ఆలస్యం? ఒంటరిగా ఎక్కడ ఉన్నావు?' తండ్రికి ఉండవలసిన దానికంటె అధికమయిన ఆదుర్దా ఆయన కంఠంలో ధ్వనించింది.

'పావనీ రజనీ సినిమాకు రమ్మన్నారు నాన్నా. నీకు ఫోనుచేసి చెబుదామంటే ఎంగేజ్డ్, ఏంచెయ్యను? అక్కడికీ కాలేజి ప్యూనుకు చెప్పాను ఈసంగతి నీకు చెప్పమని'

'నాకెవరూ చెప్పలేదు'

'అదేనాన్నా నీ కాలేజిప్యూను ఒక్కడూ చెప్పినమాట వినడు. ఇదంటే ఏదో మన యింటిసంగతి కనుక సరిపోయింది. ఇదే ఏదయినా అర్జంటుదయితే? నీ డిపార్టుమెంటు సంగతయినా నీవు చూసుకోవాలి నాన్నా' గునిసింది.

ప్రొఫెసరు ఏమీ మాట్లాడలేక పోయాడు. మౌనంగా తల ఆడిస్తూ బల్లముందునుంచి లేచాడు.


తన సమయస్ఫూర్తికి తానే ఆనందిస్తూ ముక్కుపుటా లెగురవేస్తూ—జడలు ఊపుకుంటూ అనిత లేచింది. లేస్తూ గోపీవంక చూసింది 'చూసుకో మానాన్న నా మాట నమ్ముతాడా? లేక నీమాటా? ఎప్పుడయినా నామీద చాడీలు చెప్పేవు జాగ్రత్త' అన్నట్టుగా బెదిరిస్తోంది ఆచూపు.

అనిత అప్పటినుంచీ అప్పుడప్పుడు కాకుండా ప్రతినిత్యమూ సాయంకాలపు వేళల్లో మామిడిగున్నకు ఆనుకుని పుస్తకం చేతబట్టుకుని కూర్చుంటుంది. ఒక అరగంటలో మిత్రులంతా అక్కడికి చేరుకుంటారు. వాళ్ల కబుర్లు—హాస్యాలు—నవ్వులు—ఆ చుట్టుప్రక్కల నడిచేవాళ్లకు వినబడుతునే ఉంటాయి. అందరికీ తెలుసు. ప్రొఫెసరు నిరంజనం కూతురు అనిత మిత్రులమధ్య పరివేష్ఠించి ఉంటుంది ఆ సమయంలోనని, ఒక గంట తరువాత మెల్లగా కామేశం అక్కడికి చేరుకుని అధ్యక్షత వహిస్తాడని.

గోపీకి ఈ సంగతులన్నీ వివరంగా తెలుసు. కాని అతడు ఏం చెయ్యగలడు—నోట్సు తయారుచెయ్యటం తప్ప?

తండ్రీకూతుళ్లు వెనుక గోపీ చెయ్యి తుడుచుకుని గదిలోకి వెళ్లాడు.

(ఇంకా ఉంది)



దూర్వా శాపం



నవ్వు నాలుగు విధాల చేటు

బులుసు వేంకటరమణయ్య

ఎక్కువ ఆనందం కలిగినప్పుడూ, హాస్యం సందర్భంలోనూ నవ్వు వస్తుంది. అది సహజమే! గాంభీర్యంగలవారు అలాటి సందర్భాలలోనూ నవ్వును ఆపుకుంటారు. మనం మంచిగా నవ్వినా అవతలి వాళ్లు అపార్థం చేసుకోవచ్చు. దానివల్ల అనర్థమూ కలగవచ్చు. అందువల్లనే—ఎట్టి సంఘటనలోగాని నవ్వకూడదనీ, నవ్వు నాలుగువిధాల చేటనీ అంటారు. మాట వరసకి నాలుగువిధాలని అన్నారుకాని, ఎన్నో విధాల చేటని చెప్పవచ్చును.

మునుల్లో నారదునిలాగే దుర్వాసుడున్నూ ప్రసిద్ధుడు. నారదుడు జగడాల కోరయితే దూర్వాసుడు ముక్కోపి! పరమ [illegible] అపరరూపం! ఆయనకు కోపం వచ్చి శపిస్తే తిరుగులేదు. నారదుని[illegible] త్రిలోకాలూ సంచరిస్తూ [illegible] ఉపద్రవాన్ని కల్గిస్తూనే వుం[illegible]

త్రిలోకసంచారి అయిన దూర్వాస మహర్షి ఒకనాడు స్వర్గలోకానికి వెళ్లుతూ వుండగా మార్గంలో ఒక గంధర్వకాంత కానవచ్చింది. ఆమె చేతిలో పారిజాత పుష్పమాల ఒకటి ఉన్నది. ఎందు చేతనో ఏమో—నిస్పృహుడైన మహామునికి ఆ పూలమాలపై బుద్ధిపోయింది. ఆ పుష్ప హారాన్ని తనకివ్వాలని ఆయన ఆ గంధర్వ వనితను అడిగాడు. అడిగినదే తడవుగా ఆమె ఆమాలికను ఆయనకు యిచ్చి వేసింది. ఈయకుంటే కోపించి ఏమి ఉపద్రవం కలిగిస్తాడో అని!

దూర్వాసుడు ఆ పుష్పమాలికను పట్టుకొని అమరావతికి వెళ్లాడు. దాన్ని యింద్రుడికి కానుకగా యివ్వవలెనని ఆయన సంకల్పం! మహాముని ఆ నగరానికి వెళ్లే సరికి దేవేంద్రుడు ఐరావతాన్ని అధిరోహించి నందనవనంలో విహరిస్తూ ఉన్నాడు. ఎక్కడవుంటేనేమీ? అతన్ని చూడటానికి మహామునులకు అడ్డులేదుగదా! అట్టి సమయంలోనే దూర్వాసుడు తాను తెచ్చిన పారిజాత పుష్పమాలికను అందించగా, ఇంద్రుడు ఎంతో కష్టపడి అందుకున్నాడు. ఇంద్రుడికి పారిజాతపుష్పాలకి కొదవా? దూర్వాసుడిచ్చిన యీ కానుక అతనికి ఎలా తృప్తి కలిగిస్తుందీ? అయినా మహాముని యిచ్చిన కానుకను కాదని అతనికి కోపం తెప్పించడం ఇంద్రుడికి ఇష్టం లేదు. ఆ కారణం వల్ల దాన్ని విధిలేక స్వీకరించాడు. స్వీకరించి, దాన్ని మెడలో వేసుకోకుండా ఐరావతం కుంభస్థలం మీద ఉంచాడు. ఆ ఏనుగకు దానివల్ల ఏమి చికాకు కలిగిందో తెలియదుగాని, అది ఆ పూలమాలను తొండంతో తీసి నేలపై కొట్టి, కాళ్లతో రాచి, ఒక్క పువ్వున కయినా స్వరూపంలేకుండా చేసింది. ఆ పరిసరాల్లో ఉన్నవాళ్లు దీన్నిచూచి నవ్వారు. వాళ్లతోపాటు ఇంద్రుడున్నూ నవ్వాడు.

ఇంద్రుడి నవ్వు చూచిన దూర్వాసుడు, ఆ దేవరాజు తన్ను అవమానించినట్లు భావించాడు. ఆ మహామునికి పట్టరాని కోపం వచ్చింది. 'ఓయీ! ఇంద్రుడా! నిన్నెంతో గౌరవించి పుష్పమాలను కానుకగా యిస్తే, నీ యేనుగ చేత దాన్ని యీవిధంగా నలగగొట్టించి నన్నవమాన పరుస్తావా? దీనికి నీ ఐశ్వర్యగర్వమే కదా కారణం! ఆ సంపద కాస్తా పోతే నీగర్వం దానంతట అదే అణిగిపోతుందిలే! ఇదిగో శపిస్తున్నాను—ఇంద్రుడి సంపద యావత్తూ వెంటనే సముద్రంలో పడి పోవును గాక!—' అని అంటూ ఇంద్రుడి మాటనైనా వినిపించుకోకుండా గిరున తిరిగి వెళ్లిపోయాడు.

ఆ వెంటనే అమృతమూ, ఐరావతమూ, ఉచ్చైశ్శ్రవమూ యీ మొదలయిన దేవేంద్రుడి సంపద అంతా సముద్రంపాలై పోయింది! వాటిని మళ్లీ సంపాదించడానికి, దేవతలు సముద్రమథన రూపంగా విశ్వప్రయత్నం చెయ్యవలసి వచ్చింది.

రాబిన్ బ్లూ
ప్రపంచమంతటా చాలా హెచ్చుగా అమ్మబడుతూన్న నీలి

ప్రపంచమంతటా స్వచ్ఛమైన అల్ట్రా మెరైన్ నీలి. వస్త్రాలకు తెలుపుదనాన్ని చేకూర్చడంలో సాటిలేనిదిగాను రాబిన్ బ్లూ బహుళ ప్రఖ్యాతి పొందివున్నది.

ప్రకృతిసిద్ధమైన కంటికింపుగావుండే తెలుపుదనాన్ని చేకూర్చగల నికార్సయిన నీలి రాబిన్ బ్లూ. ఒక పొట్లంతో ఎన్నోసార్లు వస్త్రాల నుతుకవచ్చు. రాబిన్ బ్లూ వస్త్రాలకు చెరుపు చెయదని జ్ఞాపకం వుంచుకోండి.

నకిలీ వాటిని గమనించండి. అచ్చమైన రాబిన్ బ్లూ కోరి తీసికోండి.





మీ వస్త్రాలకు ప్రకృతిసిద్ధమైన,
కంటికింపుగావుండే తెల్లదనాన్ని
రాబిన్ బ్లూ
చేకూర్చగలదు



ARBC-29 TEL

విజయ మారుతి



'అమ్మ' అన్న పిలుపుకి వెనక్కి తిరిగింది పూర్ణ ఎవరా అని.

అప్పటికి హాలంతా ఖాళీగా వుంది. జనం యింకా రాలేదు. తన వెనుకకుర్చీమీద ఒకావిడ కూర్చొంది. నలభై ఏళ్ళుంటాయి. నుదుట నయాపైసంత బొట్టు.

పెదాలపై చెరగని నవ్వు. ఆ నవ్వు చూస్తుంటే రత్న గుర్తుకొచ్చింది పూర్ణకి. రత్న అంతే. ఎంత చక్కగా నవ్వుతుంది. కాని ఇక్కడకు ఎలావస్తుంది? ఆవిడ భుజం చుట్టూ చేతులువేసి 25 ఏళ్ళయువకుడు దగ్గరగా ఒంగొని ఏదో చెప్తున్నాడు. బహుశ అతను పిలిచివుంటాడు. 'అమ్మ' అని.

తను అలా చూస్తే వాళ్లేమనుకుంటారో అని తల వెనక్కి తిప్పుకుంది. కాని ఆ దృశ్యం చెరగలేదు మనస్సులోంచి మాత్రం.

వెంటనే తన కొడుకు జ్ఞాపకం వచ్చాడు.

బాధతో పూర్ణ హృదయం మూల్గింది. ఆవిణ్ణి ఎక్కడో చూసినట్లు అనిపించింది. ఎక్కడ చూశానా? అని ఆలోచించింది కాసేపు.

అవును, రత్నే.. సందేహంలేదు. వెనక్కి తిరిగి మళ్ళా ఒకసారి చూసి పిలిస్తే తెలుస్తుందిగా అనుకొని "రత్నా" అనిపిలిచింది.

ఆవిడ తలెత్తి చూసింది గాని తనని గుర్తుపట లేదు.

"నేను రత్నా! పూర్ణని, గుర్తు పట లేదూ" అంది.

"పూర్ణా, నువ్వా!" అని ఆశ్చర్యపోయింది రత్న. గబగబలేచి పూర్ణ ప్రక్కన కూర్చుంది. పూర్ణ రెండు చేతుల్నీ తన చేతుల్లోకి తీసికొని ఆప్యాయంగా నిమిరింది రత్న.

"పూర్ణా ఏమిటే అలా చిక్కిపోయావు. ఆరోగ్యం సరిగాలేదా?" అని ఆదుర్దాగా ప్రశ్నించింది రత్న.

"నాకేం, బాగానే వున్నా! నువ్వు బాగున్నావా? ఇక్కడకు వచ్చి ఎన్నేళ్ళయింది?" అంది. ఆ కంఠ స్వరంలోని నీరసం దాచలేకపోయింది పూర్ణ.

"వచ్చి యేడాదైంది. వాను 'హవుస్ సర్జన్' చేస్తున్నాడు."

"చూశావా! నేను వచ్చి రెండేళ్ళయింది. ఇన్ని రోజులు యిక్కడవున్నా, ఈరోజు ఇలా కల్సుకోవాల్సి వచ్చింది. ఎంత విచిత్రం!"

కాసేపు ఎవరూ మాట్లాడుకోలేదు. ఎవరి మనసుల్లో వాళ్ళు, వాళ్ళ చిన్ననాటి ఆటపాటలు వాళ్ళకు తెలియకుండానే గుర్తుకు వస్తున్నాయ్.

కాకినాడ ప్రక్క చిన్న పల్లెటూరు వాళ్లది. ప్రక్క ప్రక్క యిళ్ళు. రత్నకి ఎవరూలేరు. వాళ్ళతాత దాన్ని పెంచి పెద్దచేశాడు. పూర్ణ రత్నకంటే రెండు మూడేళ్ళు చిన్న. ఏ పని చేసినా యిద్దరూ కలసిచేసే వాళ్ళు. మాధవుడి గుళ్లోపడ్డ బొగడపూలు అందరి పిల్లలకంటే ముందుగ వచ్చి పెద్దపెద్ద దండలు కటి బొమ్మలాటలాడే వాళ్ళు. రాత్రి పడుకునే ముందు రత్న తాత చెప్పేకథలు వినడంతో ఆరాత్రి గడిచేది. పూర్ణకి తల్లి తండ్రి తమ్ముడు వున్నారు. ఇద్దర్నీ చూసి వూళ్లోవాళ్ళు ముచ్చటపడేవాళ్ళు. తెల్లగా బొద్దుగావుండే పూర్ణ ముద్దుగావుండేది. రత్నది చామనచాయ. అమ్మాయిఅందంఅంతా ఆనవ్వులోనే వుండేది. రత్న తాతయ్య తాను బ్రతికివుండగానే రత్న పెళ్ళిచెయ్యాలని, అలాగే సంబంధం చూసి చెన్నపట్నంలో గుమాస్తాగిరి చేస్తున్న సుందరానికిచ్చి చేశాడు. రత్న వెళ్ళేరోజు ఇద్దరు వదలలేక వదలలేక ఏడ్చారు. వాళ్ళను నా చేతులారా విడదీస్తున్నానని వలవలలాడాడు.

ఆ తరువాత రెండేళ్ళకి పూర్ణకి కూడా వివాహ

మయ్యింది. పుట్టింటికి వచ్చేముందు యిద్దరు కూడ బలుక్కొని వచ్చేవాళ్ళు. తాత పోవటంతో రత్నకి ఆవూళ్ళో వున్న ఒక సంబంధం తెగిపోయింది. పూర్ణకి కూడ ఆ వూరికి రావటమే పడేదికాదు. వాళ్ళ మధ్య వుత్తరాలు జరిగాయి కొంతకాలం. అవీ ఈ మధ్య ఆగిపోయాయి. ఎవరిగొడవల్లో వాళ్ళుండిపోయారు. మళ్ళా యిన్నేళ్ళకి కల్సిన ఆ స్నేహితుల హృదయాలు వెనుకటి మధురమైన రోజులలో మైమరచి పోతున్నాయి.

"ఇప్పుడెక్కడ వుంటున్నారు?"

ఇద్దరు ఒకేసారి అడిగి ఒకేసారి నవ్వుకున్నారు. పెద్దవాళ్ళమన్న ధ్యాస ఇద్దరిలో లేదు. అందుకే అంత హాయిగా నవ్వుకున్నారు. ఇద్దరిలో ఎన్నో చెప్పుకోవాలన్న ఆతృత యిద్దరి మనస్సుల్లో తొందర చేసింది.

"ఒష్! ఏమిటిది?" అన్న పిలుపుకి యిద్దరు వులిక్కిపడి చేతులు తీసేసుకొన్నారు. జనం చాలా మంది వచ్చారు. ఎవరిసీట్లలో వాళ్ళు కూర్చొన్నారు. హాలంతా రణగొణ ధ్వనిగావుంది.

"అరె! ఇంతజనం ఎలా వచ్చారు?" అందిపూర్ణ.

"మనగొడవల్లో మనంవుంటే ఎలా తెలుస్తుంది" అంది రత్న నవ్వుతూ.

"నాటకాలకి ఎప్పుడూ వస్తావా?" అంది పూర్ణ మెల్లిగా రత్న చెవి దగ్గరకు వచ్చి.

"మా వాడి బలవంతాన వచ్చా. వాడు సెక్రటరీ, పైగా వాడురాసిన నాటకం. అందుకే వచ్చా!"

"సరే, రాంబాబు ఎక్కడ?"

పూర్ణ ముఖం ఒక్కసారి పాలిపోయింది.

"ఏమిటి అలా అయ్యావు! రాంబాబు కుశాసా?" అంది రత్న.

"కులాసానే" అంటూ తబూపింది. వాడు హైద్రాబాద్‌లో ఇన్‌కంటాక్సు ఆఫీసరు" అంది కాని ఆ కంఠం జీరపోయింది.

అసలు మునుపటి పూర్ణ కాదు. దాని అందం అంతా ఆయనతోనే పోయిందనిపిస్తుంది. కానియింత చిక్కి శల్యమైన తన పూర్ణని ఆ స్థితిలో చూడాల్సి వచ్చినందుకు రత్న బాధపడింది. ఏదో అడగబోయి నది.

"అంతా నిశ్శబ్దంగా వుండాలి. ఇంకా కొన్ని నిముషాల్లో నాటకం బిగిన్ చేస్తారు. అనుకున్న టైంకి లేటు అయినందుకు క్షమించమని ప్రార్థన"అంటూ ఒక యువకుడు స్టేజిమీదకు వచ్చి చెప్పాడు.

"పూర్ణా! వాడే వాసు" అంది రత్న.

"అరె! ఇతనేనా, మా యింటికి వచ్చి టికెట్ అంటగట్టింది."

నాకు యితన్ని చూడంగానే నువ్వు గుర్తుకు వచ్చావు. కాని మనుషులబోలిన మనుష్యులుంటారని అడగలా, ఆతని మాటలే నన్ను టికెట్ కొనిపించాయి. నిజం చెప్పనా? ఒకసారి అతని మాటలు వినాలని, అతన్ని చూడాలనీ ఎప్పుడూరాని నేను ఈ నాటకానికి వచ్చా." అందిపూర్ణ.

"అమ్మా"

పూర్ణ అటు తిరిగింది ఆ పిలుపుకి. అది అతన్ని పిలిచినట్లనిపించింది. "అమ్మ"అన్న పిలుపుకి ఎందుకు తను ఆతృత పడుతోందో తనకే తెలీదు.

నాటకం, రచన, నిర్వహణ.... వాసుదేవరావు.నటీ నటులు అంటూ అతను చెప్పుకు పోతున్నాడు.

ఒకసారి పూర్ణ బరువుగా వూపిరి పీల్చింది. ఆ తరువాత ఆమెచెవిన పడలేదు.

స్టేజి అంతా చీకటిగా వుంది. ఒకలైటు వెలిగింది. స్టేజిమీద ఒకప్రక్కగా ఒతకను నిలబడి బట్టలు సర్దుకొంటున్నాడు. అతను చాల హడావిడిగా ఏదో ప్రయాణ సన్నాహాల్లో వున్నట్లు కన్పించాడు. అతని కాళ్ళదగ్గరగా ఒకామె కూర్చొని వుంది. ఆమె ముఖం అంత స్పష్టంగా కనబడుటలేదు.

"చిన్నా! నా మాటవిను బాబూ!"అంటూ ఆవిడ లేచి చిన్నవేపుకి నడిచింది.

"అవుసరం లేదు" అంటూ విసురుగా సూటు కేసు మూతవేసి ఆమెను దాటుకుంటూ అవతలకు వెళ్ళాడు.

"నిజమే నాయనా! నా అవుసరం నీకు లేదు." అంటూ విరక్తిగా నవ్వింది. 'నీకు రెక్కలు వచ్చేవరకే నా అవుసరం. నీకు రెక్కలువచ్చాయి. నా అవుసరం లేదు. రెక్కలు వచ్చిన పక్షి ఎగిరినట్లు నన్ను వదలి వెళ్ళి పోతున్నావు. నేను ఈనాడు ఏమైనా నీకు అఖ్ఖర్లేదు."

"నువ్వు చేసిన దానిని మర్చిపోయేటంత కృతఘ్నుడ్ని కాదులే"అంటూ ఒక కట్టడబ్బు ఆమెముందు పారేశాడు.

అవి సేజి మీద చిందరవందరగ పడ్డాయి.

ఆమె అవన్నీ ఏరింది. ఆడబ్బు తీసికొని అతని ముఖం దగ్గరకు తెచ్చింది.

"నా విలువ ఈ రూపాయల్తో కొలిచావన్నమాట" ఆవిడ కళ్ళు ఎర్రగ జ్యోతుల్లాగ భగభగమండుతున్నాయి. 'నా విలువ వంద రూపాయలు.' ఒకసారి బిగ్గరగా నవ్వింది. ఆ నవ్వు ఏడ్పులోకి దిగింది. ఒక్కసారి ఎక్కెక్కి ఏడ్చింది.

"ఒక్క విషయం గుర్తుంచుకో చిన్నా! నిన్ను యింత పెద్ద ఆస్థిపరుణ్ని చేసి నీవున్నతికి పాటుపడింది, నా విలువ డబ్బుతో వెల గట్టేందుకు కాదు నాయనా. కేవలం నువ్వు పిలిచే "అమ్మ" అన్న పిలుపు కోసం అంతే. అంతకు తప్ప నీవు నన్ను అందలం ఎక్కిస్తావని, డబ్బుతో ముంచెత్తుతావని కాదు. ఈనాడు నిన్ను కన్న నా హృదయం సిగ్గుతో చితికిపోతుంది."

ప్రేక్షక హృదయాలన్నీ ఆవిడ బాధను తాము కూడ పంచుకొన్నట్లు హాలంతా నిశ్శబ్దంగా వుంది. ఆ నిశ్శబ్దాన్ని చీల్చుకొని ఆవిడ వెక్కిళ్ళు విన్పిస్తున్నాయి. ఎవరూ అది నాటకం అనుకోవటం లేదు. అది తమ ఎదుట నిజంగా జరుగుతున్నట్లు నటీనటులు చేస్తున్నారు.

"చిన్నా! వెళ్ళేముందు ఒక్కమాట. ఇది నీ నీ యిల్లు. ఇప్పుడు నీ అత్తారింటికి వెళ్ళినా వాళ్ళు నిన్ను చిన్నచూపు చూడవచ్చు. అది నేను భరించలేను. నీకు లేని గౌరవమును కొనే నీవాళ్ళను ఇక్కడకు పిల్చుకొని నువ్వుండు. నా బ్రతుకులో చాల భాగం అయిపోయింది. నేనింకా కొన్నాళ్ళు ఎక్కడ వున్నా బ్రతుకగల్ను. ఇదిగో ఈ డబ్బు దేనికన్న అవసరానికి వాడుకో. కన్నతల్లి ఋణం 'వంద' రూపాయిల్తో తీర్చివేసిన నిన్ను కన్న నా హృదయం ఆనందంతో పొంగిపోతోంది. ఎక్కడ వున్నా నీకు దేముడు మేలు చేయాలని ప్రార్థిస్తున్నా. భగవంతుడా! ఏ స్త్రీకి యిటువంటి స్థితి కల్పించకు." అంటూ ఆమె వెళ్ళిపోయింది. అతను డబ్బు పట్టుకు అలాగే నిలబడుతాడు. కరన్ వేశారు.

పూర్ణ తన పమిట కొంగు నోట్లో కుక్కుకొని బయటకు వెళ్ళిపోయింది. రత్న ఒక్కసారి ఆశ్చర్యపోయి పూర్ణ వెనకాలే వెళ్ళింది.

హాలు బయట కార్లు, రిక్షాలు, సైకిళ్ళు అన్నీ ఆగి వున్నాయి. ఇంకా నాటకం కాలేదు. కొంతమంది గాలి కోసం బయటకు వస్తున్నారు, వెళ్తున్నారు.

పూర్ణ రత్నకి ఎక్కడ కన్పడలేదు. అసలు ఎక్కడికి వెళ్ళింది? కంగారుపడి ఇంకా ముందుకు నడచింది. సినిమా హాలుకి ముందున్న తోటలో వున్న లైటు వెలుగులో ఒకస్త్రీ ఆకారం కనబడి గబగబ అటు నడచింది. పోక చెట్టు నానుకొని తన రెండు మోకాళ్ళు ముందు పెట్టుకొని ఏడుస్తోంది పూర్ణ.

"పూర్ణ! ఏమిటిది! నాటకం చూసి నే అనుకున్నా ఇందాకటి నుంచి. ఏదో వుంది. నాకు చెప్పవూ?" అంది.

పూర్ణ ఏమీ మాట్లాడలేదు.

"పూర్ణా, లే జనం చూస్తే బాగుండదు. లే" అంటూ మెల్లిగా పూర్ణను లేవదీసి కారు పార్కింగ్ ప్లేస్‌కి వచ్చి తన కారు దగ్గర ఆగింది.

బీడి కాల్చుకుంటున్న డ్రైవరు అమ్మగార్ని చూసి బీడి పారేసి డోర్ తీశాడు. పూర్ణని ఎక్కించి పూర్ణ ప్రక్కన కూర్చొంటి.

"పూర్ణా మీ యిల్లెక్కడో చెప్పు" అంది.

పూర్ణ చెప్పింది.

అమావాస్య వెళ్ళి రెండు రోజులైందేమో చంద్రుడి సన్నటి కాంతి భూమి వరకు చేరనట్లు చీకటిగా వుంది. కారు మెల్లిగా రోడ్డుని మింగేస్తూ మనుష్యులను, కార్లను తప్పించుకుంటూ ప్రయాణం సాగిస్తోంది.

"అదిగో ఆ చిన్నగేటువున్న ఆడాబా ముందాపు" అంది, మొదటిసారిగా నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ.

డ్రైవరు యింటిముందు కారాపాడు. ఇద్దరూ కారు దిగారు.

"చిన్నబాబుతో చెప్పు. నేను యిక్కడ వున్నట్లు" అంది రత్న. డ్రైవరుతో. కారువాళ్ళను వదలి వెళ్ళి పోయింది.

వీధిలైటు వెలుగు వరండా మీదపడుతోంది. సన్నటి గాలికి కాంపౌండులో చెట్లూగుతున్నాయి. సన్నజాజి పందిరి ఎక్కడానికి తగిన ఆధారంలేక క్రింద పడిపోయివుంది. దానిపూలు ఆరాత్రి నక్షత్రాల్లా మెరుస్తున్నాయి. ఆపందిరి కిందచిక్కుకుపోయిన తనపిల్లలను బయటకు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తోంది పిల్లి. పూర్ణముందుకు వంగి మెల్లిగా తీగను కదిపి ఆపిల్లను బయటకు తీసి ఇవతలకు పెట్టింది. ఆపిల్లిపిల్లలను నోటికి కరుచుకు పోయింది తల్లి.

మమత

అల్లాగే చూస్తూ నిలబడి పోయింది పూర్ణ.

"చూశావా రత్నా! ఆచిన్న పిల్లలను కాకులు పొడవకుండ, కుక్కలు ఎత్తుకు పోకుండ కాపాడు తోంది కదా ఆపిల్లి. తరువాత ఆచిన్న పిల్లిదాని ముఖమే చూడదని దానికి తెలియదుకదా" అంటూ తాళం తీసి, లైటు వేసింది యింకా నిలచేశక్తి లేనట్టు. గుర్చీలో కూలబడి ఎదురుగా వున్న టేబిల్ మీద తలవాల్చుకుంది.

రత్న చుట్టూ చూసి స్టూలుమీదున్న కూజాలో మంచినీళ్లు వంచి పూర్ణ కిచ్చింది.

"రాకరాక యింటికి వచ్చిన నీచేత చేయిస్తున్నా'

"నీది నాది అని అంటూ మన మధ్య ఏనాడన్నా వుందా? ఎనిమిది అయినట్లుంది. భోజనంచేసి కాసేపు విశ్రాంతిగా పడుకో" అంది రత్న.

"నేభోజనం మాని చాలరోజులయ్యింది. అదిగో అరాక్‌లో వున్న అరటిపళ్ళు—స్నాక్సు తే."

"అరటిపండ్లు తిని కాఫీ త్రాగు" అంది నవ్వుతూ పూర్ణ, 'అందుకే ఎలా తయారయ్యావో చూడు నాకంటే చిన్నదానివి. అసలు పూర్ణ అంటే నువ్వు కాదనే అనిపిస్తున్నావు."

"నేనెలా వుంటేఏం? ఎవరికోసం బ్రతకాలి చెప్పురత్న."

"అప్పుడే అంతవిరక్తి కల్గిందా జీవితం మీద పూర్ణా, ఒక విషయం అడుగుతా చెప్పు. నిన్ను చూసినప్పుడే గ్రహించా నీమనస్సులోని బాధ. నన్ను కూడ పంచుకోని బంది" పూర్ణతలని నిమురుతూ.

"రత్నానీకు తెలియని రహస్యాలు నాకు ఎన్నడు లేవు. ఇన్నాళ్ళ నామనస్సులో గూడుకట్టుకున్న బాధ ఈనాడు కరిగిపోయింది." అంటూ రత్న వడిలో తల దాచుకుంది.

పూర్ణ తలని రత్న తన చేతులతో నిమురుతూ వుండిపోయింది. పూర్ణని ఈస్థితిలో చూడాల్సిన వచ్చినందుకు రత్న కళ్ళలో నీళ్ళు తిరిగి పూర్ణ తలమీద పడి ఇంకి పోయాయి.

ఎన్నాళ్ళనుండో ఆప్యాయతకు నోచుకోని పూర్ణ హృదయం రత్న మాటలకే కరిగిపోయి రత్న వడిలోని వెచ్చదనం అనుభవిస్తు వుండి పోయింది. పూర్ణని అలా చూస్తే రత్నకి తన చిన్నబిడ్డలా అనిపించి ఆప్యాయంగా శుష్కించిన ఆచేతులను బలంగా పట్టుకొంది. కాని ఆచేతులు ఏమి చల నం లేక పోయేసరికి రత్నకి భయం వేసింది.

"పూర్ణా" అంటూ మెల్లిగ తన వడిలోంచి తల తీసింది. పూర్ణకళ్ళు మూసుకు పోయివున్నాయి. ముక్కుదగ్గర వేలుపెట్టింది. ఊపిరాడుతోంది. ఫిట్ వచ్చినట్లుంది. పూర్ణని తనచేతులతో మంచం మీద పడుకో బెట్టింది. గబగబ నీళ్ళుతీసి ముఖంమీద చల్లింది. ఫ్లాస్కులోని కాఫీ మెల్లిగా చెంచాతో పోసింది. కొద్ది సేపటికి పూర్ణ కనులు రెపరెపలాడాయి. నుదుటినిండా చెమట పట్టింది. ఆచెమటని తన పవిట కొంగుతో తుడిచి, పేపరుతో విసర సాగింది. కొద్దిసేపటికి తేరుకొంది పూర్ణ.

"భయపడ్డావా" నీరసంగా నవ్వింది పూర్ణ.

"లేదు. సంతోషించా. ఎన్నాళ్ళనుంచే నీకు ఇట్లా. ఇట్లాంటి దానివి ఒక్కదానివి ఎలావున్నావు? ఆ రాంబాబు ఎక్కడ?" కోపంగా అడిగింది రత్న. ఆకోపంలో ఆప్యాయత ఎక్కువ ధ్వనించింది.

"పిచ్చిరత్నా. ఇందాక నాటకం చూడలా. ఆనాటకంలో ఆతల్లి పోర్షన్ నాదేనే" అంది.

"అంటే"

"అంటే" ఏముంది? నాబాధ్యత నేనెరవేర్చు కున్నా. వాడికి నాబాధ్యతలేదు. అందుకే దిక్కు లేకుండా ఇక్కడ పడివున్నా. అడ్డాలలోనే బిడ్డలు అనేసామెత లేదా అంతే" అంటూ గుండెపట్టు కొంది. ఆమె ముఖం తెల్లగా పాలిపోయింది.

కళ్లు ఎర్రగా వున్నాయ్. కన్నీళ్ళచారికలు పాలి పోయిన చెక్కిళ్ళ మీద లైటు వెలుగులో పడి మిలమిల్లాడుతున్నాయి.

"ఏమయ్యింది".

"కాస్తగుండె నొప్పి"

"నే డాక్టర్ని పిల్చుకొస్తా".

"వద్దురత్నా. నన్నొంటరిదాన్ని చేసి వెళ్ళకు. ఎన్నాళ్ళకో కనబడ్డావు. నిన్ను వదలి ఈస్థితిలో వుండలేను" అంటూ ఏడ్చింది పూర్ణ.

ఏనాడు కంట తడిఎరగని పూర్ణ ఏడుపు ఈరోజుచూసి ఆశ్చర్య పోయింది రత్న.

"నా ఏడుపు చూసి ఆశ్చర్య పడుతున్నావా?" తనమనస్సులోని మాట పూర్ణ చెప్పేసరికి తలెత్తి చూసింది రత్న.

"నిజంచెప్పనా. ఏడుపు ఏడ్వడానికి కూడ అప్పుడు శక్తి లేదు. ఈరోజు నాలోని బాధను పంచు కొనే నిన్ను చూడంగానే కళ్ళలో ఆపుకోని ప్రవా హం. దానికి ఆనకట కట లేను" అని గుండెలమీద రాస్తున్న రత్న చేతులను పట్టుకొంది.

"ఇన్ని జబ్బులు పెట్టుకొని ఒక్కదానివే ఎందుకుంటున్నావ్.

నేను చెప్పింది. నమ్మలేవా రత్నా? నీకొడుకు లాంటివాడు కాదు రాంబాబు" అంటూ మంచినీళ్ల కోసం సంజ్ఞచేసింది.

రత్న పూర్ణచేయి ప్రక్కనపెట్టి లేచి కాసిని మంచినీళ్లు యిచ్చింది.

"పూర్ణా రాంబాబుకి వైరివ్వనా?

"వద్దు రత్నా! ఆపని చేయకు. నన్నింకా అవ మానం పాలు చేయవద్దు."

"అవమానమా"

"నాకు జరిగిన అవమానాలు చాలు రత్నా. ఆయన పోయేటప్పటికి రాంబాబుకి రెండేళ్ళు. ఆయన పోవడం, నీవుచెప్పిన ఓదార్పు మాటలు మళ్ళీ వాడికోసం బ్రతకనున్నాయి."


బరువుగా నిట్టూర్చింది.


"పూర్ణాయిప్పుడు వద్దు. కాస్త విశ్రాంతి తీసికో".

"రత్నా! నన్ను ఆపకు. ఇన్నాళ్ళు ఎవరికీ చెప్ప లేదు. ఇంక నీకు చెప్తా. ఇక దాన్ని ఆపే శక్తి నీకూ నాకూ లేదు".

ఇంక పూర్ణని ఆపలేననుకున్న రత్న ఫూరు కుంది. మెల్లిగా పూర్ణ గుండెలను రాస్తూ పూర్ణ చెప్పేది వినసాగింది.

"పుటిన నాటినుంచి రాంబాబు కి ఏదోఒకటి జబ్బు. కంటినిండా నిద్ర, వొంటికి తిండి ఎరగను. ఎప్పుడు నిద్ర పోతానా అని ఎదురు చూసే దాన్ని. అట్లా వాడిని పదేళ్ళవరకు పెంచా. వారి ప్రావిడెంటు ఫండు, ఇంటి అద్దె, మిషన్ కుట గా వచ్చిన ఆడబ్బులతో వాడిని చదివించా. రాత్రిళ్ళంతా మిషన్ కుటి ఆనాడు తిండికి బట్టకీ నోచుకోలేదు. ఇదెందుకు చెప్తుతున్నానో తెలుసా. నాకొడుకు పెద్ద ఆఫీసరయి ఒక వున్నత స్థానంలో వున్నప్పుడు కూడ నేను నిద్రకి ఆరోగ్యానికి దూరం అయి ఎప్పుడా నా బ్రతుకు తెల్లారేదని ఎదురు చూస్తున్నా".




గృహమే
స్వర్గసీమ!

రత్నయిక వినలేక పోయింది. 'వద్దు పూర్ణా చెప్పకు,' అంది.

''రత్నా యిదేనా నువు చూసింది. ఇక ఎవరికి చెప్పను ? చెప్పితే నా కొడుకును తిట్టుకుంటారు. అది ఈకన్న తల్లి భరించలేక పోయేది. సరే ఆతరువాత విను.''

వాడు ఏదికోరితే అది కాదనలేదు. పదిమందిలో నాకొడుకు చిన్న బుచ్చుకో కూడదని వాడికి మంచి బట్టలు కొనేదాన్ని. ఏనాడూ వాడికి ఏలోటూ రానివ్వలేదు. 'అమ్మ' అని వాడు నామెడ చుట్టూ తన చిన్న చేతులతోచుట్టి తన కబుర్లతో నన్ను ఆనందపర్చేవాడు. అంతే. ఆనాడే మానందం అనుభవించానో అంతే. అది తల్చుకున్న నాకళ్ళకు ఇప్పటికీ ఆ దృశ్యము ఈ రోజు జరిగినట్లనిపిస్తుంది. ఇన్నాళ్ళు అది తల్చుకొనే బ్రతికాను. ఉన్న నగలన్నీ అమ్మి చదివించా. కాలేజీలో చేరే వరకు వాడిప్రపంచం నాదే.

కాని ఆతరువాత వాడినోటినుండి 'అమ్మ' అన్న పిలుపుకే ముఖం వాచిపోయాను. వాడిని చూసి నేను అన్నం పెట్టాలి. వాడినోటితో "అమ్మా అన్నం''అని ఏనాడు అడుగలేదు.

ఆలోచించు రత్నా, నా ఆశ, నాసర్వస్వం వాడే అనుకొని బ్రతికాను. వాడే నన్ను దూరంచేస్తే నాహృదయం తట్టుకో గలదా?''

రత్నకి తనకొడుకు వాసు గుర్తొచ్చాడు. వాసుని కన్న తను నిజంగానే చాల అదృష్టవంతురాలు. ఇప్పటికి వాడికి పెళ్ళైనా తనే అన్నం పెట్టాలి. ''అమ్మ, అమ్మా'' అని వాడి పిలుపు పిలుపుకి అంతే వుండదు.

''శారద పెడ్తుంది భోజనం చేయరా'' అంటే

''అమ్మా శారద ఇప్పుడు వచ్చింది. నేనెంత తినేది, ఏమి తినేది దానికెలా తెలుస్తుందమ్మా'' అంటాడు.

అప్పుడు తానెంత గర్వ పడేది.

''రత్నా ఏమిటాలోచన? బహుశా వాసు గుర్తొచ్చాడు కదూ!''

''నిజమే పూర్ణా. ఇప్పుడనిపిస్తోంది. వాసు కులా ప్రవరిస్తే ఏనాడో నాగుండాగి పోయేదేమో.'

గాలికి తలుపు రెక్కలు టకటక కొట్టు కొంటున్నాయి. చల్లటి గాలి లోపలికొస్తోంది. మూలి గోడకున్నసాలెగూడు లైటు వెలుగులో భయంకరంగా వుంది.

రత్న లేచి కిటికీలు కొట్టు కోకుండ అడ్డు పెట్టింది.

పూర్ణ గోడకు దిండాన్చుకొని మెల్లిగ కూర్చుంది.

''రాంబాబుకి పెళ్ళి చేశావా?'' అని అడిగింది రత్న.

''ఆ. వాడికిష్టమైన అమ్మాయినే చేశాను. రోజూ అన్నం పెట్టే యిది కూడ నాకు లేదు. భార్యని చాలా ఆప్యాయంగా పిలిచేవాడు. నన్ను పిలవడానికి వాడి నోరు రాదు. వాడంత సంపాదించినా ఏనాడు నా దగ్గరకు వచ్చి ''అమ్మా ఇది తినమ్మా' అని చిన్నపండు నా చేతుల్లో పెట్టిన పాపాన పోలేదు. వాడి భార్యకు ఎన్ని తెచ్చి నాకు తెలియకుండా ఇస్తున్నాడో నాకు తెల్సు. ప్రతిరోజూ రంగి వూడ్చిన చెత్తలో అన్నీ కనబడేవి. అది కూడ సహించా వాడ్ని కళ్ళతో అయినా చూడవచ్చు అనే ఆశతో.''

రత్న దృష్టికి వాసు కనబడుతున్నాడు. ఏది తెచ్చినా ముందు తనకిచ్చి తను తినేంత వరకూ చంపే వాసు కనబడుతున్నాడు. వాసు మారడు, మారలేడు కూడ.

''నాకు గుండెజబ్బు అప్పుడే ప్రారంభమయ్యింది. అమ్మా మందు వేసుకున్నావా? ఇదిగో మంచం వేస్తున్నా పడుకో. క్రింద వద్దు.'' అని ఒక్కసారి తన నోటితో అంటె ఈ గుండెనొప్పి నాకు వుండేనా రత్నా.''

ఒకసారి నా కోడలకి తలనొప్పి వచ్చింది. వాడు స్వయంగా రిక్షాలో తీసికొని వెళ్ళాడు. తన చేతులతో పక్క పరిచి పడుకోబెట్టాడు.

''రత్నా! నాకోడలికి ఎందుకు చెయ్యాలి. అని నేనమట లేదు. వాడి భార్య మీద ప్రేమ చూపవద్దనను. నీ పూర్ణకి అలాటి బుద్ధిలేదని నీకు తెల్సు. కాని వాడికి నే గుర్తున్నానా అనే బాధ నన్ను పీల్చి పిప్పి చేస్తోంది.'' అంటూ చెప్పలేక ఆగిపోయింది.

''పూర్ణా! కాసేపు విశ్రాంతి తీసికో.''

''రత్నా! యింకా ఎంతో లేదు. అయిపోయింది. మళ్ళీ నా కవకాశం వస్తుందో రాదో? ఆభయమే నాకు చెప్పానిపిస్తోంది.''

''వాడి భార్యగారి తాలూకు బంధువులతో మా యిల్లు ఎప్పుడూ కలకల లాడుతుండేది. చూసేవారికి బుద్ధిమంతుడైన కొడుకును కన్న అదృష్టవంతురాలిని.'' అంది వింటూ నా బాధలను నా నవ్వు వెనక దాచి, ఎంతో హాయిగా నవ్వేదాన్ని. దీనిలో వాడి తప్పు లేదు. నా ఖర్మ ఇంతే. అదే అనుకొన్నా. కాని చివరికి వాడు నన్ను శత్రువు లాగ చూశాడు. అది సహించలేక పోతున్నా రత్నా.''

''సరే! ఇట్లాంటివి ఎన్ని చెప్పినా తరగవు. కాని ఆరోజు నాకు బాగా గుర్తు. అది తల్చుకుంటే ఈరోజు జరిగినట్లనిపిస్తుంది. రాంబాబు, సీతా యిద్దరు వాడి భార్య తాలూకు వాళ్ళింటికి డిన్నర్‌కి వెళ్ళారు.

ఆరోజు ఉదయం బాగానొప్పి వచ్చింది. వాళ్ళు డిన్నర్‌కి వెళ్ళక తప్పదు. వాడేం చేస్తాడు చెప్పు. వెళ్ళకపోతే బాగుండదు. కాని ఆనొప్పిలో చచ్చి పోతానేమోననిపించింది. వాడ్ని చూడనేమో చివరి సారిగా అని బెంగ. కాని ఈ దిక్కుమాలింది అప్పుడు చావలేదు రత్నా. వాడిని నా దగ్గరగా వుంచుకోవాలని బలంగా అనిపించింది. అందుకే నా సిగ్గుని చంపుకొని ''రాంబాబు, కాసేపు వుండలేవా?'' అని వాడి చేతులు పట్టుకొని ప్రార్థించా.

''ఎప్పుడూ వుండేనొప్పేగా! దానికింత బ్రహ్మాండం చేస్తారే?'' అంది నవ్వుతూ నా కోడలు.

నేను ఏమీ మాట్లాడలా. రాంబాబు వంకే ఆత్రగా చూస్తూ.

''పోనీనొప్పి వుండవచ్చనుకోండి. అదిపెద్దవాళ్ళింట్లోనాయె. వెళ్ళకపోతే బాగుండదు. ఏమంటారు —మీరు'' అని రాంబాబుని అడిగింది.

''అవునమ్మా! తప్పదు.'' అన్నాడు వాడు.

అప్పుడు నిజంగా ఎంత సిగ్గుతో చచ్చిపోయానా ననుకున్నావ్! నీకు తెలియదు రత్నా! వాళ్ళు వెళ్ళిపోయారు. ఒక మందు మాకులేక దిక్కులేనిదాని లాగ అలా ఎంతసేపున్నానో నాకు తెలీదు. అంత బాధలోనూ నువ్వు గుర్తుకొచ్చావు.

''అమ్మా!'' అన్నపిలుపుకి కళ్ళెత్తి చూశా.

కోపంతో వూగిపోయే రాంబాబు నుంచున్నాడు. వాడ్ని యిప్పుడు తల్చుకుంటే భయంగా నావళ్ళు జలదరిస్తుంది. అయినా లేవలేకపోయా. కళ్ళెత్తి చేతో "ఏమిటన్నా?''

''ఎందుకు మేమంటే నీకంత కోపం? నువ్వు భోజనానికి వెళ్ళద్దంటే మానలేదనేగా, నా యింటికి వచ్చినవాళ్ళకి అవమానం చేశావు''.

''అవమానమా? ఎవర్ని?'' అన్నా బలవంతంగా లేచి కూర్చొని.

''సీతావాళ్ళొదిన పిన్నికొడుకు, కోడలు వచ్చారుట. కనీసం వాళ్ళు అడుగుతే మేము వున్నదీ లేనిదీ కూడ చెప్పలేదుట ఎందుకో'' అంత బాధలోనూ నవ్వు వచ్చింది.

''రత్నా! నా తమ్ముడువస్తే మర్యాదకన్నా పలుకరించలేదు రాంబాబు. ఒకసారి వచ్చి వెళ్ళిపోయాడు. మళ్ళా నా గుమ్మంత్రొక్కలా. ఎంతడబ్బు లేకపోయినా, వాళ్ళకు ఆత్మాభిమానం వుంది. నేనప్పుడు అడుగలేదు. వాడి భార్య తాలూకు నౌకరు వచ్చినా ఎంతసరదాగా మాట్లాడుతాడో చెప్పలేను. తనతల్లి చచ్చేస్థితిలో తనని వుండమన్నా, చిన్నకోర్కె కాదన్నాడు.''

'వాడి భార్య తాలూకువాళ్ళకి మర్యాద జరుగలేదని' అడగడానికి వచ్చాడు నా బాబు.

''నిజంగా ఆ నొప్పిలో ఎలా వున్నానో నాకేతెలీదు. ఆ స్థితిలో ఎవరు వచ్చారో నాకే తెలీదు'' అదే చెప్పా వాడికి.

''వాళ్ళు చాలసార్లు పిలిచారుటగా'' వాడిమాటలు ధోరణిచూస్తే నేనే కావాలని వాళ్ళను అవమానం చేశానన్న భావం కనబడింది. నాలో సహనం పూర్తిగా నశించింది.

''ఈ నాటికి నువ్వు కన్న తల్లిని నమ్మలేకుండా వున్నావు. ఆనాడు నీసొంత మేనమామ వస్తే పలుకరించిన పాపాన పోయావా? ఇప్పుడు ఎవరో నీ భార్యకి దూరంచుట్టం వస్తే పలుకరించలేదని నన్ను అడగడానికి వచ్చావు, అయినా నాబాధలో వుండి గమనించలేదు.''

''మేము నువ్వువద్దన్నా వెళ్ళామని నీకు మనస్సులో వుందనుకుంటా కదూ?'' మళ్ళీ తిరిగి అదే రెట్టించాడు. ఇంతచెప్పినా వాడికి నామీద నమ్మకం లేదనిపించింది వాడి ధోరణి. ఎత్తిన నా చెయ్యి—

ఎంతో ప్రయత్నం మీద దించేశా.

''నాయనా ఈ చేతులతో పెంచానిన్ను. అందుకే ఈ చేతులతో నిన్ను కొట్టలేకపోతున్నా. నీచేత

చివరకే మాటలు అనిపించుకొనేవరకు నేను కదల లేదు. అదే బాధగావుంది" అన్నా. ఇక నాకక్కడ స్థానములేదనిపించి వెంటనే ఇక్కడకని వచ్చేశా" అంది పూర్ణ ఆమె ముఖంలో ఆనాడు అనుభవించిన బాధంతా చూడగల్గింది రత్న.

"వాడి చదువుకోసం, ఉద్యోగం కోసం ఒళ్ళుగుల్ల చేసికొని గుండెనొప్పి తెచ్చుకున్నావు. దానికి సరైన మందు యిప్పించాల్సిన బాధ్యత వాడికి లేదన్నమాట. దిక్కులేనిదానిలాగా అలా పడివున్న స్థితిలో తనవాళ్ళకు మర్యాద చెయ్యలేదని అడగడానికి వచ్చాడు. అసలు వాడు మనిషా? పశువా?" అంది కోపంగా రత్న.

"వద్దు రత్నా! వద్దు. ఎందుకు వాడ్ని తిడతావు? ఏంచేసినా వాడు నా కొడుకేగా."

"అవును. పాపం చాల బుద్ధిమంతుడు. నాకొడుకే అలా చేస్తేనా చెంపలు వాయగొట్టే దాన్ని".

"పిచ్చిరత్నా. అలా ఎప్పుడూ చెయ్యలేవు. నీకు ఆ అనుభవం లేదు. అందుకే అలా అనగలిగావు.

"ఇన్ని బాధలు మనస్సులో పెట్టుకొని ఎలాఅయిపోయావో చూడు. ఒక్కసారి నాకు వుత్తరం ముక్కరాయగూడదూ?"

"ఏమో రాయాలనిపించలేదప్పుడు."

"సరే అదంతా మర్చిపో! ఇంక నువ్వునాదగ్గరే వుండాలి. ఇంక ఈ విషయంలో నీ మాట వినను.

"నేను కాదంటేగా రత్నా. వాసుకి పెళ్ళయిందా?" అంది కుతూహలంగా పూర్ణ.

"నీ అనుమానం నాకర్థం అయ్యిందిలే. వాసు భార్య ఏమన్నా అనుకుంటుందనా? ఆభయం నీకు అక్కర్లేదు. ఒక్కవిషయం చెప్పనా. కొత్తలో శారద చాల గర్వంగా ప్రవర్తించేది. అయినా చిన్న పిల్లలే తర్వాత తర్వాత అదే తెల్సుకొంటుందనుకొన్నా. దానికేదో చెప్పానమ్మా. గుర్తులేదు. మందుకే కాబోలు—"ఆ గూట్లోవుంది కాస్త ఇటు ఇవ్వనమ్మా" అన్నా.

"ఉండండి. పనిలోవున్నా. తర్వాత యిస్తా" అంది. చిరాకుగా ముఖం పెడ్తూ.

ప్రక్కగదిలో వాసు వున్నట్లున్నాడు. ఒక్కసారి విసురుగావచ్చాడు. "శారదా! అమ్మతర్వాతే ఏదైనా. ముందు అమ్మచెప్పిన పనిచేసి తరువాత ఏవైనా నీపనులు చూసుకో. ఆపిల్ల అక్కణ్నుంచి కదల లేదు.

నేను "వూరుకోరా. చిన్నపిల్ల నువ్వు. వెళ్ళు" అని వాడికెంతో చెప్పా.

"అమ్మా నువ్వూరుకో. శారదా! నీకు పెళ్ళినాడే చెప్పా గుర్తు లేదా? నన్ను పెళ్ళిచేసుకున్నందువల్ల నాతోపాటు అమ్మ, నాన్నా నాతోబుట్టువులని నువ్వు ప్రేమించాలి. ఏనాడూ నే ఒకర్నే నీకు చెందను. అది మర్చిపోక" అన్నాడు పూర్ణా!

ఆనాడు ఎంత ఆనందించానో చెప్పలేను. నువ్వు నమ్మవుకూడ. ఆచిన్న దానికి దానిచేత క్షమాపణ అడిగించాడు. ఆనాటినుంచి శారద ఎప్పుడూ అలా ప్రవర్తించలా.

"ఈకాలంలో వాసులాంటివాళ్ళు ఎవరూ

వుండరేమో? అన్నట్లు రెండురోజుల క్రితము నీకొడుకు వచ్చాడు. టిక్కట్లు పట్టు కొచ్చాడు. అతన్ని అతని నవ్వును చూడగానే నువ్వుగుర్తొచ్చావు. ఏదో తెలియని ఆప్యాయత నన్ను అతన్ని కాసేపు నాదగ్గరే వుంచమంది.

అందుకే కూర్చోమన్నా. "అతను ఏవో నాటకాల గొడవలు అవిచెప్పి చివరికి ఒక టిక్కెట్టు కొనాలండి. పాపం. అనాధ పిల్లలకోసం డబ్బు ఉపయోగపడ్తుంది. తల్లిలాంటివారు మీరు. మీ సహాయం పూరికే పోదు" అన్నాడు.

"మరి ఏమవుతుందోయి" అన్నా.

"మీ పిల్లలు అభివృద్ధి కొస్తారు".

"అయితే తప్పకుండా కొంటా" అని 10 రూపాయలిచ్చి టికెట్ కొన్నా.

"కాఫీ తీసికొస్తా. కాసేపు కూర్చోగలవా బాబు?" అన్నా.

"కాఫీ ఎందుకండీ! ఇప్పుడు మీకు శ్రమ. మీచేత్తో కాస్ని మంచినీళ్ళు తెండి చాలు". అన్నాడు.

"ఎంత! రెండు నిమిషాల్లో అయిపోతుంది. నువ్వు కూర్చో" అని అతని ముందు ఒకపత్రిక పడేసి వెళ్ళాను.

కాఫీ కలిపి అతనికిస్తూంటే నా చేయి వణికిపోయింది. అతనిప్యాంటు మీద కాఫీ ఒలికింది. హడలిపోయా. ఇలాగే రాంబాబుకి మంచి నీళ్ళిస్తూంటే గ్లాసు జారి వాడి బట్టలు తడిశాయి. ఆరోజు నాల హంగామా చేశాడు. ఎందుకో అదిగుర్తొచ్చి కంగారుపడిపోయా. నాకంగారు చూసి వాసు నవ్వాడు.

'ఎందుకండీ! అంత కంగారు. నేను మీ అబ్బాయినే అనుకోండి. అతని మీద మీరు ఒలకబోస్తే ఏమంటాడు? కేక లేస్తాడా? అమ్మని వెయ్యలేడుగా? అంటూ ఫాంటు మీద ఒలికిన కాఫీని రుమాలుతో తుడుచుకొని "వస్తానండి" అంటూ వెళ్ళిపోయాడు.

"ఆనాడు అతన్ని కన్న తల్లెంత అదృష్టవంతురాలో." అనుకున్నా.

"ఈనాడు అలాంటి కొడుకును కన్నది నా రత్న అని గర్వపడుతున్నా." అంది పూర్ణ.

మమత

"లే పూర్ణ వెళ్దాము" అంది పూర్ణా చేయి పట్టుకొని.

"అప్పుడేనా?"

"అప్పుడే ఏమిటే? ఇప్పటికే లేటవుతే." అన్న కంఠస్వరం విని ఇద్దరు తలెత్తి చూశారు. గుమ్మాని కానుకొని చేతులు కట్టుకొని తెల్లని బట్టలతో, అంత కంటే చల్లగా నవ్వుతూ నిలబడ్డ వాసును చూసి యిద్దరూ ఆశ్చర్యపోయారు.

"నువ్వెప్పు డొచ్చావు వాసూ?" అంది పూర్ణ.

"ఎప్పుడైతే ఏంలే. నాకంతా తెల్సింది." అంటూ వాళ్ళిద్దరి మధ్య్య మంచం మీద కూర్చున్నాడు.

"బహుశా నేనలా ప్రవర్తించి వుంటే అమ్మ యిలా బాధ పడ్తుందని వూహించి రాశాను. కాని చిత్రము అలాంటి వారు వుంటారని నిన్ను చూసి తెల్సుకొన్నా. ఇల్లూ, దిక్కూ లేని దానివిగ వుండక్కర్లేదు. ఈ వాసున్నంత వరకు. నా కేమి బాధలేదు." అన్నాడు.

"లోకంలో కన్నకొడుకు కొడుకేకాదు వాసు. తల్లి హృదయానికి ఏకాస్తయినా ఆనందం కల్గించే వాడే నిజమైన కొడుకు. నువ్వు అన్నమాటలకి నే ఎలా అయిపోతున్నానో నీకు తెలియదు వాసూ." అంటూ వాసు చెంపలని ప్రేమతో నిమిరింది.

తన పూర్ణ ముఖం నిండు పౌర్ణమి లాగ వెలుగుతుంటే రత్న అలాగే చూస్తూ కూర్చుంది.

"అమ్మ పదండి. వెళ్దాం." అక్కడ నేవెవరికి చెప్పి రాలేదు. అయినా నాటకం యింకా పూర్తి అయి వుండదు." అన్నాడు వాసు.

"వద్దు లేరా. పదయింటికి." అంది రత్న.

"అమ్మా. అది వాసు రాసిన నాటకం. రెండున్నర గంట లుంటుంది. మధ్యలో మిమిక్రీ అంటూ పెటారు. ఇంక అవదు. ముందు అసలు నే అక్కడకి వెళ్ళాల్సిన అవసరం వుంది. ఏ? అమ్మా? నువ్వు చెప్పు" అన్నాడు పూర్ణ వంక చూస్తూ.

"వాసూ! ఎప్పుడూ నీ పక్షమే నేను" అంది పూర్ణ.

"అమ్మ. నీవు కూడ మా పక్షానికి రాక తప్పదు. మీరు వెళ్ళి కార్లో కూర్చోండి. నే తాళం వేసి వస్తా." అన్నాడు టేబుల్ మీద తాళం తీసికొంటూ.

పూర్ణ, రత్న యిద్దరూ కార్లో కూర్చున్నారు.

"మై డియర్ క్రొత్తమ్మా! మీ యిల్లు చూసుకోవాలంటే యిప్పుడే చూసుకో! మళ్ళీ యిటు రాము!" అన్నాడు చిలిపిగా డ్రైవింగ్ సీట్లో కూర్చుంటూ.

కారు ఐదు నిమిషాల్లో హాలు చేరుకొంది.

నాటకం యింకా కాలేదు. వాళ్ళు చూసిన దాని కంటే జనం కిటకిటలాడుతున్నారు. ఇంక ఇటు లాభం లేదని స్టేజి దగ్గరకు తీసికెళ్ళి అక్కడ కుర్చీలో కూర్చోబెట్టాడు.

అప్పుడు వాళ్ళు చూసిన తల్లికొడుకులే స్టేజి మీద ఉన్నారు. కాని అప్పటి కొడుకు కాదతను అని అనిపించింది పూర్ణకి.

బట్టలు దుమ్ము కొట్టు కున్నాయి. గెడ్డం మాసి కళ్ళు ఏడ్చినట్లు ఎర్రగా వున్నాయి. జుట్టంతా ముఖం మీద పడింది. అతని ముఖంలో పశ్చాత్తాపం కొట్టొచ్చినట్లు కనుపించింది.

ఆమధ్యలో ఏమి జరిగిందో పూర్ణకి, రత్నకి తెలియదు. అది విపరీసీను జరుగుతుందన్నారు, ఎవరో.

"అమ్మా! నన్ను క్షమించమ్మా! నీ విలువను డబ్బుతో కొలిచిన నాలాంటి వాడు ఎవరూ వుండరమ్మా."

చిన్నా తల్లికాళ్ళను గట్టిగ పట్టు కొన్నాడు. లతని కళ్ళంబడినీళ్ళు ఆతల్లి పాదాలమీదపడి జారిపోతున్నాయి.

"లే చిన్నా! దీనిలో నీ తప్పేమీలేదు."

అంది అతనిని లేవదీస్తూ.

"కాదమ్మా, నీ హృదయం అమృతం. అందుకే నే చేసినది తప్పనిపించటంలేదు. కాని నువ్వు నన్ను క్షమించానంటే కాని నా మనస్సుకి శాంతిలేదు."

"అబ్బ! మొండి, సరే క్షమించాలే" అంటూ చిన్నాని లేవదీసింది.

"అమ్మా నీవెంత మంచిదానివి?" అంటూ ఆమె రెండుచేతుల్నీ కళ్ళకద్దుకున్నాడు.


కరెను పడింది. పూర్ణ, రత్న అప్రయత్నంగా ఒకళ్ళ ముఖాలొకళ్ళు చూసుకొన్నారు.

వాసు స్టేజిమీదకి వచ్చాడు. నటీనటులను పరిచయంచేసి ఆ నాటకంలో తల్లీ, కొడుకులకు ప్రత్యేక బహుమతిలివ్వ దల్చుకున్నట్లు చెప్పాడు. ఆనాటి ప్రదర్శనకు వచ్చిన పదివేల రూపాయలు బీదవిద్యార్థులకు చెందుతుందని, తనకు సహాయ సహకారాలందజేసిన వారందరికీ కృతజ్ఞతలంద జేశాడు.

"చివరి సారిగా నా ఒక్క మాట" అని ఆగి తన గంభీర స్వరంతో అతి మృదువుగా—

"అమ్మ అందరికీ వుంటుంది. ఆ తల్లి మనస్సును సంతోషపెట్టే ప్రతిఒకళ్ళకి ఈ నాటకం నా హృదయపూర్వకంగా అంకితం చేస్తున్నా. ముఖ్యంగా మనకు అంటే —మగవాళ్ళకు అన్నాడు నవ్వుతూ.

ప్రేక్షకుల కరతాళాలమధ్య వాసుకి మంచి భవిష్యత్తు వుండాలని మనస్సులోనే ప్రార్థించింది పూర్ణ. ●



రాజకీయాలు - రహస్యాలు * మాధవి





జరిగిన కథ

సుజాత పుట్టగానే సూర్యం భార్య అన్నారు పెద్దవాళ్ళు. సుజాతకి సూర్యంపై అపేక్షలేదు. సూర్యానికి చదువు అబ్బకపోవడమూ, అతని ప్రవర్తనా సుజాత తల్లిదండ్రుల మనస్సును కూడా మార్చివేసింది. సుజాత అన్నపూర్ణా ఇంజినీరింగు వర్క్సులో టైపిస్టుగా చేరింది. ఆ కంపెనీ యజమాని నీలకంఠం. అతని కొడుకు శ్రీధర్. శ్రీధర్‌కి సుజాతపై అమితమైన ప్రేమ. సుజాత తల్లికి జబ్బుచేసినప్పుడు అతను ఎంతో సేవచేశాడు. సుజాతని పెళ్ళిచేసుకుంటానని ఆమె చనిపోయేముందు వాగ్దానంకూడా చేస్తాడు.

9

'రేపటినుంచి ఆఫీసుకి వస్తాను' అని చెప్పేస్తానివాళ అతను రాగానే అనుకుంది సుజాత.

అసలా వుద్యోగానికి ఈపాటి కింకెవరినైనా తీసుకున్నారేమో — అతను తలుచుకుంటే అది కాకపోతే మరోపనయినా చూపించగలడేమో కాని అసలు నేనక్కడ పని చెయ్యటం అతని కిష్టం వుంటుందా— అతని ఇష్టాయిష్టాలమాట అటుంచి, ఇంత జరిగాక నేను మళ్ళీ ఆ ఆఫీసులో అడుగుపెట్టగలనా— అత్తయ్యా వాళ్ళూ వెళ్ళిపోతే హాయిగా వుండగలనేమో అనుకున్నాను నిన్నటిదాకా—ఇప్పుడీ వంటరితనం మరీ భరించలేనిదిగా వుంది — అసలు నా మనస్సుకి శాంతి అనేది ఎక్కడ ఎలా దొరుకుతుందో తెలియటంలేదు...' ఆలోచిస్తూ కూర్చున్న సుజాత బయట కారు ఆగటం, జగన్నాథంగారు శ్రీధర్‌ని పలకరించటం వినిపించి లేచి తలుపులు తెరిచింది.

ఓ నిముషం ఆయనతో మాట్లాడి లోపలికివస్తూ 'ఏం చేస్తున్నావు' అన్నాడు అభిమానంగా నవ్వుతూ.

సుజాత అతనికి కుర్చీ చూపించి, తను మరో కుర్చీ నానుకుని నిలబడిపోయి ఇబ్బందిగా తలవంచుకుంది.

'మరి నువ్వుకూడ కూర్చో, నువ్వలా నిలబడితే నా కాళ్ళు నెప్పిపెట్టినట్లుగా వుంటుంది' అంటూ నవ్వుతూ ఆమె మొహంలోకి చూడబోయాడు. సుజాత అదేం గమనించనిదానిలా 'జగన్నాథంగారు భార్య ఎన్నోవిధాల కనిపెట్టివుంటున్నా ఇక్కడ వుండాలంటే నాకెలాగోవుంది— ఏ హాస్టలు కయినా వెళ్ళిపోతేనో అని ఆలోచిస్తున్నాను' అంది మెల్లిగా— ఆమె దిగులుని అర్థం చేసుకోగలిగినవాడిలా ఆప్యాయంగా అన్నాడు.

'నీ ఇష్టం—మరో నెలరోజులు ఎలాగో ఇక్కడే గడిపేశావంటే నాన్నగారు వస్తారు — నిన్ను ఏకంగా ఇంటికే...'

మధ్యలోనే అందుకుంది సుజాత ఖంగారుగా. 'ఆ మాట కూడ చెప్పాలనుకుంటున్నాను — మీ సహాయానికి నేను సర్వదా కృతజ్ఞురాలినై వుంటాను— అమ్మ ఆఖరి క్షణాలలో ఆవిడ మనస్సు సంతృప్తిగా వుండేటందుకు నిశ్చింతగా వెళ్ళి పోయేటందుకు మీరు దేవుడిలాగే ఆదుకున్నారు. ఆ సమయంలో మీరు అన్నమాట పట్టుకుని అది నెరవేర్చుకోవాలనేటంత సాహసం నాలో లేదు...'

'ఏమిటిది — నువ్వేం మాట్లాడుతున్నావు — మరణశయ్య మీది వ్యక్తికి కేవలం తృప్తి కలిగించటానికే మాట ఇచ్చే మనుష్యులు కూడ వుంటారా — ఆ విషయం ఇంతవరకూ నా వూహాకి రాలేదు— ఒకవేళ నిజంగా అలాంటివి సంభవమే అయినా నన్ను గురించి నువ్వు ఆ విధంగా అనుకోటం ఆశ్చర్యంగానే కాదు, ఎంత బాధగా కూడా వుందో నేను చెప్పలేను— ఉండు నన్ను చెప్పనీ — వివాహం అనేది రెండు నిండు జీవితాలకి సంబంధించిన అనుబంధం — ఇది బొమ్మల పెళ్ళి కాదు—అలాంటి విషయంలో వాగ్దానాలనేవి ఎంత పవిత్రంగా వుండాలో నేను చెప్పనవసరం లేదు. దానిని నువ్వు ఇంత తేలికగా తీసుకోగలవని నేనెప్పుడూ అనుకోలేదు.' అతని గొంతులో బాధ సుడులు తిరుగుతోంది. దెబ్బ తిన్న హృదయం, గాయపడిన మనస్సు ఆ గొంతులో ప్రతిధ్వనిస్తోంది. అంతేకాదు తమ విషయం ఏమీ పట్టించుకోనట్లు కనిపిస్తున్నా జగన్నాథంగారూ భార్యా ఆ చుట్టుప్రక్కలే తచ్చాడుతున్నారేమోనని అతనికి అనుమానం— దానిని తప్పుగా అతననుకోలేదు కాని ఒకవేళ ఈ సంభాషణ వినిపిస్తే తామిద్దర్ని గురించి ఏమనుకుంటారోనని సిగ్గుపడి పోతున్నాడు—గొంతు ఇంకా తగ్గించి అన్నాడు.

'నేను చెప్పింది మనస్ఫూర్తిగానే చెప్పాను—కాని మొదటి నుండి నువ్విందుకు సుముఖంగా లేనట్లున్నావు— నా ధోరణిలో పడి అసలు నీ మనస్సు అర్థం చేసుకోటానికి ప్రయత్నించలేదేమో ననిపిస్తోంది— చెప్పు నాలో నీకు నచ్చని విషయాలు...'

'అదేంలేదు — మీరు నచ్చక పోవటం కాదు— మీలో లేని లోపాలు ఎంచాలనీ

కాదు—' గిలగిల్లాడి పోయింది సుజాత మనస్సు.

'అయితే ఇంక అభ్యంతరం ఏమిటి?—సమయం చూసుకుని మీ అత్తయ్యా వాళ్ళకి మన విషయం చెప్పమని సీతాపతి గారికి నేనే చెప్పాను—మొన్నాయనా విషయం మాట్లాడబోయేసరికి నువ్వు సంభాషణ మార్చేశావుట — నీ భయానికి కారణం ఒక్కటే కనిపిస్తోందిప్పుడాలోచిస్తూంటే— నాన్నగారు కోపిష్టి వారే, అన్ని విషయాలలోనూ నిష్కర్షగా వుండే మనిషే—కాని నా కోరిక కాదంటారని నేననుకోలేకపోతున్నాను. అయినా అదంతా నాకు వదిలేయి—అసలు నీకేం తక్కువని, ఆయన కాదనటానికి—నువ్వింక దీన్ని గురించి ఏమి ఆలోచనలు అనుమానాలు పెట్టుకోకు—మరి ఈ కొద్ది రోజులకే హాస్టలూ అదీ అంటూ మారటంమాత్రం ఎందుకు?' సుజాత ఏం మాట్లాడలేదు. అలా అతని కళ్ళల్లోకి చూస్తున్న ఆమె కళ్ళు చెమ్మగిల్లటం గమనించి అతను లేచి ఆమె తల నిమురుతూ.

'ఎక్కడయినా కాస్సేపు తిరిగివద్దాం. జస్టుఫరెఛేంజ్—లేచి మొహంకడుక్కో' అన్నాడు.

'ఇప్పుడా' తెల్లబోయింది సుజాత.

'తప్పేమిటి? పోనీ ఎక్కడికీ వెళ్ళాలనిపించకపోతే మీ ఫ్రెండింటికి వెళ్దాం. మనల్ని చూసి తను చాల సంతోషిస్తుంది.'

ఆమె వెనకగా నిలబడటంవల్ల అతనికి సుజాత మొహంలో రంగులు గబగబ మారిపోవటం గమనించే అవకాశం లేకపోయింది —కాని ఆమె మౌనం అతనింకొకలా అర్థం చేసుకున్నాడు.

'ఆమె వచ్చి నిన్ను చూశారా అసలు.'

'తన కసలీవిషయం తెలియదు.'

'నేనూ అదే అనుకున్నాను. ఇన్నిసార్లు వస్తున్నాను. ఒక్కసారీ ఆమెని కలుసుకోటం పడలేదేమా అని...పోనీ ఎడ్రసు చెప్పు. నేను కబురు పంపిస్తా.'

'ఆమె వూళ్ళోలేదు—తనే వుంటే నాకింత ఒంటరితనం బెంగ వుండేవికావు.' బాధగా నిట్టూర్చింది సుజాత.


'ఎప్పుడు వస్తారో తెలుసా?'

'వాళ్ళ అమ్మగారింటికి వెళ్ళింది—వచ్చేసరికి అయిదారునెలలు పడుతుంది.'

'అలాగా' అన్నాడు అర్థం అయిందన్నట్లు.

* * *

నీలకంఠంగారు తిరిగి వచ్చారు—ఇక్కడ తన ఫ్యాక్టరీలో తయారయిన సరుకుకి ఆ దేశాలలో మంచి మార్కెటు వుండటం, ఆ ఎగుమతి అవకాశాలు తాను ఆశించిన దానికంటెకూడా మెరుగ్గా వుండటంతో ఆయన చాలా ఉత్సాహంగానూ సంతోషంగానూ వున్నారు—వెంటనే మొదలుపెట్టే



అవకాశం లేకపోయినా స్కూటర్ల విషయం కూడ ఆశాజనకంగానే వుంది—

ఆ విషయాలన్నీ చెప్తూ, 'నేను చేయ వలసిందంతా చేశాను—ఇంక దీన్ని అభి వృద్ధిచేసే బాధ్యత అబ్బాయిదే—ఆ విష యంలోకూడా నా కెలాంటి సందేహంలేదు—ఈ మూడునెలలు వాడు అన్ని వ్యవహారాలు ఎంతో అనుభవం వున్నవాడిలాగే చాక చక్యంగా నిర్వహించాడు. నాకు చాలా సంతో షంగా వుంది. ఇంక సగం బరువు వాడిమీద మోపి నేను నిశ్చింతగా విశ్రాంతి తీసు కుంటాను' అన్నారాయన సీతాపతిగారితో.

'నిజమే—చినబాబుని మీ ఎదురుగా పొగడటం కాదుకాని, అతనిమీద ఎంత బాధ్యత పెట్టినా అవలీలగా నిర్వహించ గలడు—మీ వ్యాపారాన్ని పదింతలుచేసి మీ పేరు నిలబెడతాడు...'


కొడుకు ప్రయోజకత్వానికి గర్వపడుతూ తనలో తనే చిన్నగా నవ్వుకుంటున్న నీల కంఠంగారిని చూసి కాస్త ధైర్యంగా మళ్లీ మొదలుపెట్టాడు

'చినబాబు విషయంలో ఇప్పుడు మీరు చెయ్యాల్సింది ఒక్కటే మిగిలిపోయింది'

సుజాత

ఇప్పుడు అమ్మగారేవుంటే ఎంత సంబ రంగా హడావిడి పడిపోతూ అబ్బాయి పెళ్లి ఏర్పాట్లు చేసేవారో...'

గతించిన అర్ధాంగి తలపులతో నీల కంఠంగారి వదనం వాడిపోవటం గమనించి చెప్పటం ఆపాడు సీతాపతిగారు—శ్రీధర్ పెళ్లి ప్రస్తావన తీసుకువచ్చి అసలు విషయం నీలకంఠంగారికి ముందుగా తెలియ జేయాల్సిన బాధ్యత తనమీదే వేసుకోటానికి కారణాలు చాలా వున్నాయి—తరువాత శ్రీధర్ ఎలాగా చెప్తాడు. ఒకవేళ ఆయనకి ఇష్టం లేకపోవటం అందువిషయమై పెద్ద రగడ జరగటం సంభవిస్తే, 'ఆనాడు ఆస్పత్రిలో అబ్బాయి మాట ఇచ్చినప్పుడు దగ్గర వున్నవాడివి నాకు మాటమాత్ర మైనా చెప్పొద్దా, అసలు పెద్దవాడివి వుండి వూరికే చూస్తూ కూర్చోకపోతే అలాంటి నిర్ణయాలు అంత హఠాత్తుగా తీసుకోకూడదని అబ్బాయిని వారించవద్దా,' అంటూ ఆయన తనమీదే విరుచుకుపడతా డేమోనని భయంవేసి ఆ బెడదవచ్చి మీద



పడకుండా ముందుగా తనే విషయం అంతా విపులంగా తెలియజెయ్యాలనుకున్నాడు—అదీ కాకుండా విషయం ముందుగా ఆయన చెవిని వేసివుంచితే శ్రీధర్ పని కాస్త సులభం అవుతుందనీ అందుకు అతను తప్పక సంతోషిస్తాడనీ భావించాడాయన.

కొద్దిక్షణాల తరువాత నీలకంఠంగారు మామూలుగా అయిపోయి మీసాలచాటున ముసిముసిగా నవ్వుకోటం గమనించి, మంచి సమయంలోనే ఆ ప్రస్తావన తీసుకొచ్చానని సంబరపడ్డాడు. ఒక్కక్షణం ఆగి సుజాత విషయం బయటపెట్టేవాడే, కాని అంత లోనే అనుకోకుండానే అవాంతరం వచ్చి పడింది.

'నేనూ ఆ విషయమే చెప్పాలనుకుంటు న్నాను—బొంబాయిలో పతి అండ్‌కో అనే కంపెనీ గురించి మీరు వినే వుంటారు. ఆ కంపెనీ ప్రొప్రయిటరు లక్ష్మీపతి గారితో నాకు అదివరకే కొంచెం పరిచయం వుందనుకోండి మొన్నాయన పనిగట్టుకుని నేనున్న హోటలుకి వచ్చి చాలాసేపు మాట్లాడాడు—వాళ్ల రెండో అమ్మాయి బియ్యే ప్యాసయిందట. ఈ ఏడు పెళ్లి చెయ్యాలనుకుంటున్నారుట—మన బాబు కివ్వాలని వాళ్లకి గట్టిగా అభిప్రాయం ఏర్పడిపోయింది—నాకూ అన్నివిధాల అది బాగానే వుంటుందనిపించింది. 'అమ్మాయిని చూద్దురుగాని ఇంటికి రండి' అంటూ బల వంతంచేశాడు—మరి ఆ ఉద్దేశ్యంతో వెళ్లి నప్పుడు మంచీ చెడ్డా చూచుకోవాలిగా—అవాళ మంచిదికాదు—మరోరోజు వుండ టానికి నాకు వ్యవధి లేకపోయింది—సరే, అబ్బాయినికూడ తీసుకుని వస్తాను త్వర లోనే అని చెప్పివచ్చాను...' ఆయన ఉత్సా హంగా చెప్పుకుపోతుంటే సీతాపతిగారు గుట కలు మింగుతూ ఆయన మొహంవంక చూస్తూ కూర్చున్నాడు.

'అలా చూస్తున్నారేం?' సీతాపతిగారి మొహంలో తను వూహించిన భావాలు కని పించక తెల్లబోతూ అడిగారు నీలకంఠం గారు.

'అబ్బే ఏంలేదు—వాళ్లతో అలా చెప్పే ముందు అబ్బాయి అభిప్రాయం కనుక్కుని వ్రాస్తానని ఓమాట అంటే బాగుండే దేమోనని...' నాన్చేశాడు.

'ఏం. మీకలాంటి అభిప్రాయం ఎందుకు కలిగింది. వాడు నా మాట కాదంటాడనా—

లేకపోతే ఎవరినో ప్రేమించానంటాడనా...'

ఆయన కంఠంలో అంతవరకూ పరవళ్లు తొక్కిన ఉత్సాహ సంతోషతరంగాల స్థానంలో కరకుదనం, అప్రసన్నత చోటు చేసుకుంటూంటే గుడ్లు అప్పగించి వింటూ వుండిపోయాడు సీతాపతిగారు — ఆయన చెప్పటం ముగించి సమాధానం కావాలి అన్నట్లు చూడటంతో, 'బుద్ధి లేక ఈ విషయంలో తల దూర్చాను. ఆ గొడవేదో తండ్రీ కొడుకులు ముఖాముఖి మాట్లాడుకుని తేల్చుకునేవారు.' అనే పశ్చాత్తాపం కలిగింది ఒక్క క్షణం — కాని దిగింతరువాత దాని అంతేదో తేల్చుకోవాలని అనిపించింది. ఆయనకి అనిపించక పోయినా ఆ అంతేదో చూసిందాకా నీలకంఠంగారు వూరుకోరు, అందుకే నసుగుతూ మొదలు పెట్టాడు.

'మీరు ఏమీ అనుకోనంటే ఒక చిన్న విషయం మనవి చేసుకుంటాను—సుజాతని గురించి మీ అభిప్రాయం ఏమిటి...'

నీలకంఠంగారు నుదురు చిట్లిస్తూ 'ఏ సుజాత?' అన్నాడు.

'అదే మన ఆఫీసులో...'

'అంటే?'— సీతాపతిగారి ప్రాణానికది సింహ గర్జనలాగే వినిపించింది.

ఇన్నాళ్లూ తను లేని సమయంలో జరగకూడనిదేదో జరిగిపోయింది అన్న భయం కూడ కలగటం వల్ల అంత కోపంలోనూ ఆయన కంఠం కాస్త వణికింది.

'మన చినబాబు ఆ అమ్మాయిని చేసుకుంటానంటున్నాడు.'

'వాడు అనటం సరే — మీరు ఎవరి ముందు ఈ మాటలు అంటున్నారో కాస్త గుర్తు పెట్టుకుని మరీ మాట్లాడటం మంచిది — ఈ నీలకంఠం కొడుకేమిటి, తన ఆఫీసులో పనిచేసే టైపిస్టు పిల్లని పెళ్లి చేసుకోటం ఏమిటి.' అహంకారం దర్పం అతిశయం అన్నీ వ్యక్తం అయాయి ఆయన మాటల్లో.

'ఈ మధ్య ఆ అమ్మాయి తల్లి పోయింది. ఆ సమయంలో నేనూ బాబూ అక్కడే వున్నాం. ఇంక ఆ అమ్మాయికి ఎవరూ లేరు— బాబు మాట ఇచ్చాడు.'

'ఆ అనాథని ఉద్ధరిస్తానని వాగ్దానం చేశాడన్న మాట' కోపం వెటకారం మిళితం చేసి అన్నాడు.

'ఆ అమ్మాయిని అనాథ అనటం అన్యాయమే అవుతుంది—స్వంత తోబుట్టువులు లేరన్నమాటే కాని బంధుజనం వున్నారు—పది పదిహేనువేలు ఖరీదు చేసే ఇల్లు వుంది వాళ్ల వూళ్లో. అది అమ్మి ఈ అమ్మాయి పెళ్లి చెయ్యగలరు...'

'ఉహూ — పదివేలు కట్నం వస్తుంది అని నాకు హామీ ఇస్తున్నావన్న మాట— వాళ్లకి ఆ డబ్బుతో పాటు హోదా గౌరవం కూడ వస్తాయా — ఫలానా నీలకంఠం మరో బిజినెస్ మేగ్నెట్‌తో వియ్యమందాడంటే గొప్పగా వుంటుందా, ఏ దిక్కూ లేని పిల్లని కోడలిగా జేసు

కున్నాడంటే గొప్పగా వుంటుందా—అయినా ఆవిడెవరో చచ్చి పోతూంటే అవసరానికి కావలిస్తే ఇంత డబ్బు పారేయక మీరి ద్దరు వెళ్లటం ఏమిటి—చిన్నవాడు వాడికి తెలియకపోతే మీరయినా చెప్పొద్దా— వాడి అంతరం ఎంత ఆ పిల్ల అంతరం ఎంత—ఏం సంబంధం వుందని వీడు చూడ టానికి వెళ్లాడు—అక్కడ నలుగురూ పోగయి ఏడ్చి ఏవో కల్లబొల్లిమాటలు చెప్పి వీడిదగ్గర మాట తీసుకుని వుంటారు...' అంతకంతకు ఆయన గొంతు స్థాయి హెచ్చటం మొదలుపెట్టింది— సీతాపతిగారు కాస్త జంకుతూనే పరిస్థితి అంతా వివరించి చెప్పాడు ఇంక మౌనంగా వుంటే లాభం లేదని.

'ఒకవేళ ఇప్పుడు నేను ఒప్పుకోకపోతే బాబు ఏంచేస్తాడో చెప్పగలరా?' అన్నా రాయన అంతా విని.

'అసలు బాబుకి అలాంటి ఆలోచనే వచ్చి నట్లులేదు—మీరు తప్పకుండా అంగీకరి స్తారనే అతననుకుంటున్నాడు—ఆ అమ్మాయి భయపడుతూంటే అతనే

ధైర్యం చెప్తున్నాడు—మరోలా జరుగు తుంది అనే అనుమానమే అతనికి లేనప్పుడు, ఇంకేం చెయ్యాలి అన్న ఆలోచనమాత్రం ఎలావస్తుంది—ఏది ఏమయినా ఒక్క విషయం మాత్రం నేను చెప్పగలను—ఆ అమ్మాయిని వదులుకోటానికి మాత్రం అతను సిద్ధంగా లేడు.' అన్నాడు సీతా పతిగారు స్థిరంగా:

'ఊఁ' అంటూ తలపంకించిముని వేళ్లతో గడ్డం నిమురుకుంటూ ఎటో చూస్తూ కూర్చుండిపోయారు నీలకంఠం గారు.

విషయాన్ని మరోసారి మననం చేసు కుంటున్నారని గ్రహించి 'వస్తాను బాబా' అంటూ మెల్లిగా జారుకున్నాడు సీతా పతిగారు.


* * *

నీలకంఠంగారి హోదాకి తగినట్లుగా పెళ్లి ఏర్పాట్లు జరిగిపోయాయి. వాళ్ల బంధువులంటూ ఎక్కువమంది ఎవరు రాలేదు—సుజాత మేనమామ, భార్య శాంతమ్మ, భర్త, సూర్యం వీళ్లే ఆమె తరఫువచ్చిన బంధువులు—పెళ్లి బాధ్యత అంతా నీలకంఠంగారి మనుష్యులే మీద వేసుకోవటంవల్ల వాళ్లు అయిదుగురూ హాయిగా దర్జాగా కూర్చుని విందు లార గిస్తూ, ఒళ్లు అలవకుండా మొగపెళ్లి వారి కార్లలో పూరంతా తిరిగి చూశారు. పెళ్లివారి ఐశ్వర్యం, సుజాతకి పట్టిన అదృష్టం చూసి సంతోషించినట్లు కని పించినా లోలోపల కాస్త అసూయ పడ్డారు.

ఉదయం లగ్నం జరిగిపోయింది— సుజాత మేనమామ దంపతులు శాస్త్రో క్తంగా కన్యాదానం చేశారు—సాయంకాలం రిసెప్షను సమయంలో ఓ ప్రఖ్యాత నర్తకి నాట్య ప్రదర్శనం ఏర్పాటు చెయ్యబడింది —రాత్రి డిన్నరు—

అందరూ ఉత్సాహంగా సంతోషంగా తిరుగుతూంటే అసలు వ్యక్తి మాత్రం కేవలం నిమిత్తమాత్రురాలిగానే వుండి పోయింది—మధ్యమధ్య ఆమె కనుకొలు కులు చమర్చటం ఆమె తలవంచుకుని వాటిని ఒత్తుకోటం ఎవరూ గమనించక పోయినా ఆమె ఉదాసీనతకి మాత్రం అందరూ ఒకటే కారణం చెప్పుకున్నారు —శాంతమ్మ మధ్య మధ్య కళ్లూ ముక్కూ తుడుచుకుంటూ అన్నని వదిననీ తలుచుకుని ఈ పెళ్లి కళ్లారా చూసు కునే అదృష్టం వాళ్లకి లేకపోయినందుకు బాధపడుతూండేది—జగన్నాథంగారూ భార్య, మీనాక్షమ్మని ఒక్కక్షణం తలుచు కున్నా సుజాత అదృష్టానికి మనస్ఫూర్తిగా సంతోషించారు.

సుజాత రాకకోసం ఎదురుచూస్తూ క్షణం యుగంలా గడుపుతున్న శ్రీధర్ ఏ కాస్త సవ్వడి అయినా ఆశగా తలుపుల వైపు చూస్తున్నాడు—అతని దృష్టిలో చాలాసేపు గడిచిన తరువాత ఆ నిరీక్ష ణకి అంతం అంటూ కనిపించింది—తలు పులు మెల్లిగా తెరుచుకున్నాయి — అంత కన్న మెల్లిగా కర్టెను తొలగించుకుని లోపల అడుగుపెట్టిన సుజాత అక్కడే నిలబడిపోయింది తలవంచుకుని — శ్రీధర్ లేచివెళ్లి తలుపులు గడియవేశాడు—భుజాల మీద చేతులువేసి ఆమెని తనవైపుకి తిప్పుకుంటూ, 'ఓ. కే. బాస్. అంటూ



అంత నిర్భయంగా మాట్లాడే నువ్వే ఇవాళ ఇంత సిగ్గుపడతావనుకో లేదు.' అన్నాడు మృదువుగా నవ్వుతూ.

ఆమెలో ఎలాంటి చలనం లేదు— మునివేళ్లతో చుబుకం పట్టి తలపైకెత్తి అనురాగంతో ఆమె కళ్లల్లోకి చూడ బోయాడు—కాని – భాష్ప పూరితాలైన ఆమె నేత్రాలు, తెల్లగా పాలిపోయివున్న మొహం చూస్తూనే ఎలాగో అయి పోయాడు. కోటి కోర్కెలతో పరవశించి పోతున్న అతని హృదయం ఉస్సురని నిట్టూర్చింది—

'మూడునెలల క్రితం తల్లినీ అంతకు ముందే తండ్రినీ పోగొట్టుకున్న నిర్భాగ్యు రాలు సుజాత. తన వాళ్లెవరూ ఈ రోజున లేకపోయారు అనే బాధ ఆమెకెంత వుంటుందో తను వూహించుకో గలడు— కాని, బాధ పడటానికే కన్నీళ్లు కార్చ టానికీ ముందు జీవితం అంతా వుండగా— ఇవాళ ఈ సమయంలో, జీవితం అంతటికీ ఒకే ఒక్కసారి లభ్యమయ్యే మధు రాను భూతిని ఇలా కన్నీటితో మలినం చేసేటంత బలహీనత ఆమెలో వుందనుకో లేదు — మనస్సుని గిలిగింతలు పెట్టి మైమరపింప జేసే అనుభవాలకోసం ఎదురు చూస్తున్న ఈ తొలిరేయి ఔదార్యులతోను సానుభూతి మాటలతోనూ ప్రారంభం కావటం...' అతని మనస్సు చివుక్కు మంది క్షణం—కాని అంతలో తనకి తనే నచ్చచెప్పు కున్నాడు—'సుజాత తనకి ఏడెని మిది నెలలుగా తెలుసు — అతి సున్నిత మైన మనస్సు ఆమెది—ఎప్పుడో రెండేళ్ల పయినే అయిపోయినా తండ్రి మరణం వల్ల ఏర్పడిన గాయాన్నే ఆమె ఇంకా మాన్పుకోలేక పోతోంది—అలాంటిది తనకే నిన్నకాక మొన్న జరిగింది అన్నట్లు వున్న సంఘటనని ఆమె ఎలా మరిచి పోగలుగు తుంది.'—

'ఎందుకా కన్నీరు ?' అంటూ అభి మానంగా గుండెల కదుముకున్నాడు.

'కన్నీళ్లు కాదు. ఆనంద భాష్పాలు.' మెల్లిగా గొణిగింది ఆ కౌగిలిలో ఒదిగి పోతూ.

* * *

మూడురోజులు గడిచి పోయాయి — వచ్చిన బంధువులు వెళ్లిపోయారు—కొత్త దంపతులని తమతో తీసుకు వెళ్తామని శాంతమ్మ, రామశేషయ్య ఏదో లాంఛనంగా అన్నారేగాని, 'ఇప్పుడుకాదు మరోసారి వస్తాం.' అని సుజాతే చెప్పటంవల్ల మరి బలవంతం చెయ్యలేదు—

ఇంకా బాగా తెల్లవారలేదు—పొట్ట మీద పాలగిన్నె పెట్టి, వంటింటి కిటికీలోంచి నరసమ్మతో ముచ్చట్లు చెప్తున్న నారా యణ ఎవరో పిలిచినట్లయి వెనక్కి తిరిగి చూశాడు. గుమ్మందగ్గర సుజాత—బిత్తర పోయాడు. 'కరెంటు పోయిందా ఏమిటి బెల్లు వినిపించలేదు—ఇంకనుంచి అమ్మ గారికి కాస్త త్వరగా కాఫీ ఇచ్చి వస్తూం డాలి.' అనుకున్నాడు.

'ఆ— అయిపోయింది, పా—పాలు కాగు తున్నాయి' అన్నాడు గడబిడ పడిపోతూ.

సుజాత

'ఫరవాలేదు.' అంటూ డైనింగు టేబిలుముందు కుర్చీలో కూర్చుంది సుజాత.

నిముషంలో పొగలు కక్కుతున్న కాఫీ తెచ్చి ఆమె ముందుపెట్టి, బాబుగార్ల పిలుపుకోసం ఎదురు చూస్తున్న వాడిలా వంటగది గుమ్మందగ్గర నిలబడిపోయాడు.

సుజాత కాఫీతాగి మేడమీదికి వెళ్ళిపోకుండా 'కూరలేమున్నాయి, వంటేం చేస్తావు.' అని అడిగేసరికి వాడు బిత్తరపోయాడు—సుజాత ఇంత త్వరగా ఇంటి విషయాలు మీదవేసుకుంటుందని వాడు అనుకోలేదు. అందులోనూ ఈ అమ్మగారు బాగా చదువుకొన్నదీ, కొన్నాళ్ళు ఉద్యోగం చేసిందీ కనక నీటుగా ముస్తాబయి మేడ మీద రేడియో వింటూనో నవలలు చదువుకుంటూనో కాలం గడిపేస్తూ మొగుడితో పాటు క్రిందికి వచ్చి భోజనం చేసి వెళ్ళిపోతుందనుకున్నాడు — కాని సుజాత చాలా అనుభవం వున్న గృహిణిలా కొంగు దోపుకుని ఇదేమిటి అదేమిటి అని అడుగుతూంటే సమాధానం తోచక మాటలు నోటిలోనే వుండచుట్టుకు పోయాయి—అసలు ఆడవాళ్ళు వంట గదిలోకి వస్తే కష్టమే—దీనిమీద మూతలేదు దానిమీద అదిలేదు అంటూ తొంభై చెప్తారు—ఆఖరికి స్టౌ ఒక్క నిమిషం పూరికే మండి పోతున్నా వాళ్ళకి తోచదు— ఇంక జాగ్రత్త పడాలి—పెద్దమ్మగారు పోయిం దగ్గర నుంచీ పెంచుకున్న బద్ధకాన్ని వదుల్చుకోవాలి అనుకున్నాడు—

వేళ కాగానే తండ్రీకొడుకులు వచ్చి కూర్చున్నారు— నారాయణ వడ్డన పూర్తి చేసి వెళ్ళేసరికి నేతిగిన్నె పట్టుకుని వచ్చిన సుజాతని చూసి ఇద్దరూ ఒక్క క్షణం తెల్లబోయారు — అలాంటి సన్నివేశాన్ని వాళ్ళు ఆవాళే ఎదురు చూడక పోయినా వాళ్ళు కోరుకుంటున్నదదే — తండ్రి ఎదురుగా వుండటం వల్ల తన మనసులో మాట వెల్లడించుకోటానికి సాధ్యం కాక దొంగతనంగా అభిమానంగా ఆమె కళ్ళలోకి చూడబోయాడు శ్రీధర్. కోడల్ని చూసిముచ్చట పడుతున్ననీలకంఠం గారి కళ్ళల్లో ఆ దృశ్యం పడనేపడంది. ముసిముసిగా నవ్వుకుంటూ తలవంచుకుని అన్నం కలుపుకోటంలో మునిగిపోయాడు.

ఇంటికే దీపంలాంటి ఈ పిల్లనా నేను వద్దందామను కున్నాను అనిపించింది ఒక్క క్షణం—

అవాళ సీతాపతిగారు సుజాత విషయం చెప్పి వెళ్ళింతరువాత చాలాసేపు ఆలోచించి చివరికి అందుకు అంగీకరించటానికే నిశ్చయించుకున్నారు—

సీతాపతిగారి మాటలవల్ల కొడుకు సుజాతని ఎంత గాఢంగా ప్రేమించినదీ ఆ విషయమై ఎంత ధృడమైన నిశ్చయానికి వచ్చిందీ అర్ధం అయింది—ఆ స్థితిలో అతను మనస్సు మార్చుకోటం అనేది జరగదు — ఒకవేళ 'ఈ పెళ్ళి చేసుకుంటే ఇంక నీకూ నాకూ ఎలాంటి సంబంధం వుండదు.' అని తను గట్టిగా అంటే, 'సరే మీ ఇష్టప్రకారమే కానివ్వండి.' అని అతను ఇల్లువిడిచి వెళ్ళిపోటాని కయినా వెనుకాడడు అనిపించిందాయనకి.

అసలు ఇప్పటికే ఆ విషయం చాలమందికి తెలిసిపోయిందేమో — తను కొడుకుతో ఘర్షణ పడటమే జరిగితే పది మందీ తనని రాక్షసుడుగా చూస్తూ సానుభూతి అంతా శ్రీధర్‌కే పంచిపెడతారు—కాకపోయినా తనుమాత్రం ఒక్కగానొక్క కొడుకు మనసు నొప్పించి, అతను తన నెదిరించి తనంతట తను బ్రతికే అవసరం కల్పించి బావుకునేదేముంది—తను కోరేది వాడి సుఖమే — అంతస్తులు హోదా అంటూ సరదా పడినమాట నిజమే —కాని అవన్నీ కొడుకు ముచ్చటకంటె ఎక్కువకాదు — అయినా సీతాపతిగారు చెప్పినట్లు ఆ అమ్మాయికి వచ్చిన లోటేమిటి – అనుకున్నాడు.


ఓ నిర్ణయానికంటూ వచ్చాక ఏ విషయంలోనూ బయటపడి పోకుండా ఏర్పాట్లన్నీ మనస్ఫూర్తిగానే చేయించారు — డబ్బు మంచినీళ్ళలా ఖర్చు చేయడమే కాదు పెళ్ళి ఖర్చు అంతా తానే భరించారు, సుజాత యింటి డబ్బు ఒక్క కానీ అయినా ముట్టుకోకుండా.

'నీ అదృష్టం అమ్మా అంతాను ... అనవసరంగా ఆ ఇల్లు అమ్మటం అయింది కాని,' అన్నాడు రామశేషయ్య, శాంతమ్మ ఆ యింటిని చవగ్గా కొట్టేసింది అనే అక్కసు మనస్సులో పెట్టుకుని.

'పోన్లె మామయ్యా—ఇక్కడుండి ఆ యింటి బాగోగులు నేనేం చూసుకోగల నసలు.' అనేసింది సుజాత నిర్లిప్తంగా...

పెరుగు వడ్డిస్తున్న కోడలి మొహంలోకి అభిమానంగా చూడబోయిన నీలకంఠం గారికి ఆమె మొహంలో ఏవో నీడలు, కళ్ళల్లో అగాధాలు కనిపించినట్లయి జాలి ముంచుకు వచ్చింది.

'పిచ్చి పిల్ల — ఎవ్వరూ లేరు పాపం.' అనుకున్నాడు—ఇంక నుంచి తల్లి తండ్రి లేని లోటు నేనే తీర్చాలి అనుకున్నారు కూడ— తండ్రీ కొడుకులు చాలా కాలం తరువాత అవాళ సంతృప్తిగా సంతోషంగా భోజనం ముగించి చేతులు కడుక్కోటానికి లేచారు భుక్తాయాసంతో.(ఇంకా వుంది)



వాసనలు ఎలా కలుగుతాయి?

వాసన అనేది లేకపోతే జీవితం ఎంత పేలవంగా వుంటుంది? లొంప చేసినప్పుడు వాసన సరిగా తెలియకపోతే భోజనం ఏ మాత్రం రుచించదు. ఇక స్నోలు, పౌడర్లు, అత్తర్లు వగైరాలన్నీ వాసన మీద ఆధారపడినవే కదా. పొగాకు వాడే వాళ్ల సంగతి చెప్పక్కరలేదు. వాళ్లకి నచ్చిన వాసన వున్న పొగాకు తప్ప మరేదీ పనికి రాదు. ఇలాగే చెడ్డ వాసనలు కూడ మనకి ఒక్కొక్కప్పుడు తటస్థ పడుతో వుంటాయి. వాటికి దూరంగా వుండటానికి ప్రయత్నిస్తాం.

అనేక రకాల వాసనలను ఇట్టే పసి కట్టడంలో మన ముక్కు శక్తి వర్ణనాతీతం. అయితే వివిధ రకాల వాసనలని మనం మాటలలో చెప్పలేం. సంపెంగ పువ్వులా వుంది వాసన అంటాం. లేకపోతే మంచి గంధం వాసనలా వుంది అనగలం. అంతేకాని సంపెంగ వాసనకి, మంచి గంధం వాసనకి తేడా ఏమిటి అంటే ముక్కు చెప్పవలసిందే కాని మనం చెప్పలేం. అలాగే వాసన యింత వుందని కొలవడం కూడా సాధ్యం కాదు. వెలుతురుని కొలవగలం, శబ్దాన్ని కొలవగలం. కాని రుచి, వాసన, యిలాంటివాటిని కొలవడం కష్టం. అయితే ఆమధ్య కొందరు శాస్త్రజ్ఞులు వాసనని తెలియజేయడానికి ఒక పద్ధతి ప్రవేశపెట్టారు. వారి ఉద్దేశంలో నాలుగు ప్రాథమిక వాసనలుంటాయి: తియ్యని వాసన, పులుపువాసన, కాలినవాసన, ఒక రకం సారావాసన. తక్కిన వాసనలన్నీ ఈ నాలుగు ప్రాథమిక వాసనలు వివిధ నిష్పత్తుల్లో కలవడంవల్ల కలుగుతాయని వారి భావం. ఈ నిష్పత్తిని తెలియజేయడానికి 1 మొదలు 8 వరకు ఒక స్కేలు ఏర్పాటు చేసారు. ఇప్పుడు గులాబీవాసన వుందనుకోండి. దానివాసన 6423 అనే సంఖ్య తెలియజేస్తుంది. అంటే తియ్యటి వాసన ఎక్కువ, పులుపువాసన కొంత, కాలిన వాసన, సారావాసన కొంచెం కొంచెం వున్నాయని తెలియజేస్తుంది.


అయితే వివిధరకాల వాసనలు ఎలా వస్తాయి. కొన్నిరకాల రసాయన పదార్థాలు వాసనలను కలుగజేస్తాయి. వాసన కలిగించే వస్తువులు అన్నింటికి కొన్ని ప్రాథమిక లక్షణాలుంటాయి. వాటిలో ముఖ్యంగా తేలిగ్గా ఆవిరి అయిపోయే గుణం వుంటుంది. అంటే అందులోంచి అణువులు మన ముక్కుని జేరుతాయన్న మాట. వేడివేడి కాఫీ కప్పులో వుందనుకోండి. దాని వాసన మనకి దూరానికే తెలిసిపోతుంది. అదే కాఫీని ఫ్లాస్కులో పోసి మూత గట్టిగా బిగిస్తే వాసన పైకిరాదు. యింకో గుణం ఏమిటంటే కొద్దిగా ప్పో నీళ్లలో కరిగేశక్తి వుండాలి. అప్పుడే అది ఘ్రాణేంద్రియాన్ని చేరగలదు.

ఇటీవల శాస్త్రజ్ఞులు జరిపిన పరిశోధనలవలన ప్రాథమిక వాసనలు లోగడ చెప్పినట్లు 4 కాక 7 అని తోస్తుంది. అవి ఏమిటంటే: 1. కర్పూరం, 2. కస్తూరి, 3. పువ్వు, 4. పిప్పరమెంటు, 5. ఈథర్, 6. ఘాటైన వాసన, 7: కుళ్లిన కోడిగుడ్డు. యిలాగే రంగుల్లో ఎరుపు, ఆకుపచ్చ, నీలం ప్రాథమిక రంగులు. రుచులు శాస్త్రజ్ఞుల దృష్టిలో ప్రాథమికంగా 4: చేదు, తీపి, పులుపు, ఉప్పు. అయితే మన భారతీయ సాంప్రదాయంలో షడ్రుచులు గుర్తింపబడ్డాయి.

ఈ ఏడురకాల వాసనలని కలిగించే అణువుల ఆకారాలు వేరువేరుగా వుంటాయి. వాసనని నిర్ణయించడంలో వాటి ఆకారాలే కీలకమైనవి. ఇప్పుడు శాస్త్రజ్ఞులు రసాయన శాలలో కృతకంగా ఈ అణువుల్ని పోలిన అణువుల్ని తయారు చేసి చూశారు. అవి సరిగా అనుకున్న వాసనల్నే కలిగి వున్నాయి. ఇలా తయారు చేసిన పదార్థాలని వేరువేరు నిష్పత్తుల్లో కలిపి, ప్రకృతిలో దొరికే వస్తువుల వాసనలని సృష్టించ గలుగుతున్నారు. కర్పూరం, కస్తూరి, పువ్వు, పిప్పరమెంటు వాసనల వంటి వాసనలు కలిగిన, కృతకంగా తయారు చేసిన పదార్థాలని ఒక నిర్ణీత నిష్పత్తిలో కలిపితే మంచి గంధం నూనె వాసన వస్తుంది.

మన నిత్య జీవితంతో పెనవేసుకుపోయిన వాసనని గురించి శాస్త్రజ్ఞులు క్రొత్త విషయాలు తెలుసుకోడానికి ప్రయత్నిస్తున్నారంటే హర్షించ వలసిందే. ఈ వాసన శాస్త్రానికి 'ఆస్మిక్స్' అని పేరు పెట్టారు.

-డా॥ ఆర్. ఎల్. ఎన్. శాస్త్రి



ఒంకెప్పుడూ ఈ మూసముఖాలు

అభాచంద్



అలసిపోయిన శరీరాలకి ఆటవిడుపు లాంటి ఓ ఆదివారం ఉదయం చిరాగ్గా అటు యిటూ తిరగసాగాడు సుబ్బరాజు. స్నేహితులమీద విసుక్కున్నాడు. ఎన్ని విధాలు ప్రయత్నించినా వాళ్ళు లేవలేదు.

'శంకరా! అభయంకరా! భక్తవ శంకరా! మేలుకో స్వామి! హోటలువాడు నీ రాకకోసం ఎదురుచూస్తున్నాడు. చాకలివాడు బట్టలు తెచ్చాడు. అప్పారావు అయిదు రూపాయలకోసం వచ్చాడు. తొందరగా లేచి వారికి విముక్తి కల్గించుస్వామి!' అని స్తోత్రం చేశాడు సుబ్బరాజు. యోగ నిద్రలో ఉన్న ఉమాశంకరునిలా నిశ్చలంగా అలాగే పడుకొన్నాడు శంకరం.

'గోపాలా! కరుణాలవాల! గోపికాలోల! యింక లే స్వామీ! కుంభకర్ణునితో పోటీ వంటికి అంత మంచిదిగాదు. యికనైనా మమ్మనుగ్రహించు దేవా!' అంటూ వినమ్రుడై నిలిచాడు.

గోపికా మానసచోరుడిలా ఓ ఫోజువేసి అటు తిరిగి పడుకున్నాడు గోపాలం.

తన ప్రార్థనలకు వాళ్ళు ప్రసన్నులు కాకపోవటంతో కుపితుడై ప్రక్కవాళ్ళకు వినబడకుండా వచ్చినంతవరకు యింగ్లీషులో తిట్టాడు సుబ్బరాజు.

అంత మాత్రానికే లొంగే ఘటాలు కావుగనుక వాళ్ళు అలాగే నిద్రపోసాగారు. యింకో పది కేకలవరకువేసి యింక లాభం లేదనుకొని ఓ టంబ్లర్‌తో నీళ్ళుతెచ్చి ముసుగులుతీసి వాళ్ళ మొహాలమీద జల్లాడు.

'ఏం గొడవరా సుబ్బా! తెల్లవారకముందే మొదలుపెట్టావ్!' అని గొణుక్కుంటూ, విసుక్కుంటూ లేచాడు శంకరం.

'తొమ్మిది గంటలయితే యింకా తెల్లవారలేదట్రా మీకు! కాస్త మొహం కడుక్కొని కాఫీ తాగటానిక్కూడ బద్ధకమేనట్రా?'

'ఏడిచావు లేవోయ్! యివ్వాళ ఏదో పీడకలవచ్చి లేచావుగాని ఆదివారం పూట ఎప్పుడైనా సూర్యోదయాన్ని చూసావురా నువ్వు?' ప్రక్కమీదనుంచి లేస్తూ ఘాటుగా అంటించాడు గోపాలం.

'యింతకీ నువ్వు అప్పుడే ఎందుకులేచి కూర్చున్నావ్?' పంజాయిషీ అడిగాడు శంకరం.

'హోరి మతిమరుపు సన్నాసులూ! యివ్వాళ

రాయ్ పిక్చరుకి వెళదామనుకున్నాం గదరా! శ్యామల కూడ వస్తానంది. రాత్రి అనుకొన్నది పొద్దునే మరచి పోతే మీరు సంసారం ఏమి చేస్తారురా?' మరచి పోకుండా ఉండటం సంసారం చేయటానికి ముఖ్యమైన క్వాలిఫికేషన్‌లా నొక్కి మాట్లాడాడు సుబ్బరాజు.

'నిజమేరోయ్! పదకొండుకేగా పిక్చరు మొదలు పెట్టేది! ఒరేయ్, సుబ్బా! మనమ్మల్ని కొంచెం ముందుగా లేపగూడదురా! నువ్వెప్పుడూ యింతేరా!' తప్పు సుబ్బరాజుదే అన్నట్టు అతని వంక చూశాడు గోపాలం...

'వోరి! కృతఘ్నుడా! అరగంట సేపు శ్రమపడి మిమ్మల్ని లేపితే కనీసం ఒక్క థాంక్స్ అయినా చెప్పకుండా నన్ను పొద్దున్నే యింతలేసి మాటలంటావురా? అసలు నీలాంటి వాడికి సహాయం చేయటం నాదే తప్పురా!' అంటూ అతని మీద విరుచుకు పడ్డాడు సుబ్బరాజు.

'ఒరేయ్! మీరు తీరిగ్గా తర్వాత పోట్లాడుకుందురుగాని, ప్రస్తుతానికి వాయిదావేసి, యివ్వాళ మనకి 'స్నాన యోగం' ఉందో, లేదో చూడండి. ఆలస్యం అయితే యింటర్వెల్‌కి కూడ చేరుకుంటామో లేదో!' హెచ్చరించాడు శంకరం.

ఆదివారం కావటం వల్ల ఉన్న ఒక్క బాత్‌రూమ్ ముందు చిన్న క్యూ ఏర్పడింది. 'ఆయిల్ బాత్' అంటూ ప్రతివాడు అరగంట తీసుకోవటంతో 'క్యూ' పెరిగి పెద్దదయింది.

అందువలన క్యూలో ముందున్నవాళ్లను యిన్‌ఫ్లుయన్స్ చేసి ఒకడు, బయట ఉన్న పంపుదగ్గర ఒకడు, నీళ్లపైకి తెచ్చుకొని ఒకడూ, ఎలాగైతేనేం ముగ్గురూ 'స్నానాలు చేసేం' అనిపించారు.

ఖరీదైన స్నోపైన, సువాసనగల పౌడరు పూసి, నాలుగుసార్లు తలదువ్వుకొని, పదిసార్లు అద్దంలో చూసుకొని ఎలాగో సంతృప్తిచెంది రూముకి తాళంవేసి బయలుదేరారు ముగ్గురూ.

టిఫిన్, కాఫీ తీసుకొని కోఠీ బస్‌స్టాపు చేరుకున్నారు. బస్సు ఎంతసేపటికి రాలేదు. వచ్చే సూచనలు కూడ లేవు. ఆ వేళ ఎందుకో జనం రద్దీగా ఉన్నారు.

'హైదరాబాదులో ఉద్యోగం దొరకటం కంటే యిల్లు దొరకటం కష్టం. యిల్లు దొరకటం కంటే బస్సు దొరకటం మరీ కష్టం' అని ఓ అనుభవజ్ఞుడు చెప్పిన విషయం వాళ్లు గుర్తుకు తెచ్చుకొని అట్టే బాధపడకుండా 'క్యూ'లో ఎండలో నిలబడి సిగరెట్లు తాగుతూ యింగ్లీషులో మాట్లాడుకో సాగారు.

కాస్సేపటికి సిగ్గుపడుతున్న పెళ్లికూతురిలా బస్సు నెమ్మదిగావచ్చి సగం 'క్యూ'ని లోపల వేసుకొని వెళ్లింది. త్రయం అలాగే నిలబడి ఉన్నారు ఏమి చేయలేక. వాళ్ల అదృష్టాన్ని పరీక్షిస్తున్నట్టుగా మరో 'డబుల్‌డెక్కరు' వచ్చింది. క్యూ చెల్లాచెదరయింది. చిన్నసైజుకుస్తీ పట్టి శంకరం, గోపాలం ఎక్కగలిగారు గాని సుబ్బరాజు ధైర్యం చేయలేక పోయాడు.

'ఓరేయ్ దిగిరండిరా! యింకో బస్సులో వెళదాం' అని కేకలు వేశాడుగాని బస్సు ఎక్కటానికి ప్రయత్నించలేదు. చేసేదిలేక వాళ్లిద్దరుగూడ బస్సుదిగి సుబ్బరాజుని చీవాట్లు పెట్టారు. అతని మొహం నయాపైసా అంత అయింది. అతను ఆ మూడ్‌లో ఉండగానే మరో బస్సు వచ్చింది. ముందు సుబ్బరాజు ఎక్కేలా చూచి తర్వాత వాళ్ళుకూడ ఎక్కారు.

* * *

కాకినాడలో పంచవర్ష ప్రణాళికలాంటి యింజనీరింగు విద్యను విజయవంతంగా ముగించి ఉద్యోగాన్వేషణార్థమై హైదరాబాదుమీద దండెత్తి విజయాన్ని పొందిన వాళ్లు వాళ్లుముగ్గురూ.

సన్నగా ఉండే సుబ్బరాజుకి 'భారత్' భారీ విద్యుత్ పరికరాల సంస్థలో ఉద్యోగం

డాక్టర్ కబుర్లు

వంకరపోయిన సెప్టమ్


ఎందరికో పంయి బాధ ఉందని డాక్టర్లు పరీక్ష చేసి చెపుతూ ఉంటారు. ఆపరేషను చేసుకోమని కూడా సలహా ఇస్తారు.

నిజానికి మనకి రెండు ముక్కులు! ఒకటి ఎడమ వంయిపు. రెండవది కుడి వంయిపు. వీటి మధ్య ఒక రకమయిన 'గోడ' ఉంటుంది. దీనినే 'సెప్టమ్' అంటారు. ఇది కొంత ఎముక, కొంత కార్టిలేజి కలిసి ఉంటుంది. (కొనభాగంలో కార్టిలేజి ఎక్కువ.)

ఇది నేరుగా ఉండాలి. కాని, ఎన్నో కారణాల వల్ల—దెబ్బల వల్లా కావచ్చు!– ఇది పక్కకి వంగినా వంగచ్చు. బాగా పక్కకి వంగితే ఊపిరి తియ్యటం కష్టం అవుతుంది.

కొన్ని సమయాలలో వంకర బదులు 'గోడ'కి ఒక వంయిపు భాగం మందం కావచ్చు. అప్పుడూ శ్వాస కష్టమే! ఈ దళసరితనాన్ని తీసినప్పుడు ఆ శస్త్రచికిత్సని 'సబ్ మ్యూకస్ రిసెక్షన్' అంటారు.

వంకర అధికంగా లేకపోతే



పెద్ద ఇబ్బంది ఉండక పోవచ్చు. అటువంటప్పుడు ఆపరేషన్ చెయ్యక పోయినా ఫరవాలేదు. ప్రమాదం ఏమీ ఉండదు!

హెచ్. ఎల్. హార్విన్‌సోన్

(కాపీరయిటు)

రికింది. పొద్దున్నే లేచి అన్ని కార్య క్రమాలు ముగించుకుని ఎవరూ లేవక ముందే ఆఫీసు బస్సుకోసం పరిగెత్తటం అతని దినచర్య. ఆఫీసులో వర్కుకూడ 'హెవీ'గా ఉండటంవల్ల సాయంత్రం నీరసంగా రూముకి జేరేవాడు. అతను తక్కువ మాట్లాడుతాడు. ఎక్కువ వింటాడు. ఆడపిల్లలాగ సున్నితమైన మనస్తత్వం గలవాడు.

శంకరం మూడు నయాపైసల బిళ్లలాగ భారీగా కన్పించినా సరళమైన హృదయం కలవాడు. సన్నపడటానికి ఏవో బిస్కట్లు కూడ తిన్నాడు. కాని ఫలితం కన్పించలేదు. అతను పి. డబ్ల్యు. డి. లో పని చేస్తున్నాడు. ముగ్గురిలో కొంచెం పెద్ద మనిషిలా చెలామణి అవుతుంటాడు.

గోపాలంది చక్కటి వర్ఛస్సు. అందంగా, ఆనందంగా ఉంటాడు. వీలైనప్పుడల్లా చేతిలో ట్రాన్సిస్టరు పట్టుకు తిరుగుతుంటాడు. సినిమాలకు ఫంక్షన్సుకు ఎక్కువగా వెళ్తుంటాడు అతను యేదో ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నాడు.

ప్రతి నెలా నాలుగువందల చిల్లరకు జేబులో వేసుకుంటున్నారు కనుక హైదరాబాదులో ధరలు ధరను విడిచి ఆకాశం అంటుతున్నా వాళ్లకు బాధనిపించలేదు.

*   *   *

వోరోజు పొద్దున్నే వెరండామీద పేపరు చదువుతూన్న సుబ్బరాజు వో పొలికేక వేశాడు.

ఒక పువ్వా ...

పేపరులో మంచి ఉద్యోగం కోసం ఎడ్వర్టైజ్‌మెంటు పడినా, లేక ఏదైనా మంచి సినిమా ఉన్నా అలా కేకే యటం అతనికి అలవాటు. అందువలన మిగతా యిద్దరు పట్టించుకోలేదు. కాని సుబ్బరాజు మరో రెండుకేకలు సీరియస్‌గా వేసేసరికి ఏదో విశేషం ఉందని పైకి వెళ్లారు.

సుబ్బరాజు తదేకంగా చూస్తున్నాడు. పేపరువంక కాదు ఎదురుగాఉన్న మేడవైపు.

వాళ్లిద్దరుకూడ అటు చూశారు. కాని చెప్పుకోతగ్గదేమి కన్పించలేదు.

'ఎందుకురా! అలా గావుకేకలు పెడతావ్? నవల మంచి సస్పెన్స్‌లో విడిచి వచ్చాను' కోపంగా ప్రశ్నించాడు గోపాలం.

'అసలింతకూ సంగతేమిటో చెప్పవేరా సన్నాసీ! అవతల నాకు బోలెడు పని ఉంది'

చిరాగ్గా అన్నాడు శంకరం.

'అంత తొందరపడితే ఎలారా అబ్బాయిలూ! కొంచెం వోపికపట్టండి. అసలేం జరిగిందంటే అలవాటు ప్రకారం నేను నుంచొని పేపరు చూస్తున్నాను. అంతలో ఏదో చప్పుడయితే చూద్దును గదా! ఆ మేడమీద వో మెరుపు మెరిసింది' నాకళ్లు చెదిరాయి. ఒళ్లు ఝల్లుమంది. మనసు తల్లడిల్లింది' అంటూ చెప్పుకుపోబోయాడు సుబ్బరాజు.

'మా ఖర్మ కాలింది. వెధవ సస్పెన్సు నువ్వునూ! అందుకే డిటెక్టివ్ నవలలు చదవొద్దురా అని చెబుతూంట. యింతకీ అసలు విషయం చెప్పక యీ ఉపోద్ఘాతం అంతా ఏమిట్రా' అంటూ విరుచుకు పడ్డాడు శంకరం.

'ఓరి సన్నాసులూ! లెక్కలు చేసి చేసి మీ మెదడులు మొద్దుబారాయిరా! లేకపోతే యిదేమన్నా షైలాక్ చేసిన ధీరవ్ అర్థగా గబ గబా అప్పచెప్పటానికి. యిది వో అనుభవంరా! తీయని అనుభవం. 'పొయటిక్' గా చెప్పాలి గాని 'ప్రో' లో చదివేయ గూడదు.'

సరే ఆలోచించుకొని 'పొయటిక్'గానో 'డిప్లమాటిక్' గానో రేపు చెబుదువుగాని లే మేము ప్రస్తుతానికి సెలవు తీసుకుంటాం' అంటూ అడుగు ముందుకు వేయబోయాడు గోపాలం.

కాని అడుగు ముందుకు పడలేదు. ఓ కిల కిలా రావం వాళ్ల చేతలకి, మాటలకి ఫుల్‌స్టాపు పెట్టింది.


సుబ్బరాజు మాటల్లో నిజం దాక్కున్నట్టు అనిపించింది వారికి. బొమ్మల్లాగా నిలబడ్డ వాళ్లను చూసి సిగ్గుపడి లోపలకు పోయింది ఆ కిలకిలా రావం.

కాస్సేపటికి తేరుకున్నారు ముగ్గురూ. ఎప్పుడూ లేనిది ఆ మేడలో అంతటి సౌందర్యవతి ఎలా ప్రత్యక్షమైనదా అని ఆశ్చర్యపడ్డారు.

'ఏరా సుబ్బా ఎవర్రా ఆ మెరుపుతీగ? ఏం చేస్తోంది? ఎప్పట్నించి యిక్కడ ఉంటోంది? పేపరువంకతో నీవు పైకి వచ్చి చేసే నిర్వాకం యిదా? యిన్నాళ్ల నుంచి మాకు తెలియకుండానే గ్రంథం నడుపుతున్నావుగా!'

అసూయ ధ్వనించే కంఠంతో అన్నాడు గోపాలం.

'ఓరేయ్! ఆవిడేమన్నా మా మేనమామ కూతురా! మా ఊరు అమ్మాయా! యీ వివరాలన్నీ నాకు తెలియడానికి ... అయినా నాకూ యివ్వాళే కన్పించింది. వెంటనే మిమ్మల్ని పిలిచాను. అసలు విషయం తెల్సుకోకుండానే నేనేదో అంతా స్వంతం చేసుకున్నట్టు మాట్లాడుతావేరా!' అంటూ విరుచుకుపడ్డాడు సుబ్బ



రాజా.

'కోప్పడకురా సుబ్బా ! గోపు ఏదో సరదాగా అన్నాడు. అంతమాత్రానికే దూర్వాసుడి వారసుడిలా మండిపోతావేరా ?' సముదాయిస్తూ అన్నాడు శంకరం.

గోపాలం ఏదో అనబోయాడు. ఆమె మళ్లీ సీసులోకి రావటంతో ముగ్గురూ చేతలుడిగి అటు చూడసాగారు.

ఆమెకు పద్దెనిమిదేళ్లుంటాయి. సన్నగా, నాజూగ్గా ఉంది. ఎర్రటి ఛాయ ఏ అలంకరణ లేకుండానే అందంగా ఉంది. ముఖంలో ఏదో అలసట కన్పిస్తూంది.

బక్కెట్‌లో బట్టలు తీసుకొచ్చి ఆరవేస్తూంది.

'నళినీ ! యిలారా అమ్మా ఒక్కసారి' అని లోపలనుంచి కేక రావటంతో ఆమె గబ గబా వెళ్లిపోయింది.

'నళిని' నామాన్ని జపించసాగారు ముగ్గురూ. నళిని మళ్లీ బయటకు రాలేదు.

నిరీక్షించి నిరీక్షించి క్రిందికి దిగి వచ్చేశారు ముగ్గురూ.

ఇదివరకు రూముకి ఆలస్యంగా వచ్చే గోపాలంకూడ యీ మధ్య తొందరగా రావటం మొదలెట్టాడు. సాయంత్రం అవటంతో చక్కగా మేకప్ చేసుకొని చల్లగాలి కోసం అన్నట్టుగా మేడపైకి చేరేవారా ముగ్గురూ. చుట్టుప్రక్కల వీళ్లను గమనించే అవకాశం ఎవ్వరికి లేదుగనుక నిర్భయంగా సంచరించేవాళ్లు.

నళిని బయటకు వచ్చినప్పుడు సుబ్బరాజు పాటలు పాడేవాడు. గోపాలం యింగ్లీషులో మాట్లాడేవాడు. శంకరం తదేకంగా చూసేవాడు.

వాళ్లు తమ ప్రేమని ఎన్నో విధాల వ్యక్తపరచేవారు. కాని వన్‌వే ట్రాఫిక్‌లా అటునుంచి ఎలాంటి రెస్పాన్స్ రాలేదు. నెగటివ్‌గా కూడా రాలేదు గనుక వాళ్లు నిరుత్సాహ పడకుండా తమ శాయశక్తులా ప్రయత్నించేవారు.

*   *   *

ఒకరోజు సుబ్బరాజు ఆలస్యంగా బయలుదేరడం వల్ల ఆఫీసుబస్సు మిస్సయ్యాడు. యిదివరకటిలా బాధపడకుండా రూముకి తిరిగొచ్చి బట్టలు మార్చుకొని పైకి వెళ్లాడు.

అప్పటికే యిద్దరూ డ్యూటీలో ఉన్నారు. అతనిని చూసి విషయం తెల్సుకొని 'వీడు రోజుల్లా యిక్కడే మకాం వేస్తాడు కాబోలున'ని భయపడ్డారు. కాని ఆ పడటం సుబ్బరాజు గమనించకపోవటంవల్ల హాయిగా పాట పాడసాగేడు. ఆ ఉత్సాహంలో రాగం కొంచెం ఉన్నతస్థాయి జేరుకునే సరికి క్రిందవాళ్లు హడావిడిగా పైకి వచ్చారు.

'చెంచీ...ఏమయింది! యిప్పటివరకు బాగానే ఉన్నారుగా! ఏదైనా టెలిగ్రాం వచ్చిందా?' అంటూ పరామర్శించారు.

సుబ్బరాజు దిక్కుమొగం వేశాడు. సాధన చేయకపోయినా ఏదో సరదాగా పాడాడుగాని, రాగం రోదనలా ఉంటుందని అనుకున్నాడా! యింకా నయం! ఈ గోలకు నళిని బయటకురాలేదు.

'ఏమిలేదు లెండి వాళ్ళ ఆఫీసులో ఏదో నాటకం ఉంటే మావాడు రిహార్సల్ వేసుకుంటున్నాడు. అంతే' అంటూ సర్ది చెప్పాడు శంకరం. నళిని ఎక్కడ చూస్తుందో అని భయపడుతూ.

'ఓ, అదా! సారీ! మిమ్మల్ని అనవసరంగా డిస్టర్బ్ చేశాం' అని నొచ్చుకుంటూ వెళ్ళిపోయారు వాళ్ళు.

శంకరానికి వేవది కృతజ్ఞతలు చెప్పుకున్నాడు సుబ్బరాజు. అంతగాదు బహిరంగంగా ఎప్పుడు పాడగూడదని నిర్ణయించుకున్నాడు.

కాని యిదంతా నళిని గమనించినట్లు వాళ్ళకు తెలియదు.

* * *

ఆరోజు విజయదశమి. ఉదయం కార్యక్రమాలన్నీ ముగించుకొని యథాప్రకారంగా

ఒక హవ్వా…

పైకి చేరారు ముగ్గురూ.

తలంటుకొనివచ్చి కురులు ఆరబెట్టుకుంటోంది నళిని. ఆ భంగిమలో ఆమె సొగసు ద్విగుణీకృతమైంది.


సుబ్బరాజుకి ఏదో పద్యం గుర్తుకొచ్చిందిగాని ధైర్యం చేయలేకపోయాడు.

'మామూలుగా 'లవ్ ఎట్ ఫస్ట్ సైట్' అంటే నాకు నమ్మకం లేదుగాని నళినిని చూచిన తర్వాత ఆ విషయం నిజమనిపిస్తోందిరా' అంటూ సంభాషణ ప్రారంభించాడు గోపాలం నళిని వంకచూస్తూ.

'అవునురా! యిలాంటి సౌందర్యవతులు జీవితంలో ఎప్పుడోగాని తటస్థపడరురా! వాళ్ళకోసం ఏ త్యాగమైనా నిస్సంకోచంగా చేయవచ్చురా!' అందుకున్నాడు సుబ్బరాజు.

'స్త్రీలో ఎంతో బలీయమైన ఆకర్షణ ఉందిరా! లేకపోతే వో స్త్రీకోసం ఎడ్వర్డు రాజు రాజ్యాన్ని పరిత్యజిస్తాడురా!' అన్నాడు శంకరం.

'రాజ్యమేం ఖర్మ! జీవితాన్ని త్యాగం చేసినవాళ్ళు చరిత్రలో ఎంతోమంది ఉన్నారురా!' సమర్థిస్తూ అన్నాడు గోపాలం.



'ఓ స్త్రీ సాహచర్యం కోసం ట్రోజన్ వార్ జరిగిందిరా' వేరే పాయింటు అందుకున్నాడు సుబ్బరాజు.

'నళిని లాంటి స్త్రీ కోసం ప్రపంచ యుద్ధం జరిగినా నేను బాధపడను' దృఢంగా అన్నాడు శంకరం.

వాళ్ళ మాటలు యింకా ఎంత దూరం పోయేవో మోహన్‌రావు చౌదరి రావటంతో ఆగి పోయాయి.

మోహన్‌రావు వాళ్ళ ప్రక్క రూములో ఉంటున్నాడు. యం. బి. బి. యస్. పూర్తి అయి హౌస్ సర్జన్‌గా పని చేస్తున్నాడు. అందంగా, ఆకర్షణీయంగా ఉంటాడు. వెనకాన నా అన్న వాళ్ళెవరూ లేరు.

అతనూ బ్రహ్మచారి. తన గొడవేదో గాని యితరుల సంగతి పట్టించుకోడు.

ఆ సమయంలో అతని రాక వాళ్ళకు చిరాకు కల్గించింది. వాళ్ళు స్వేచ్ఛగా ఏమీ మాట్లాడుకోవటానికి వీలులేక పోయింది. అదివరకు రెండు మూడుసార్లు అతను అలాగే వచ్చి వాళ్ళకు బాధ కల్గించాడు.

తమకు నళినికి మధ్య విలనులా ఉన్నాడని మనస్సులో తిట్టుకున్నారు. మోహన్‌రావు కాస్సేపు ఉండి వెళ్ళిపోయాడు. ఎవరో ఫ్రెండ్స్ రావటంతో వాళ్ళుకూడా క్రిందికి వెళ్ళారు.

* * *

పెలవు రోజున ఒక పెద్దమనిషి వాళ్ళ రూములోకి ప్రవేశించాడు. ఏభయ్యేళ్ళుంటాయి. సాధారణ వేషం. మధ్య తరగతి కుటుంబీకుడులా ఉన్నాడు. ఆయన ఎందుకు వచ్చాడో వాళ్ళకు తెలియలేదు. బహుశా ప్రక్క రూము వాళ్ళకోసం వచ్చాడేమో అనుకున్నారు.

'ఎవరు కావాలండీ?' వినయంగా అడిగాడు శంకరం.

'సుబ్బరాజు ఎవరు?' గంభీరంగా అడిగాడు ఆయన. సుబ్బరాజు ఆశ్చర్యంగా ఆయన వంక చూశాడు. కాని ఆయన ఎవరైనది గుర్తు రాలేదు.

'నాపేరు రాజారావు' అని నిదానంగా వాళ్ళవంక చూశాడు ఆయన.

'ఏదో ఒకరావులే! యింతకీ అసలు పని ఏమిటో చెప్పడేం ముసలాడు' మనస్సులో గట్టిగా విసుక్కున్నాడు సుబ్బరాజు.

'నళిని మా అమ్మాయి తోపీగా ...ప్పాడు ముసలాయన. ఆటంబాంబు పడింది. అది సుబ్బరాజు మనస్సులో పడటం వలన ఎలాంటి విధ్వంసం జరుగలేదు. కాని అతను చలించి పోయాడు.

యింకేముంది. తన ప్రేమలేఖ బయట పెడతాడు. తను ఒప్పుకోకపోతే బ్లాక్ మెయిల్ చేస్తాడు. తను పెళ్లికి ఒప్పుకునే వరకు ఏదైనా చేస్తాడు.

మిగతా యిద్దరిలో కూడా సంచలనం కలిగింది.

ముసలాయన అవేమీ గమనించకుండా చెప్పుకు పోయాడు.

'నా పేరు రాజారావు నాయుడు. నాకు నళిని ఒక్కతే అమ్మాయి. బి. ఏ. ప్యాసయింది. పెళ్లి చేయాలని ప్రయత్నిస్తున్నాను. కాని కట్నం యివ్వుకోలేను. అదిగాక దేముడు ఆమెను చిన్న చూపు చూసాడు. ఆమె మూగది. అందువలన మంచి సంబంధం దొరకలేదు. నేను సాధారణంగా యిక్కడ ఉండను. పనుల మీద అటు యిటూ తిరుగుతూంటాను. నిన్ననే వచ్చాను. సుబ్బరాజు మా అమ్మాయికి రాసిన ఉత్తరం చదివాను. అందులో నళినిని తాను ప్రేమిస్తున్నానని ఆమెకోసం ఏ త్యాగమైనా చేస్తానని యింకా ఏవేవో రాశాడు. వేరే ఏ త్యాగం చేయనక్కరలేదు. మా అమ్మాయిని పెళ్లి చేసుకొంటే చాలు. నాకు కులగోత్రాల పట్టింపులేదు.'

'ఏమంటావ్' అన్నట్టు సుబ్బరాజు వంక చూశాడు ముసలాయన.

సుబ్బరాజు నీళ్లు నమల సాగాడు.

'నాకేమీ అభ్యంతరం లేదు. కాని...' అంటూ నసిగాడు.

'ఏమిటి నీ సందేహం చెప్పు!' ఉత్కంఠతో అడిగాడు ముసలాయన.

'ఏమీ లేదు. వాళ్లమ్మాయిని పెళ్లి చేసుకుంటే నన్ను ఫారిన్ పంపి చదివిస్తానన్నాడు మా మేనమామ. అదిగాక నో అంబాసిడర్ కారు, అవీ యిస్తానన్నాడు. మీరు కూడా అందుకు ఒప్పుకుంటే నేను సిద్ధమే' నెమ్మదిగా బయటపెట్టాడు సుబ్బరాజు.

'చాలు, చాలు నీ కోర్కెలు మేము తీర్చనక్కరలేదు. నీవు మా అమ్మాయిని పెళ్లిచేసుకోనక్కరలేదు. సరే, శంకరం ఎవరు?'

'నేను' అంటూ భయంగా ముందుకు వచ్చాడు.

'నువ్వుకూడ మా అమ్మాయికి ఉత్తరం రాశావు కదూ?'

'అవును !' నెమ్మదిగా సమాధానమిచ్చాడు శంకరం.

'మా నళినిని పెళ్లిచేసుకోవటం నీకిష్ట

మేనా?' లేక నీకు కూడా ఫారిన్ ఛాన్సు వగైరా కావాలా?'

'అబ్బే! నా కలాంటిదేమీ అక్కరలేదు. కులగోత్రాలతో నిమిత్తంలేదు.'

'అయితే పెళ్ళికి ఒప్పుకున్నట్టేనా?'

'లేదు. మూగపిల్లని పెళ్ళిచేసుకొని నేను జీవితాంతం బాధపడలేను.

'మరి అలాంటివాడివి ఉత్తరం ఎందుకు రాశావు?' తలవంచుకు కూర్చు న్నాడు శంకరం.

'ఊ! గోపాలం నువ్వేగా?' మూలకు ఒదిగి నుంచున్న అతని వంకచూస్తూ ప్రశ్నించాడు.

'అవునండీ.'

'నీ విషయం ఏమిటి? ఉత్తరంలో రాసినట్టుగా మా అమ్మాయిని పెళ్ళి చేసుకుంటావా?'

'కట్నం యివ్వకపోయినా, మూగ పిల్ల యినా నాకు ఫర్వాలేదు. కులం వేరయినా నా కిష్టమే'

శంకరం, సుబ్బరాజు నోళ్ళు తెరచు కొని చూస్తున్నారు.

ముసలాయన కుతూహలంగా ముందుకు వంగాడు.

'కాని నా తల్లిదండ్రులు వేరే కులంలో అమ్మాయిని పెళ్ళి చేసుకుంటానంటే భరించలేరు వాళ్ళకి వంశప్రతిష్ఠ ముఖ్యం. యీ పెళ్ళి చేసుకొని ముసలితనంలో వాళ్ళకు బాధ కల్గించలేను'

ముసలాయన ఉగ్రుడయ్యాడు.

'మరీ ఏమీ తెల్సుకోకుండా ప్రేమించామని, పెళ్ళి చేసుకుంటామని ప్రేమలేఖలు ఎందుకు రాశారు? యిన్ని కోర్కెలు, అడ్డంకులు ఉన్నవాళ్ళు అంత ధైర్యంగా ఎందుకు ముందుకు వచ్చారు. ఆడపిల్లల జీవితంతో, ఆటలాడదామనుకున్నారా? అదే మీ చెల్లెళ్ళకు జరిగితే మీరు సహించ గలరా?

'యిలాంటి పిచ్చి పిచ్చి వేషాలు వేయ కుండా యికనైనా బుద్ధిగా ఉండండి' అంటూ గట్టిగా అరిచాడు ఆయన.

ముగ్గురు తలలు వంచుకొని కూర్చు న్నారు. వాళ్ళ మొహాల్లో, కళా, కాంతీ లేవు.

వాళ్ళ వంక తీక్షణంగా చూస్తూ బయటికి నడిచాడు ఆయన.

అంతలో ప్రక్క రూము మోహనరావు ఎదురుగా వచ్చి ఏదో కాగితం యిచ్చాడు.

'ఏమిటిది?' విసుగ్గా ప్రశ్నించాడు ఆయన.

'ప్రేమ లేఖ, మీకు కాదు మీ అమ్మాయికి.'

'ఎంత ధైర్యం నీకు. నా కూతురికి ప్రేమలేఖ రాసి నా చేతికిస్తావా?'

'అవునండీ! మీ అమ్మాయికి ప్రేమ లేఖ రాసిన వాళ్ళను మీరు యింటర్వ్యూ చేస్తున్నారని తెలిసి యిలా చేశాను. మీరు మరోలా భావించకండి!'

'అయితే మా అమ్మాయిని గురించి నీకంతా తెలుసా?'

'అంతా విన్నానండి'

'అయితే మా నళినిని మారేజ్ చేసు కుంటావా?'

అతని ముఖం ప్రసన్నంగా మారింది. 'ఓ నిరభ్యంతరంగా;'

ముగ్గురూ ఆశ్చర్యంతో స్థాణువుల్లా నిలబడిపోయారు.

మోహనరావు ఆ సంబంధం ఎందుకు ఒప్పుకున్నాడో వాళ్ళకు అర్థం కాలేదు. అతని మూర్ఖతకు వాళ్ళు నవ్వుకున్నారు

'సరే, అయితే ఒకసారి మా యింటికి రా' అని మోహనరావు భుజం తట్టుతూ వెళ్ళిపోయాడు ముసలాయన.

* * *

నళిని తీయని మాటలు వింటూ, ఆమెతో పాటు కారులో జోరుగా తిరుగుతున్న మోహనరావుని చూశాక అతని అదృష్టా నికి ఈర్ష్యపడుతూ తమ అవివేకానికి చింతిస్తూ—మీరు చూసిన అమ్మాయిని పెళ్ళిచేసుకుంటామంటూ విడివిడిగా ముగ్గురూ తల్లిదండ్రులకి ఉత్తరాలు రాసేశారు!



'నడమంత్రపుసిరి'లో విజయనిర్మల

చిత్రసమీక్ష :

నడమంత్రపుసిరి

కథ ననుసరించి పాత్రపోషణ జరిగిన తెలుగు చిత్రాలు చాల తక్కువ. అందులో నవజ్యోతివారి 'నడమంత్రపు సిరి' ఒకటి.

భూషయ్య అనే హోటలు ఆసామీకి లాటరీలో తొమ్మిదిలక్షలు వస్తాయి. అంతవరకు దరిద్రాన్ని అనుభవించిన అతనికి ఒక్కసారిగా అంత డబ్బు వచ్చేసరికి కళ్ళు నెత్తికెక్కాయి డబ్బు మదానికితోడు జోగయ్య మాయాజాలంలో చిక్కుకుంటాడు. కామినీదేవి కామంలో మంచి, మమకలికి దూరమైపోతాడు. అతని కళ్ళు తెరుచుకునేసరికి కథ సాంతం పూర్తయి చిత్రం ఆనందంగా ముగుస్తుంది.

భూషయ్య పాత్రలో నాగభూషణం నటన చిత్రానికి శిరోమాణిక్యం. అతనితోనే చిత్రానికి రాణింపువచ్చింది ముఖ్యంగా క్లయిమాక్సు సీనులో సాటిలేని నటన ప్రదర్శించాడు. విజయనిర్మల మనోహరమైన నటన చిత్రానికి వన్నెకూర్చింది. సూర్యకాంతం సరికొత్తపాత్ర ప్రేక్షకుల్ని బాగా ఆకర్షిస్తుంది. రాజనాల పాత్ర ఆదిలో వినోదాన్ని బాగా అందించగల్గింది. ఈ పాత్రలో రాజనాలను చూడడానికి ప్రేక్షకులు ఉవ్విళ్ళూరుతారు.

హరనాథ్ పాత్రోచితమైన నటన, రాజ్‌బాబు హాస్యం చిత్రానికి మెరుగులు పెట్టాయి. సత్యనారాయణ, సీతారాం, మాలతి, అనూరాధ, కృష్ణమోహన్, ఉదయచంద్రిక మొదలైనవారు తదితర ముఖ్య పాత్రలని పోషించారు.

తాతినేని ప్రకాశరావు సంగీతం పాటల నిండా ఇంపుగా వుంది. నేపథ్య సంగీతం సహితం మధురంగావుండి చిత్రీకరణకి జీవం పోసింది. తాతినేని రామారావు దర్శకత్వంలో వినోద భరితమైన కథ ఉత్సాహంగా చిత్రీకరించ బడింది.

వందనం, సాంబశివరావులు నిర్మించిన 'నడమంత్రపు సిరి'తో ఆబాల గోపాలమూ సరదాగా కాలక్షేపం చేస్తారు.

—సికరాజు

సినిమా

ప్రతిమా ఫిలింస్ నిర్మిస్తున్న మొదటి చిత్రానికి 'నేనే మొనగాణ్ణి' అని పేరు పెట్టారు. ఇందులో రామారావు దుష్టులను శిక్షించి, న్యాయాన్ని రక్షిస్తాడు. న్యాయ పరిపాలనలో తండ్రినికూడ లక్ష్యపెట్టక తన కర్తవ్యాన్ని నిర్వర్తించి 'మొనగాడు' అనిపించుకుంటాడు; తప్పుచెయ్యని దండనకు తలవొగ్గను అని పోలీసు అధికారినే ఢీకొని నిజానిజాలను బట్టబయలు చేస్తాడు. ఈ పాత్రను రామారావు అద్వితీయంగా నటించారు. మీ కళ్ళకు కొత్త విందును కల్గించేందుకు మీనాక్షిసుందరి షీలా నాయికగా ఈ చిత్రంలో నటిస్తుంది. శ్రీ లాల్ షీలా సౌందర్యాన్ని శ్రీ కె. ఎస్. ప్రసాద్ సహకారంతో వివిధ కోణాల్లో మీకు అత్యంత మనోహరంగా చూపించారు శ్రీ కోటేశ్వరరావు సహనిర్మాతగా రూపొందించబడిన 'నేనే మొనగాణ్ణి' చిత్రంలో రాజనాల, ధూళిపాళ, జయకృష్ణ, ఆనందమోహన్ ముఖ్యపాత్రలను ధరిస్తున్నారు. మీరు కడుపుబ్బ నవ్వడానికి రాజబాబు, సంధ్యారాణిలు చేసిన హాస్యం, మీ మనస్సు రససిద్ధి పొందడానికి గీతాంజలి, జ్యోతిలక్ష్మి చేసిన నృత్యం యెలా అమరిందో తెల్పాల్సింది మీరే.

అడవిగాచిన వెన్నెల

దేవిక, గుమ్మడి భార్యాభర్తలు; గుమ్మడి వద్ద శిష్యరికం చేస్తాడు శోభన్‌బాబు; దేవిక నవయౌవనంతో తొణికిసలాడుతూ వుంది. ఆమె వయస్సు అడవిగాచిన వెన్నెల అయితే యెలా? వయస్సులో వున్న ఆమె మనస్సులో పరిపరి భావాలు; వెతకపోయిన తీగ కాళ్ళకు తగిలినట్లు ఆమె మనస్సును అలరించేందుకు శోభన్ సాక్షాత్కరిస్తాడు. గుమ్మడిలేని సమయాల్లో ఒకర్నొకరు ప్రేమ వీక్షణాలతో ఆకర్షించుకుంటూ వుంటారు. వీరి ప్రేమ ఫలిస్తుందా? ఈ ప్రేమ రహస్యం బయట పడ్తుందా? వీరి ప్రణయాన్ని గుమ్మడి సహిస్తాడా? అన్ని ప్రశ్నలకు సమాధానం 'తారశశాంకం' చిత్రం. మానాపురం అప్పారావు దర్శకత్వంలో నవరస భరితంగా తయారయిన ఒకా



'బంగారు సంకెళ్లు'లో జమున, ప్రభాకరరెడ్డి

చిత్రానికి టి. వి. రాజు సమకూర్చిన ప్రతిపాట మన నోటివెంట కనీసం పది సార్లయినా వల్లించే రీతిగా వుంది. ప్రతి సీటును సత్యనారాయణ తన కెమెరాతో సీటుగా తీసాడు. ఈ చిత్రాన్ని రామకృష్ణా

సినిమా

పిక్చర్స్ నవంబర్‌లో మీ ముందు పెట్టాలను కుంటున్నారు.

* * *



'దేవుడిచ్చిన భర్త'లో జయంతి కాంతారావు

'చింతకాపురం' చిత్రం వచ్చేసరికి మీ కడుపులో కాస్త ఖాళీ వుంచండి. ఎందుకని అడగరేం? ఇంకెందుకు, కడుపుబ్బ నవ్వడానికే. భమిడిపాటి హాస్యరచన, అబ్బి చిత్రాన్ని నడిపించిన నడక, నటీనటులు అగుపర్చిన హావభావ ప్రదర్శన, వేణు విన్పించిన గానసుధాగమనం మిమ్మల్ని నవ్వుల్లో ముంచెత్తుతుంది. చిత్రంలోని ముఖ్యపాత్రలను కృష్ణ, కాంచన ప్రభాకర రెడ్డి, నాగభూషణం విజయలలిత, పద్మనాభం, గీతాంజలి పోషించారు. పద్మశ్రీ సంస్థ ద్వారా వెలువడే యీ సంపూర్ణ హాస్య చిత్రాన్ని శ్రీ వి. వెంక టేశ్వర్లు నిర్మించారు. ఈ చిత్రాన్ని శ్రీ ఫిలింస్ విడుదల చేస్తారు.

మెరీనాలో ప్రణయ ఘట్టం

మండుటెండలో చిత్రనిర్మాణసంస్థలను ప్రదక్షిణం చేసిన నాకు విశ్రాంతి అవసరం అనిపించింది. చల్లగాలి పీల్చడానికై మెరీనా బీచ్‌కి వెళ్లాను. నా అదృష్టం! అక్కడకివెళ్లినా షూటింగు నాకు తప్పలేదు. ప్రముఖ హాస్యనటుడు పద్మనాభం గీతాంజలితో సరసాలాడుతూ, ఆటపాటలతో మెరీనాను ప్రేమమయం చేసేసాడు. పద్మనాభం, గీతాంజలి యేం పాడారో నేను వింటె ఎలా చెప్పండి? మీరూ కాస్త తెల్సుకుంటే మంచిది అని భావించి యీ క్రింద వ్రాస్తున్నాను.

పద్మనాభం: ఎగిరెగిరి పడుతోంది వయసు తెరచాపల్లె వూగింది మనసు ఊసులాడాలనీ; మోజుతీరాలనీ రావమ్మా, చిలకమ్మా—అంటూ తన ముద్దుల మురిపెమయిన గీతాంజలిని పిలుస్తాడు. గీతాంజలి పూరకవుంటే యెలా? ఆమె యేం చేసిందో తెలుసా? పద్మనాభాన్ని తన పాటతో కవ్వించింది.

గీతాంజలి: ముచ్చటయిన యిచ్చాకాల వల ఏశావు, ఆ వుచ్చులో నన్ను నువ్వు పడదోశావు రావయ్యా, మావయ్యా—అంటూ సాగదీసింది. ఈ ప్రణయఘట్టం సూర్య చిత్ర నిర్మిస్తున్న 'పెళ్లిరోజు' లోనిది. రాజశ్రీ వ్రాసిన యీ పాటకు శ్రీ రామశాస్త్రి ట్యూను చేసారు. జానకి, పి. బి. శ్రీనివాస్ పాడారు. శ్రీ అత్యం సోమేశ్వరరావు సమర్పించే యీ చిత్రాన్ని శ్రీ రావు నాగేశ్వరరావులు నిర్మించారు. జమున, హరనాథ్, పద్మనాభం, గీతాంజలి, రేలంగి ముఖ్యపాత్రలను ధరించిన యీ చిత్ర

జయదశమినాటికి మీకు దర్శన మివ్వగల దని వూహించబడుతుంది.

మనం జీవిస్తున్న యీ ప్రపంచం వింతయినది, విచిత్రమైనది. ఈ లోకంలో విభిన్న మనస్తత్వాలుగల వ్యక్తులు వింతచర్య లనుచేసే విచిత్రజీవులు అనేకులు వున్నారు. నేటి సంఘంలో నీతికి, న్యాయానికి స్థానం తక్కువ. ఇప్పుడుకూడ మంచివారు కొంత మందయినా వుండడం వల్లనే భూమి ప్రబద్దలుగాకుండా వుంది. పసిపాపలు దైవ సమానులు అని నిరూపించే చక్కటిపాటను ప్రసాద్ ఆర్ట్సుకుగాను శ్రీశ్రీ వ్రాసారు. శ్రీ విశ్వనాథం కూర్చిన కర్ణపేయమయిన బాణికి పిఠాపురం నాగేశ్వరరావు తన మధురకంఠాన్ని జతపర్చాడు. శ్రీశ్రీ యేం వ్రాసారో తెల్సుకోవాలని వుంటే కాస్త వివరిస్తాను.

అలాగ చూడు, ఇలాగ చూడు
బలేమంచి కొంతమ్మా
కులాసాల యీ లోకంలో మన
బతుకే ఒక వింతమ్మా—అనేది పాట.

ఆత్మహత్య చేసుకోదలచిన చలంను ప్రాణాపాయంనుండి బేబి రోజారమణి తప్పిస్తుంది. ఆ ముద్దులపాపను తన భుజాలపై వేసుకొని యీ లోకం పోకడను వివరిస్తాడు. ఈ సన్నివేశం ప్రసాద్ ఆర్ట్సు 'బంగారు మనసులు' విడుదలయినప్పుడు పాటయొక్క ప్రాముఖ్యత మీకు అర్థమవౌతుంది. శ్రీ కె. బాలచందర్ దర్శకత్వంలో తయారైన 'బంగారు మనసులు'లో గుమ్మడి, శోభన్‌బాబు, చలం, ఎస్వరలక్ష్మి, రాజశ్రీ, రోజారమణి ప్రధాన పాత్రలను పోషించారు. చిత్రంలో ఆరు పాటలున్నాయి. అన్ని పాటలు పాప్యులర్ అయ్యేట్లు విశ్వనాథం సంగీతాన్ని సమకూర్చారు. నిర్మాత ప్రసాద్ గట్టివాడు కాబట్టి అన్ని యిబ్బందులను సంబాళించుకొని, చిత్రంయొక్క షూటింగును పూర్తి చేసాడు.

కోళ్లపెంపకంమీద రిసెర్చి

జూనియర్ భానుమతి, అల్లు రామలింగయ్య. రాజబాబుకు అత్తమామలు. ఒకరోజు రాజబాబు యింట్లో పచార్లు కొడుతూ యేదో పుస్తకాన్ని తిరగేస్తూ వుండే సమయానికి అల్లు రామలింగయ్య అక్కడకి వస్తాడు. రాగానే 'ఏమిటబ్బాయ్, చదువుతున్నావు' అని రాజబాబును ప్రశ్నించాడు. అబ్బే యేంలేదు. 'కోళ్లపెంపకం' పుస్తకాన్ని చదువుతున్నా. దీని రచన పుల్యేశ్వరరావుది. హక్కులన్నీ గ్రంథకర్త దగ్గర వున్నాయి. దీని మూల్యం తొమ్మిది రూపాయలని సమాధాన మిస్తాడు రాజబాబు.

అల్లు రామలింగయ్య! ఒరేయ్! బాగా



'పెళ్లిరోజు'లో జమున, హరనాథ్.



'పేదరాశి పెద్దమ్మకథ'లో ప్రభాకరరెడ్డి, రాజసులోచన

చదివి వంటపెట్టుకో.

రాజబాబు : ఎందుకు మామయ్యా, నీ చాదస్తంగానీ మనకోళ్లను పెంచి పెంచి యెంతో అనుభవం గడించాను. నువ్వు ఊఁ అనాలేగానీ యిలాంటి పుస్తకాలు 10, 11 రాసెయ్యను.

జూ. భానుమతి : ఇదిగో అల్లుడూ, ఆయన చెప్పినట్టు చెయ్యకపోతే కూడు పెట్టను.

ఈ తమాషా గోపాల్‌క్రిష్ణా ప్రొడక్షన్స్ 'కథా నాయకుడు' చిత్రంలోనిది. రాజబాబు పాత్రస్వభావం యెలాంటిది? 'కోళ్ల పెంపకం' మీద రిసెర్చి యేమిటి? అని తెల్సుకోవాలంటే 'కథానాయకుడు' చిత్రం చూడండి. మీకు వివరంగా బోధపడుతుంది. ఈ చిత్రానికి భమిడిపాటి రాధాక్రిష్ణ వ్రాసిన సంభాషణలు మనలో వుత్సాహాన్ని, వుల్లాసాన్ని కల్గించే రీతిలో నడచింది ఈ చిత్రానికి పెట్టబడిన టైటిల్‌కూడ విచిత్రంగా వుంది కదూ. ఈ 'కథా నాయకుడు' మరెవ్వరోకాదు. మీ అభిమాన కథానాయకుడయిన శ్రీ రామారావే. మరి నాయిక యెవ్వరనుకుంటున్నారు. అంద చందాలలో విలసిల్లే కుమారి జయలలితే. శ్రీ కె. హేమాంబధరరావు యీ చిత్రాన్ని కేవలం వ్యాపారదృష్టితోనేగాక, కళాత్మకంగా కూడ నిర్మించ నిశ్చయించడానికి నిదర్శనం యీ చిత్రంలో మీకు కన్పడ నున్న 'క్లబ్బు' సెట్టు అని చెప్పడం నా ధర్మంగా భావిస్తున్నాను. పూర్ణా పిక్చర్స్‌ద్వారా విడుదలయ్యే యీ చిత్రానికి గోపాల్‌క్రిష్ణ నిర్మాత. నేను వివరించిన పై సన్నివేశం విక్రం స్టుడియోలో చిత్రీకరించబడింది.

విక్రం స్టుడియోనుండి మిమ్మల్ని వీనస్‌కు తీసుకెళ్తున్నాను.

తల్లిలేనిపిల్ల బేబి శాంతి. ఆయమ్మ వాణిశ్రీ చేతిమీదుగా పెరిగింది. ఆమెనే తల్లిగా భావించింది. ఆమె లేనిదే యే పని మీద ధ్యాసవుండదు పాపకు. ఒకరోజు వాణిశ్రీ యింట్లో వుండదు. తండ్రి జగ్గయ్య పాపకు టిఫిన్ యిస్తాడు. కానీ పాప తినదు; మొండికేస్తుంది; జగ్గయ్య మండిపడతాడు; కోపంలో పాపను కొడ్తాడు శాంతి లెంపమీద మూడువ్రేళ్లు ముద్ర పడ్తాయి; పాప కెవ్వున కేక వేస్తుంది. ఆ ఏడుపువిని వాణిశ్రీ వస్తుంది. వాణిశ్రీని చూడగానే బేబి శాంతి యిలా చెప్తుంది.

శాంతి : ఆయమ్మ, నువ్వు రానిదే టిఫిన్ తిననంటే నాన్న కొట్టాడు.

వాణిశ్రీ : (జగ్గయ్యను వురవుర చూస్తూ) ఎలా చేతులాడాయి మీకు. పసి పిల్లలన్న తర్వాత మారాంచేస్తారు. మొండి కేస్తారు. ఆ మాత్రానికి చేయి చేసుకోవడమేనా. ఆ వేశానికికూడ హద్దు, పద్దు వుండాలి. బిడ్డల్ని కనంగానే సరా.' ఈ గంభీరమయిన దృశ్యం కౌముదీ ఫిలింస్ నిర్మిస్తున్న 'కలసిన మనసులు' లోనిది. ఈ సన్నివేశంయొక్క పూర్వాపరాలను నేను చెప్పడంకన్నా మీరు చూడడం మంచి దనుకుంటా.

నిర్మాత శ్రీ ఎం. ఎస్. రెడ్డి ఈ చిత్ర కథని సంగ్రహంగా పద్యాలలో యిమిడ్చారు వాటిని మీముందు పెడ్తున్నాను.

మీకు తెలుసా?

విజయభట్ మూవీస్‌నుండి శ్రీ ఏకాంబరేశ్వరరావు విడిపోయి ఫల్గుణా పిక్చర్స్ అనెడి చిత్రనిర్మాణ సంస్థను స్థాపించారు.

ప్రముఖనటి శ్రీమతి మాలసిన్హా త్వరలో మాతృమూర్తి కాబోతుంది.

ప్రముఖ దర్శక, నిర్మాత శ్రీ విఠలాచార్య ప్రతినెలా రెండువేల రూపాయలు దానం చేస్తుంటారు.

నటుడు ప్రభాకరరెడ్డికి ఉర్దూలో మంచి పాండిత్యం వుంది.

సుప్రసిద్ధ గాయకుడు మహమ్మద్ రఫీకి దుర్వ్యసనాలేమీ లేవు.

ప్రముఖ నేపథ్యగాయకి శ్రీమతి ఎస్. జానకి షటిల్ కాక్ బాగా ఆడుతుంది అని మీకుతెలుసా ?

'కథా నాయకుడు' చిత్రంలో క్లబ్బు సెట్టుకుగాను నిర్మాత శ్రీ గోపాల్‌క్రిష్ణ నలభైవేల రూపాయలు ఖర్చుపెట్టారు.

ప్రఖ్యాత తమిళనటుడు శ్రీ ఎం. జి. రామచంద్రన్ నటించిన మొదటి చిత్రం 'సతి లీలావతి', నూరవ చిత్రం 'ఒళివిళక్కు'. మొదటి చిత్రంలో ఇన్‌స్పెక్టర్, నూరవ చిత్రంలో దొంగ. రెండిటినీ జెమినీ వాసన్ నిర్వహించారు.

సినిమా డైరీ

● గవతి పిక్చర్స్‌కు సంబంధించిన ఔట్‌డోర్ షూటింగు మద్రాసుకు సమీపాన గల చెంగల్పట్టు వద్ద సెప్టెంబరు ఆఖరివారంలో జరిగింది. శ్రీ నాగేశ్వరరావు, జయలలితలు పాల్గొన్నారు. ఈ చిత్రానికి శ్రీ వి. మధుసూదనరావు దర్శకులు.

● జగపతి పిక్చర్స్ అధినేత శ్రీ వి. రాజేంద్రప్రసాద్ ప్రస్తుతం హైద్రాబాదులోని "ఉస్మానియా హాస్పిటల్" లో చికిత్స పొందుతున్నారు. త్వరలోనే కోలుకోగలరని డాక్టర్లు అభిప్రాయ పడుతున్నారు.

● హోటల్ అశోక్‌లో బ్రహ్మానంద చిత్రపురి అభివృద్ధి కమిటీవారు ఆంధ్రప్రదేశ్ సమాచార శాఖమంత్రి శ్రీ కొండా లక్ష్మణ బాపూజీగారికి సెప్టెంబరు 33 రాత్రి 8—30 లకు పూర్ణాహార విందు నిచ్చారు. ఆనాటి సభకు శ్రీ రామారావు అధ్యక్షత వహించారు. సభానంతరం శ్రీ విశ్వేశ్వర రావు వందన సమర్పణ చేసారు.

● ప్రొడ్యూస్ ఫిలింస్ నిర్మిస్తున్న సాంఘిక చిత్రానికి జి. విశ్వనాథం దర్శకుడు. ముఖ్యపాత్రలను కృష్ణ, రాజశ్రీ, రాజబాబు, విజయలలిత, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి ధరిస్తున్నారు.

● జ్యోతి సినీ సిండికేటు నిర్మిస్తున్న మహత్తర జానపద చిత్రంలో నాయకీ, నాయకులుగా జమున, రామారావులు నటిస్తున్నారు. ముఖ్యపాత్రలను కాంతారావు, కృష్ణ, శోభన్‌బాబు, కృష్ణంరాజు పోషిస్తున్నారు.

అందమైనవాడు అన్నయ్య చెలికాడు
వలచి విందు కనుచు వచ్చినాడు
తిన్న అంతసేపు తెగమెచ్చుకొన్నాడు
దాచుకొన్న మనసు దోచినాడు.

సందెవేళ టవలు అందించుచుండగా
చక్క జూచి చెయ్యి నొక్కినాడు
తనువు పులకరించి తన చేయి నొక్కిన
నన్ను కేల నిమిరి నవ్వినాడు.

అంతెగాదు చాల వింతైన సంగతుల్
చెప్పరాని వెన్నొ చెప్పినాడు;
బిడియు మేల నిన్ను పెళ్ళాడ గలనంచు
నుడివి ఉంగరమ్ము తొడిగినాడు.

అపుడు గల్గినట్టి అనుభూతి
యుదియంచు
సిగ్గు వలన విప్పి చెప్ప జాల;
కాని ఒక్కమాట; కలలోని స్వర్గమే
ముందు నిలిచి నటు మురిసిపోతి.

నన్ను చిన్నె ఉన్న వలరాజు మనసిచ్చి
పుచ్చుకొన్న తన్ను మెచ్చుకొన్న
కన్నె కంత కన్న కావలసిన దేమి?
పడతి కంత కంటె భాగ్య మేమి?


చేసినట్టి బాస చెల్లించుకొన నెంచి
అన్న నెన్నొ సారు లడిగి యడిగి
పెళ్ళి నిశ్చయించి ప్రియవార్త నంపించి
తీయ తలపు లందు తేల్చినాడు

అంత మంచివాడు అంతస్తు గలవాడు
అల్లుడయ్యె నంచు అమ్మ పొంగె;
అన్న మాట చెప్ప నవసరమే లేదు
అతని సంతసమున కంతు లేదు.

చూడ ముచ్చటైన జోడంచు ఈడంచు
బంధు జాల మెల్ల పలుకు చుండ
ప్రియుని సరస నేను పెళ్ళి పీటలమీద
కూరుచుంటి; శుభము కోరుకొంటి.


మారుమ్రోగు చుండె మంగళ వాద్యాలు;
నవ్వుకొనుచు లేచె; నన్ను జూచె;
అంతె; క్షణము లోన అగ్రహోద్రగుడై
తాళి విసరి కొట్టి తరలె నతడు

పండు వంటి నాదు బ్రతుకిట్లు
తెలవారె
అమ్మ గుండె పగిలి అస్తమించె;
కడకు ఏమయినది? 'కలసిన మనసులు'
చూస్తె తెలుస్తుంది అంటుంది కౌముది
వారి కలసిన మనసులులో నిర్మలి.


"బంగారు గాజులు" లో పద్మనాభం, గీతాంజలి.


'నేనే మొనగాణ్ణి'లో రామారావు, షీలా.

పరిచయం :



కళా దర్శకుడు

కె. ఎ. ప్రభాకర్

"నాకు పది సంవత్సరాల ప్రాయం వుంటుందనుకుంటా. ఒకరోజు సాయంకాలం సుమారు ఆరు గంటలు అవుతుంది. ఇంటి వరండాలో కూర్చుని యెదురుగావున్న ఓ ఆంబోతుమేడను గీసేసాను. అది చూచి మా తల్లిదండ్రులు, బంధుమిత్రులు సాధుజంతటూరు అదిమొదలు ప్రతిరోజు కనీసం పది బొమ్మల్నివేసేవాడ్ని. రోజురోజుకి డ్రాయింగ్ పై శ్రద్ధ యెక్కువైంది. చదువుకునేరోజుల్లో అనేకానేక చిత్రపటాలను గీచి, మా వుపాధ్యాయుల మెప్పునుబడసాను. క్రమక్రమంగా ప్రభుత్వ డిప్లొమా ఇన్పెంటిలో ఉత్తీర్ణుడయ్యాను. నా కళను అభిమానించి, నా మిత్రులు వాళ్ళువేసే స్టేజి నాటకాలకు నాచే రంగాలంకరణ చేయించేవారు. పది సంవత్సరాలు (1950—60) విభిన్న నాటకాలకు వైవిధ్యముయిన సెట్లను నిర్మించి అనేక పరిషత్తుల్లో బహుమతులందుకున్నాను."

"నా తమ్ముడు బాబూరావు విజయాలో వుండేవాడు. నన్ను ప్రముఖ కళా దర్శకుడూ శ్రీ గోఖలేకు పరిచయంచేసాడు." అన్నాడు ప్రభాకర్. ప్రభాకర్ యొక్క కళా నిరతిని గుర్తించి గోఖలేగారు "మహామంత్రి తిమ్మరసు"కు సహాయకుడిగా తీసుకున్నారు. మొదటి చిత్రంలోనే తన అభిరుచిని, గోఖలేగారి సలహాలతో యినుమడింప చేసుకున్నాడు.

ప్రభాకర్ "ప్రమీలార్జునీయం", "పల్నాటి యుద్ధం" చిత్రాలకు కో ఆరు డైరెక్టరుగా తన కర్తవ్యాన్ని సక్రమంగా నెరవేర్చారు. ఇప్పుడు తన స్వంత బ్యానర్ విజేతా ప్రొడక్షన్స్ కు కళాదర్శకుడిగా పని చేస్తున్నారు.

సినిమా

కమలాకర కామేశ్వరరావు దర్శకత్వంలో నవరస భరితంగా తయారవుతున్న యీ చిత్రం అక్టోబరు రెండవవారం మీముందు వుంటుంది. దర్శకత్వంలో గోపాలక్రిష్ణ కె. సుబ్బారావు శ్రీ కామేశ్వరరావుకు ఆద్యంతం తోడ్పడి చిత్రం అనుకున్న ప్రకారం నిర్మితమయ్యేందుకు సహకరించారు శ్రీ ఎం. ఎస్. రెడ్డి నిర్మిస్తున్న 'కలిసిన మనసులు'కు సింగ్, శేఖర్లు ఛాయా గ్రహణం, వేణు సంగీతం సమకూర్చారు. ఈ చిత్రాన్ని విశాలాంధ్రలో విజయ పిక్చర్స్ విడుదల చేస్తున్నారు.

అడివిలో అప్సరస :

మిమ్మల్ని సీనస్‌తో విసిగించక వాహినికి రమ్మని ఆహ్వానిస్తున్నాము. వాహినికి మిమ్మల్ని యెందుకు రమ్మన్నానో చెప్పాలిగా అయితే వినండి.

ప్రభాకరరెడ్డి మహారాజా; ఆయనపట్టపు మనిషి ఉదయలక్ష్మి. వీరికి పుదయించే కుమారుడి చేతిలో రాజనాల హతమౌతాడు అని రాజనాలకు తెలిసింది. మహారాణిని మట్టుపెట్టాలిగ. అందుకని రాజసులోచనను సృష్టిస్తాడు రాజనాల. ఒకరోజు ప్రభాకరరెడ్డి వన విహారానికి వెళ్తాడు. అప్పుడు అప్సరసలాంటి రాజసులోచన ప్రత్యక్షమౌతుంది. ఆమె అందానికి ప్రభాకరరెడ్డి దాసోహమంటాడు. ఇద్దరికళ్ళు కలుస్తాయి. రాజసులోచనను గాంధర్వ వివాహం చేసుకున్న ప్రభాకరరెడ్డి ఆమెను తన రాజ్యానికి తీసుకువస్తాడు. పట్టపు రాణి ఉదయలక్ష్మి రాజసులోచనకు ఘన స్వాగతం యిస్తుంది. తన చెల్లెలిగా భావించి, రాజసులోచనను అందాల బరిణెగా శింగారించి, శోభనపు గదిలోకి సాగనంపుతుంది. ఇదీ సన్నివేశం. ఇది యెందులోనిది అని మీకు తెల్పాలిగా. పి. ఎన్. ఆర్. పిక్చర్స్ 'పేదరాశి పెద్దమ్మ' చిత్రంలోనిది. ఇలా వదిలేస్తే యెలా ? అసలు సంగతి చెప్పాలిగా. నేను సన్నివేశాన్ని వివరించాను. దాని తర్వాత యేం జరుగుతుందో మీ వూహకు వదిలేస్తున్నాను. రాజసులోచన తన ప్రియుడితో సంసారం సాగిస్తుందా ? తన సవతితో సఖ్యంగా వుంటుందా? రాజనాల తలపెట్టిన కార్యాన్ని సాధిస్తుందా ? ఈ ప్రశ్నలకు సమాధానం 'పేదరాశి పెద్దమ్మ' చూసినప్పుడు తెలుస్తుంది.



'కలిసిన మనసులు' లో భారతి.

పింజల సుబ్బారావు నిర్మిస్తున్న యీ చిత్రానికి వేణు ఛాయా గ్రాహకుడు, కోదండపాణి సంగీత నిర్దేశకుడు, పాంబయ్య రూపాలంకారకుడు, నాగేశ్వరరావు కళాదర్శకుడు, కె. ఎస్. రెడ్డి నృత్య దర్శకుడు,

గిడుతూరి సూర్యం దర్శకుడు:

వాహినినుండి గోల్డెనుకు రాగలిగితే అక్కడ జరిగిన రాగాలాపనను మీకు వివరిస్తాను.

ఇద్దరు గాయకీమణులు మైక్‌ముందు నిలబడ్డారు. ఆ యిద్దరు యెవరో తెలుసా? మీకు సుపరిచితులయిన జానకి, వసంతలే. వారిద్దరికి అల్లంత దూరంనుండి యిలా పాడాలమ్మా, కొస్త దమ్ముకొవాలమ్మా అంటూ సంగీత దర్శకుడు సత్యం చెప్తున్నాడు. సౌండు ఇంజనీరు రామనాధన్‌కు నిర్మాత భావనారాయణ 'కొంచెం గిటార్ సౌండు అధికమూ వేండుం' అంటున్నాడు. ఎస్. టేకింగ్ అనడంతో పాట ప్రారంభమైంది.

బలే ఖుషీగా వుండాలి,
బ్రతుకే మజాగ గడపాలి,
వయసు సొగసు జతచేయాలి,
మనసులో ప్రేమ పొంగాలి
వరుసంలోని సరదాలన్నీ
తరుణంలోనే చవిచూడాలి


అంటూ జానకి, వసంతలు మధురాతి మధురంగా పాడారు. ఈ పాటకు సత్యం వుపయోగించిన బ్యాక్‌గ్రౌండ్ బిట్సు పాటకు మరింత శోభను తెచ్చిపెట్టింది. ఈ పాటను బాగా పాడగల్గినా, సంగీతాన్ని శ్రావ్యంగా విన్పింపచేసినా ముఖ్యంగా మెచ్చుకోవలసింది సాహిత్యాన్నే. ఈ పాటను అందరూ మెచ్చేవిధంగా వ్రాసిందెవరో తెలుసా? మరెవ్వరోకాదు. 'ఆడపడుచు' చిత్రంలో 'అన్నా, నీ అనురాగం' పాటను వ్రాసిన దాశరధి యీ పాటను వ్రాసారు. ఈ పాట యెందులోది? చిత్రంలో యెవరెవరు పాడారు? అని మీకు చెప్పకపోతే యెలా!

ఈ పాటను విజయనిర్మల, విజయలలితలు తెరపై పాడ్తారు. గౌరి ఆర్టు పిక్చర్సు నిర్మిస్తున్న 'లవ్‌యిన్ ఆంధ్రా' చిత్రంలోనిది. ఈ చిత్రానికి రవి అనెడి తెలుగువాడయిన బెంగుళూరువాసి దర్శకుడు. నాయకుడు కృష్ణ; ప్రతినాయకుడు రాజనాల. నిర్మాత శ్రీ ఎస్. భావనారాయణ.

చిత్రంలో ఉత్తమ సందేశం

భావనారాయణ ప్రస్తావన రానేవచ్చింది. ఆయన నిర్మించిన 'దేవుడుయిచ్చిన భర్త' చిత్రాన్నిగూర్చి కొంత చెప్తాను. జానపద చిత్రా లెన్నోవచ్చాయి; మీకు నచ్చాయి కూడ. ఈ చిత్రంలో ముఖ్య పాత్రధారి 'విధి'. పుట్టినప్పుడే బ్రహ్మ ప్రతివ్యక్తికి యేదో వ్రాసి పెడ్తాడు. బ్రహ్మ రాత ప్రకారం మన జీవితాలు ప్రతిఫలిస్తాయి అన్న సత్యాన్ని 'దేవుడుయిచ్చిన భర్త' చిత్రం చాటుతుంది.

స్త్రీకి భర్తే దైవం. భర్త కుంటివాడయినా, గుడ్డివాడయినా, ముదుసలి అయినా, పేదఅయినా, ధనవంతుడయినా అతనికి సహధర్మచారిణిగా వుంటూ భర్త అడుగులకు మడుగులొత్తుతూ అర్ధాంగి అన్న పదానికి పరిపూర్ణ న్యాయం చేకూర్చడమే భారతీనారీలక్ష్యం అనెడి వుత్తమ సందేశాన్ని యిచ్చే యీ చిత్రంలో రాజశ్రీ జయలలిత జీవితాలు యెలా సాగాయో, వీరిద్దర్ని కాంతారావు యెలా సముదాయించాడో 'దేవుడు యిచ్చిన భర్త' చిత్రం చూసినప్పుడు నేను యిప్పుడు వ్రాసిన ప్రతి అక్షరాన్ని మీరూ వప్పుకుంటారు అని నమ్ముతున్నాను. ఈ చిత్రానికి పాలగుమ్మి పద్మరాజా నిండయిన కథకు



'నీతిపరులు' లో కృష్ణ, కాంచన.



"బంగారుగాజులు" లో హరనాథ్, జమున.



ప్రసాద్ ఆర్ట్స్ ప్రొడక్షన్ నెం. 1 లో చలం, విజయలలిత.

సినిమా

భావనారాయణ పదునయిన మెదడు చురుకుగా పనిచేసింది. వీరిద్దరి శ్రమ వృధా గాకుండా సన్నివేశాన్ని చక్కగా వుండేందుకు ఎ. ఎ. రాజా సరయిన సంగీతాన్ని విన్పించాడు. చిత్రంలోని పాత్రలను కాంతారావు, రాజశ్రీ, జయంతి, సత్యనారాయణ, రాజబాబు, కాశీనాథ్ తాతా సహజంగా పోషించి, కథా ప్రాముఖ్యతకు నిండుదనాన్ని తెచ్చారు. విశాలాంధ్ర అంతటా 'దేవుడుయిచ్చిన భర్త' పూర్ణా పిక్చర్స్ విడుదల చేస్తారు.

* * *



'బంగారు గాజులు'లో భారతి, నాగేశ్వరరావు

డాక్యుమెంటరీ చిత్రాలను నిర్మించి, ప్రజల, పత్రికల, ప్రభుత్వంయొక్క ప్రశంసల్ని అందుకున్న మురటి దుర్గారావు యిప్పటికి ఒక చిత్ర నిర్మాత కాగలిగాడు. తన మొదటి ప్రయత్నంగా 'పుష్కరాల మహిమ'కు సంబంధించిన కథను తెరకెక్కిస్తున్నాడు. అక్టోబరు 1 న (విజయ దశమి) షూటింగును ప్రారంభిస్తున్నాడు. మొదటి నాలుగురోజులు విజయవాడలో షూటింగు జరుగుతుంది. కథను తనే వ్రాశాడు. సంభాషణలను, పాటలను వడ్డాదిచే వ్రాయించాడు. పాటలకు రాజేశ్వరరావుచే స్వరకల్పన చేయిస్తున్నాడు. దర్శ



'అగ్గిమీద గుగ్గిలంలో' రాజనాల, జ్యోతిలక్ష్మి

కత్వాన్ని తానే నిర్వహిస్తున్నాడు. ముఖ్య పాత్రలను పోషించడానికి హరనాథ్, ప్రభాకరరెడ్డి, శివరామకృష్ణయ్య, ఛాయాదేవి మొదలగువారిని యెన్నుకున్నాడు. కథానాయిక యెవరని అడగరేం? అందం, చందం, నటనా నైపుణ్యం, నృత్యాభినయం వుండికూడ వెలుగులోకి రాలేక పోతున్న మణిమాలను నాయికగా తీసుకున్నాడు. ఈ సందర్భంలో దుర్గారావును అభినందించడమే గాక ఒక నూతనటిని ప్రకాశంలోకి తెచ్చే సాహసాన్ని ప్రశంసించాలి.

* * *

విజయవంతమయిన చిత్రాలను నిర్మించి, మీ మెప్పును పొందిన ప్రముఖ నిర్మాత యీ పాటి జ్యోతి సినీ సిండికేటును స్థాపించారు. ఈ సంస్థలో పనిచెయ్యాలనేడి ఆసక్తి చాలామందికి వుండడానికి కారణం శ్రీ విశ్వేశ్వర రావుగారి మంచి హృదయం అనేది నా భావం. టెక్నిషియన్ల విలువను గుర్తించి, వారి శ్రమకు



'వెయ్యిరూపాయలనోటు'లో సావిత్రి

తగ్గ ప్రతిఫలాన్ని యిచ్చే శ్రీ విశ్వేశ్వర రావు ప్రతివారికి కావలసినవాడే.


అక్టోబరు 11 న తమ కొత్త చిత్రాన్ని ప్రారంభించడానికి, ముహూర్తం పెట్టించారు. అదేరోజున రికార్డింగ్ కూడ ప్రారంభ మవుతుంది. 'టెన్ కమాండ్‌మెంట్సు' స్థాయిలో భారీఎత్తున 'కంచుకాగడా' అనెడి జానపద చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీ సి. ఎస్. రావ్ దర్శకత్వాన్ని నిర్వహిస్తున్న యీ చిత్రానికి టి. వి. మహారథి కథకుడు, మహాదేవన్ సంగీత నిర్దేశకుడు, నాయకుడిగా శ్రీ రామారావు నటించడానికి అంగీకరించారు.

—శ్రీనివాస్

ఆటలు

ఎం.యు.సి. టోర్నమెంట్‌లో ఐ.సి.ఎఫ్. గెలుపు

మద్రాసు ఫుట్‌బాల్‌లో రెండవ పెద్ద పోటీ అయిన ఎం.యు.సి. టోర్నమెంట్‌లో సెప్టెంబరు 22 వెంగుళూరు మద్రాసు ఇంజనీరింగ్ జట్టుపై రెండు గోల్స్‌తో



ఐ. సి. ఎఫ్. ఘనవిజయాన్ని సాధించింది. ఈ సీజన్‌లో ఇంతకుముందు జరిగిన టోర్నమెంట్‌లోని మొదటి రవుండ్స్‌లో ఐ. సి. ఎఫ్. విఫలమైనది కానీ తిరిగి యిప్పుడు తన ఆధిక్యతని నిలబెట్టుకున్నది. ఇంతవరకూ ఐ. సి. ఎఫ్. ఈ షీల్డ్‌ని మొత్తం ఏడుసార్లు గెలుచుకున్నది.

కలకత్తా మైదానంలో జరిగిన అఘాయిత్యం అంటువ్యాధిగా అన్ని ప్రదేశాలకీ వ్యాపించింది చాలా చోట్ల ప్రేక్షకులు ఆటస్థలంలోకి ప్రవేశించి రెఫరీలపై, అధికారులపై చేయి చేసుకోడం మామూలయి పోయింది అయితే అదృష్టవశాత్తూ హైదరాబాద్, తదితర ఆంధ్రప్రాంతాలలో, మద్రాసులో యిలాంటి సంభవాలు చాలా అరుదనే చెప్పవచ్చు కానీ అక్కడక్కడ జరిగేవి కూడా జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి మద్రాసు ఫుట్‌బాల్ అసోసియేషన్‌వారు యిలాంటి వాటిని అదుపులో పెట్టేందుకు అసాధారణమైన జాగ్రత్తలని తీసుకున్నారు. ఆటస్థలం చుట్టూ ముళ్ళ తీగల్ని, తదితర ఆటంకాలని ఏర్పరచారు. ఆటని వీక్షించే ప్రేక్షకుల్లో వారి వారి అభిమాన ఆటగాళ్ళ గెలుపు ఖాయమని పై పందాలు కట్టుకుంటారు కానీ రెఫరీ తీర్పు అందర్నీ సంతృప్తి పరచడం అసంభవం. అలాంటప్పుడు తమకి అన్యాయం జరిగినదనే ఆవేశంతో ఒక పక్షం ఆటస్థలంలోకి ప్రవేశించి ఆటకి అంతరాయం కలిగించటం, అఘాయిత్యాలు చేయడం జరుగుతుంది. పెద్ద పెద్ద ఆటల పోటీలు జరిగేటప్పుడు యిలాంటి అవరోధాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మద్రాసు ఫుట్‌బాల్ ఆటలో ఎం.ఎఫ్.ఎ. షీల్డ్ పోటీలు గొప్ప ఆకర్షణ. దేశంలోని పేరుపొందిన బృందాలు అయిన బొంబాయి మఫత్‌లాల్ మిల్స్, జలంధర్‌కి చెందిన బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్, కలకత్తా నించి మోహన్ బగన్, మహమ్మడన్ స్పోర్టింగ్ మొదలైనవి ఈ పోటీలలో పాల్గొంటాయి.

జాన్సన్‌ని ఢీకొని పళనిస్వామి చేసిన రెండు గోల్స్ ఐ. సి. ఎఫ్. విజయానికి కారణం. కోచ్ ఫ్యాకరీ ఆట ఉత్కృష్టమంగా ఉందనటంలో అనుమానం లేదు.

సెమీఫైనల్స్‌లో ఐ. సి. ఎఫ్ జట్టు ఆవడి హెవీ వెహికిల్స్‌ని ఓడించింది ఎం. ఇ. జి, గత సంవత్సరం ఈ ట్రోఫీని గెలుచుకున్న వింకోపై విజయాన్ని సాధించింది.

డేవిస్‌కప్ టెన్నిస్ టోర్నమెంట్ ఈస్ట్ జోన్ ఫైనల్‌లో ఇండియా విజయాన్ని సాధించింది సెప్టెంబరు 21నుంచి ఈ పోటీలు టోక్యోలో జరిగాయి. జపాన్ ఆటగాళ్ళయిన యనాగీ, కె వాటనేబ్ లిద్దరిపై సింగిల్స్‌లో రామనాథన్ కృష్ణన్ విజయాన్ని సాధించాడు. ప్రేమ్‌జిత్‌లాల్ యనాగీని సింగిల్స్‌లో ఓడించాడు గానీ వాటనేబ్‌పై గెలవలేక పోయాడు డబుల్స్‌లో జయదీప్ ముఖర్జీ జతగా ఆర్ కృష్ణన్ వాటనేబ్ సోదరుల్ని ఓడించాడు మ్యూనిచ్‌లో జరిగే ఇంటర్ జోన్ సెమీఫైనల్స్‌లో ఇండియా పశ్చిమ జర్మనీతో ఆడుతుంది. ఇంకొక సెమీ ఫైనల్స్‌లో అమెరికా విజయాన్ని సాధించింది.

—కె. ఎస్. నరసింహ

పుస్తకాలు

లాలా లజపతిరాయ్ చరిత్ర

రచయిత: శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య. డెమ్మీ సైజు 209 పుటలు. వెల 5 రూ, ప్రకాశకులు పంజాబు కేసరి లాలా లజపతిరాయ్ శతవార్షికోత్సవ సంఘం, హైదరాబాదు. పుస్తకములు దొరకు చోటు దేశీ బుక్ డిస్ట్రిబ్యూటర్సు, శరత్ బిల్డింగ్స్, విజయవాడ—2.

పంజాబు కేసరిగా ప్రపంచఖ్యాతి గాంచిన, లాలాజీ రాజకీయ నాయకుడుగానే చాలామందికి తెలుసును. ఆయన బహుముఖాల చేసిన దేశసేవను గురించి ఎరిగినవారు చాలా తక్కువ. లాలాజీ గొప్ప వక్త. బహుగ్రంథ రచయిత. హిందూ, ముస్లిం, క్రైస్తవ మతతత్వాలను అనుభవపూర్వకంగా అవలోకనం చేసిన మహావ్యక్తి. తీవ్రవాది. ఆత్మాభిమాని. తాను చిన్నప్పట్నుంచీ ఎన్నో కష్టాలు అనుభవించి బహువిధాలుగా అభివృద్ధి మార్గంలో ప్రగతిని సాధించినా, స్వలాభాన్ని అపేక్షించని త్యాగమూర్తి ఆయన. గోఖలే సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీని స్థాపించినట్లుగా ఈయన ప్రజాసేవక సంఘాన్ని స్థాపించి, పెక్కుమంది ఉదారులనూ, నాయకులనూ సభ్యులుగా కూడదీసి, తన్మూలంగా సాటిలేని సేవ చేశాడు. పత్రికా సంపాదకుడై తన ఆశయాలను బాగా ప్రచారానికి తెచ్చాడు. అన్నిరంగాల కన్నా జాతీయరంగం పైనే ఆయన మోజు మొగ్గింది. నలభై సంవత్సరాలు నడుం కట్టుకుని స్వాతంత్ర్య సమరాంగణంలో పోరాడి, చివర సైమన్ కమిషనును ఎదిరించే సందర్భంలో పోలీసుల కిరాత కృత్యాలకు గురియై, ఆతర్వాత కొద్దికాలంలోనే దేహం చాలించాడు. తన కీర్తి మూలంగా అమరత్వాన్ని పొందాడు.

లాలాజీ సమగ్ర జీవితాన్ని వివరించే గ్రంథం యిదివరలో తెలుగులో వచ్చినట్లు తోచదు. సుప్రసిద్ధ చరిత్రకారులైన శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు రమారమీ పాతిక గ్రంథాలను సంప్రతించి యీ గ్రంథాన్ని చక్కని వచనంలో మనోహరంగా రచించారు. పంజాబు కేసరి లాలా లజపతిరాయ్ శతవార్షికోత్సవ సంఘంవారు దీన్ని ప్రకటించారు. శ్రీ వెంకట సుబ్బయ్యగారి ఉత్సాహమూ, శతవార్షికోత్సవ సంఘంవారి ప్రోత్సాహమూ లేకపోతే యీ గ్రంథం యింత చక్కగా వెలువడివుండదు. ఇట్టి ఉత్తమ గ్రంథం వెలువడ్డానికి కారణభూతులైన రచయితకూ, ప్రకాశకులకూ తెలుగువారు కృతజ్ఞతను చూపవలసివున్నది.

—ఆంగీరస

ఇదే దారి (నవల)

రచన: శ్రీ బలివాడ కాంతారావు. ఎమెస్కో పాకెట్ సైజు 159 పేజీలు. వెల: రు. 2. ప్రచురణ: యం. శేషాచలం అండ్ కో, మద్రాసు, మచిలీపట్నం, సికింద్రాబాదు.

కేశవ ఘనవైద్యుడయిన అంచలస్వామికి, శిష్యుడు. రంజితం అత్త అల్లుడు. శ్రీకంఠం మేనల్లుడు, వైద్య చికిత్స కోసం శ్రీకంఠం మేనల్లుడ్ని అంచలస్వామికి అప్పగించాడు. చికిత్స పూర్తయింది. వ్యాధి నయమైంది. అంతేకాదు. అంచలస్వామి తన పాండిత్యాన్ని కేశవకు నూరిపోశాడు. కేశవ మరొక ఘనవైద్యుడిగా బయటికి వచ్చాడు.

ఇప్పుడు— కేశవకు రెండే రెండు కోరికలు: అస్వస్థుడయి వున్న మేనమామకు వైద్యం చెయ్యాలనీ, రంజితం అత్తకు అల్లుడు కావాలనీ.

అంచలస్వామి శాసించాడు—శ్రీకంఠానికి వైద్యం చెయ్యవద్దూ అని. గురుదక్షిణ కావాలన్నాడు— రంజితాన్ని చంపమని.

కేశవకు అవ్వా కావాలి, బువ్వా కావాలి. అటు గురువు మనస్సు నొప్పించలేడు, ఇటు తన వాళ్లను పోనాడుకోలేడు. ఎలా మరి?

ఈ సమస్యతో పాటు కేశవకు మరిన్ని సమస్యలు కాసుక్కూచున్నాయి. ఒకదాని కొకటి పొత్తూ పోలికా లేకుండా తయారయ్యాయి. తనని తను తిట్టుకున్నాడు. లోకాన్ని వడతిట్టాడు. వెర్రెత్తి వేదాంతంలో పడ్డాడు. చివరి కొక దారి దొరికింది. అదే 'ఇదే దారి.'

చెట్టు వేసవిలో ఆకు రాలుస్తుంది, కాని చచ్చిపోదు. మళ్లీ వచ్చటి చిగుళ్లు పెట్టుకొస్తుంది. జీవితమూ ఇంతే— ఇదే వేదాంత సూత్రాన్ని ఈ నవలా రూపంలో అందిస్తున్నారు శ్రీ కాంతారావు.

జమీలూ— జమీందారులూ, మడులూ— మాన్యాలూ, ధన్వంతరిని మించిన రాజవైద్యులు, వారికి తగు గౌరవ మర్యాదలు— ఈ వాతావరణం మన కీనాడు ఆశ్చర్యం కలిగిస్తుంది. అటువంటి ఆ రోజుల్లోకి మనల్ని తీసుకుపోతుంది ఈ నవల.

చిత్రమైన పోకడలతో ఇటువంటి చక్కటి నవలను అందించిన రచయిత అభినందనీయుడు.

—శివరామమూర్తి

సాయి

శ్రీ ఉపద్రష్ట సంశమేశం కూర్చిన సాయి అష్టోత్తర శత నామావళి మా కార్యాలయంచేరింది. ప్రతులకు ఉపద్రష్ట సంశమేశం 40 ఎడ్వర్డ్ ఇలియట్స్ రోడ్డు, మైలాపూర్, మద్రాసు—4.

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad

Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.

